ఆంధ్ర సచిత్ర వారపత్రిక



14-7-78
75 పైసలు

నిరుగాని దుమ్ముగాని వాచీలోకి పోవటానికి
మూడుచోట్ల అవకాశం ఉంది
స్క్రీన్
వాచీ వెనుకభాగం
క్రిస్టల్

ఈ వాచీ క్రీన్ దుమ్ము కణాలనిగాని నీటినిగాని లోపలికి రానీయని విధంగా ప్రత్యేకంగా తయారు చేయబడింది

తర్వాత దీని వెనుకభాగం పూర్తిగా స్టెయిన్‌లెస్ స్టీలుతో చేయబడింది అంతేగాదు అది ఎంత గట్టిగా స్క్రూచేసి బిగింపబడిందంటే గాలినికూడ లోపలికి పోనివ్వదు అంటే నమ్మండి

ఇక వాచీకి ముందుభాగాన ఉన్న ప్లాస్టిక్ క్రిస్టల్ దీనిగుండానే మీరు టైము చూసేది ఇది స్టెయిన్‌లెస్ స్టీలు కేసింగుకి ఎప్పటికి అరిగిపోని ఒక గుండ్రని రింగుతో బిగింపబడింది ఇందువలన వాచీ ముందుభాగం చక్కగా సీలు చేయబడి ఉంటుంది – వేటినీ లోనికి రానీయకుండా

ఇంకా ఈ వాచీ షాకు వలనగాని అయస్కాంత శక్తుల వలనగాని ఏవిధంగాను దెబ్బతిని పోకుండా ఉండేట్లుగా ఇతర ప్రత్యేక పద్ధతులద్వారా తయారు చేయబడింది
అందుకనే
అజీత్
మీరు ఒక మంచి వాచీ – దాని భద్రత అదికూడ చూసుకొనేది కావాలనుకుంటే

హెచ్.ఎమ్.టి వాచీలు

స్టెయిన్‌లెస్ స్టీలు కేసు 17 జ్యూయల్స్

షాక్‌ప్రూఫ్ మాంటా మాగ్నటిక్


వాటర్ రెసిస్టెంట్

అజీత్

అజీత్ అంటే జయింపరానిది అని కదా! అక్షరాలా ఈ వాచీకి ఆ పేరు సరిపోతుంది. ఎందుకంటే వర్షం నీరుగాని, దుమ్ము కణాలుగాని దీని లోపలికి పోలేవు గనుక.



Sista's-HMT-W-149-78/Tel



Maltova
Delicious food drink for health strength & energy
ASP/JIL/1A 78 Tel
అమితమైన ఆరోగ్యం
అమితమైన బలం
అమితమైన శక్తి
ఇవన్నీ మీకిస్తుంది
అమితమైన రుచిగల మాల్టోవా
ఆటల్లోనూ, పనిలోనూ, పొంగులువారే శక్తితో పుంచుకుని ముందుకు దూసుకు పొండి! అందుకోసం తీసుకోండి మాల్టోవా! ఇది మీ కుటుంబానికంతటికీ ఆరోగ్యాన్నీ, బలాన్నీ, శక్తినీ యిచ్చే రుచిగల పానీయం దీనో మాల్ట్ ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు, యింకా ఎన్నో పదార్థాలున్నాయి
JiL జగత్‌జీత్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ పి. ఒ. జగత్‌జీత్ నగర్, కపూర్థలా (పంజాబ్)

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు:

దేశోద్ధారక కాశీనాధుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు:

[1938-1972]

శుక్రవారం : 14-7-'78

కాళయుక్తినామ సం. ఆషాఢ శు. నవమి

సంపుటము 71 : సంచిక 43

సంపాదకుడు

శివలెంక రాధాకృష్ణ

*

పోస్టులో ఏడాది చందా రు. 41-60

ఆరు మాసాల చందా రు 20-80


విడిప్రతి వెల 75 పైసలు

ఆంధ్రపత్రిక కార్యాలయము

గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

...ట్టవిచి... బొమ్మ ... టి శ్రీప్రియ (ఫోటో : రా...)



కథలు

"సంగీత" ముఖచిత్రంతో వెలువడిన 23-6-78 నాటి ఆంధ్రపత్రిక నిత్యనూతనంగా మెరిసే ముత్యంలా నయనానందకరంగా ఉంది. "సూర్యచంద్రులు" కథ మొదట మంచి ఆసక్తిని కల్గించినా, ముగింపు మాత్రం చాలామందికి నిరాశే కల్గించింది. "కలసిరాని కలలు" పేరిట కథ చదివాను చాలాబాగుంది. ఇంట్రెస్టు కల్గించే స్టెప్పులోనే ఆగిపోవడం, మళ్ళీవారందాక వేచి యుండాలనిపించింది. "మోహనరూప" సీరియల్ ఆదిలోనే మా హృదయాలను అమితంగా ఆకర్షించింది. ఈ పత్రిక అందరిని ఆకర్షితుల్ని చేసే ముఖచిత్రాలను వేసి మరింత అభిమానాన్ని చూరగొంటున్నారు.

చందిగల్లు ప్రభాకర్, పసులేటి ప్రభాకర్, సిరకాటిమూర్తి, యాదికి ప్రమీల, ఉప్పుటి రాజేశ్వరి. (జనగామ.)


లోకం పోకడ


23-6-78 ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురించిన 'సంగీత ముఖచిత్రం చాల బాగుంది. ఈ వారం, కార్టూను కాస్త ఎక్కువగా వేసినందుకు చాల సంతోషిస్తున్నాము.

ఈ వారపత్రికలో నాకు చాల నచ్చినది "లోకం పోకడ" బాగుంది.

ఎర్ర రాజయ్య (వరంగల్)

మే 28న విజయవాడలో జరిగిన 'మిమిక్రీ నైట్' సందర్భంగా శ్రీ నేరెళ్ళ వేణుమాధవ్. శ్రీ నేరెళ్ళ అమ్మన్నరాజాను సన్మానిస్తున్న దృశ్యం.





ఉత్తరాలు

నేటి యువతరం కోరుకునే కోర్కెలకు వరాలవంటి కల్పవృక్షంలా ప్రతివారం ఎన్నో మంచి ముత్యాల వంటిగా మీ మా పత్రికను తీర్చిదిద్దు సంపాదక వర్గం వారికి మా హృదయ పూర్వక అభినందనలు!

ఎల్.వి. చంద్ర. జయప్రియ. ప్రఫుల్ల. భాగ్యశ్రీ సుజాత. (కొత్తచెరువు)

* * *

మీ (మా) ఆంధ్రపత్రిక క్రమం తప్పక చదివే పాఠకులలో నేను ఒకరిని ఈ వారం (23-6-78) ముఖచిత్రం సంగీత చాలా అందంగా వుంది. "మోహనరూప" సీరియల్ ప్రారంభం బాగావుంది వైస్కోప్ ఖాతా ఖాసీం నాగుంది.

ఎస్. రమేష్‌బాబు. (ప్రొద్దుటూరు)

సీరియల్

23-6-78 నాటి సంగీత ముఖచిత్రంతో వెలువడిన ఈ వారం పత్రిక చాలా ముచ్చటగా వున్నది.

"మోహనరూప" సీరియల్ చాలా బాగుంది. వర్షం కురిసిన రాత్రి సీరియల్ చాలా ఇంటరెస్టింగా వుంది. శ్రీనివాస్‌గారి సినిమా కబుర్లు బాగున్నవి.

సూర్యచంద్రులు. కలసిరాని కలలు కథలు పత్రికకే హైలైట్.

సి.హెచ్. జనార్ధనాచారి, (తెనాలి)

* * *

ఈ వారం నుంచి మొదలైన నా అభిమాన రచయిత్రి మాదిరెడ్డి సులోచనగారి సీరియల్ చాలా బాగుంది ఈ సంచికలోనే ప్రచురించిన "సూర్య చంద్రులు" కథారచయిత, లోగడ ఆంధ్రసచిత్ర వారపత్రికలో ప్రచురించిన "రంగుల వల" సీరియల్ రచయిత ఒకరేనా? ఎప్పుడూ పాత వాళ్ల కార్టూన్లనే గాక ఈ వారం కొత్తవారి కార్టూన్లను ప్రచురించినందుకు నా అభినందనలు.

వి. వి. రామనాథరావు (మధిర)

* * *

ఈ వారం సంగీత చిత్ర [illegible] వెలువడిన పత్రిక చాలా బాగుంది [illegible] ప్రారంభమైన సీరియల్ 'మోహ[illegible] సస్పెన్స్‌గా ఉంది. రచయిత మాదిరెడ్డి సులోచనగార్కి ధన్యవాదాలు.

వి. సుబ్రహ్మణ్యం (చాగల్లమర్రి)

* * *

సంగీత ముఖచిత్రం చూడడానికి బలే విచిత్రం

మోహనరూప సీరియల్ కలిగించింది హాలో థ్రిల్


వి. జోగారావు యస్. పోలారావు. పుర్రు లింగరాజు. సి.హెచ్. భాస్కర రెడ్డి (బొబ్బిలి)

(49 వ పేజీ చూడండి)

తెల్లవారింది శారదమ్మ అయిదుగంటలు కాకుండానే నిద్రలేచింది. ముఖం కడుక్కొని, కాఫీకి నీళ్లుపడేసి కూతురి గదిలోకి వెళ్లింది.

పద్మావతిపెళ్లి

చిత్రపు హనుమంతరావ్



పద్మావతి గాఢ నిద్రలో వుంది. నిద్రలో కూడా ఆమె ముఖంలో ప్రసన్నత వుంది; చిరునగవుంది. నుదుటి మీద ముంగురులు పడి ఆమెకొక వింత అందాన్ని ఇస్తున్నాయి. చీర కొద్దిగా తొలగి ఆమె తీర్చిదిద్దిన అవయవ సౌష్ఠవాన్ని కొద్దిగా బహిర్గతం చేస్తున్నది. శాంతమ్మ కొద్దిక్షణాలు కూతురి వైపు చూస్తూ మంచంమీద కూర్చుంది ఆవిడకు కూతురిపై ప్రేమవాత్సల్యాలు పొంగి పొర్లాయి ఆమె కూతురి కురులు సరిదిద్దింది; తొలగిన చీరను సరిదిద్దింది. తన కూతురికి ఏంతక్కువ? రూపమా? గుణగణాలా? అవేమీకావు మరి చూసుకుని వెళ్ళిన వాళ్ళు ఎందుకు ఒప్పుకోలేదు? ఆ పాడు చదువు 'డాక్టరుని చేసుకోవడమా?' అని వెనక్కి తగ్గారు ఆ చదువు చదవక పోతే తేలిగ్గా పెళ్లయిపోయేది. పిల్లా పాపలతో సుఖంగా ఉండేది. ఆ చదువు మన పిల్లకి వద్దని ఎంతగా చెప్పినా ఆయన విన్నారు కాదు పిల్ల ముచ్చటపడు తోందన్నారు. తను దాని ముద్దూ ముచ్చటా కోరక వద్దందా? ఫలితం—ఆ చదువు దాని పెళ్ళికి ప్రతిబంధకమైంది. చూసుకుని వెళ్ళినవాళ్ళు మరో సంబంధం చూసుకో మని వ్రాసినప్పుడు దాని ముఖాన్ని చూస్తే గుండె తరుక్కుపోతుంది ఒకటి రెండు సార్లు తన గుండెల్లో ముఖాన్ని దాచేసుకుని కళ్లనీళ్లు పెట్టుకుంది. దానికి మాత్రం లోపల బాధ వుండదూ? అయితే 'పేషంట్ల'ను చూస్తే అన్నీ మరచి పోతుంది. తను మాత్రం మరచిపోలేదు.

కూతురి నిద్ర చెడగొట్టడం యిష్టం లేక శాంతమ్మ లోపలికి వెళ్ళింది. కాఫీ కలిపి, తను త్రాగి కూతురికి 'ఫ్లాస్కు'లో పోసింది. ఆ తర్వాత కుంకుడు కాయలు కొట్టసాగింది. ఇంతలో పని మనిషి వచ్చింది

"ఏటమ్మగారూ పొద్దున్నే కుంకుడు కాయలు కొడుతున్నారు?" అంది.

"అమ్మాయికి తలంటు పొయ్యాలే..."

"ఏటండ ఇసేషం?"

శాంతమ్మ చిరుకోపం తెచ్చుకుంది.

"నీకస్సీకావాలి ... సాయంత్రం అమ్మాయిని చూసుకోడానికి పెళ్ళివారొస్తున్నారు. ముందు 'బాయిలర్' అంటించు నీతో మాట్లాడుతూ కూర్చోడానికి నాకు టైములేదు."

పని మనిషి నవ్వుకుంటూ పనికుపక్రమించింది.

పద్మావతి నిద్ర లేచేసరికి ఆరున్నర గంటలయింది. ముఖం కడుక్కొని కాఫీ త్రాగింది.

"తలంటు ఇప్పుడే పోసుకుంటావా? కాస్సేపున్నాక పోసుకుంటావా తల్లీ" అంది శాంతమ్మ.

"కొద్ది మందే 'పేషంట్లు' ఉన్నారమ్మా వాళ్ళను పంపేసి అరగంటలో వస్తాను ... ఆ తర్వాత నీ యిష్టం వచ్చినంతసేపు తలంటు పోద్దువుగాని" అంది పద్మావతి.

ఏడున్నర దాటాక బట్టలు మార్చుకుని ముందు గదిలోకి వెళ్ళింది. అప్పటికే వరండాలో 'పేషంట్లు' ఆమెకోసం ఎదురు చూస్తున్నారు. వాళ్లను ఓ అరగంటలో పంపేసి లోపలికి వచ్చింది.

శాంతమ్మ కూతురికి తలంటు పోసింది. ఆ తర్వాత జుట్టు ఆరబెట్టి సాంబ్రాణి పొగవేసింది.

భోజనాలయ్యాక శాంతమ్మ ఎదురింటి రామచంద్రయ్యగారికి కబురు పంపింది. 'ఏవమ్మా కబురు పంపావు...' అంటూ వచ్చారాయన.

"ఏమీలేదు అన్నయ్యగారూ సాయంత్రం అమ్మాయిని చూసుకోడానికి పెళ్ళివారొస్తున్నారు. మగదిక్కులేని యిల్లు కద... ఆ టైముకి మీరు వస్తారేమోనని..."

"అయ్యో ఎంతమాట శాంతమ్మా ... తప్పకుండా వస్తాను. మా ఆవిడ్ని మీకు సాయం చెయ్యడానికి పంపుతాను ఇంతకీ పెళ్లివారిది ఏ వూరు? ఎవరి తాలూకు?"

"అవేమీ తెలియవు అన్నయ్యగారూ... అతడు మద్రాసులో ఉద్యోగం చేస్తున్నాడు. అంతకు మించి మా తమ్ముడు మరేమీ వ్రాయలేదు"

"మనంవెళ్ళి వాళ్ళను తీసుకురావద్దా?

పెద్దకథ 2 వ భాగం

వాళ్ళు ఎక్కడ వుంటున్నారో తెలియనిదే ఎలా ?''

''ఏంచేస్తాం మరి? పొద్దున్న అతడు ఈ వూరు వచ్చి వుంటాడు వాళ్ళు నాలుగూ అయిదుగంటల మధ్య వస్తారని మాత్రమే వ్రాశాడు.''

''సరే అయితే మరి... అన్నట్టు అమ్మడేదమ్మా ఓసారి పిలువ్'' ఆ సమయాన పద్మావతి జుట్టు చిక్కు తీసుకుంటోంది. జుట్టు వెనక్కి వేసుకుని, 'పిలిచారా మామయ్యా' అంటూ వచ్చింది.

రామచంద్రయ్యగారు ఆమెవైపు చూసి, ''నీకు పెళ్ళి కళ వచ్చేసింది డాక్టరమ్మా'' అన్నారు.

పద్మావతి ముఖం సిగ్గుతో ఎర్రబడింది. ''పోండి మామయ్యా ఈ మాట చెపడానికే పిలిచారా ?''' అంటూ లోపలకు వెళ్ళింది.

రామచంద్రయ్యగారు నవ్వేరు శాంతమ్మ నవ్వుతూ, ''మీ మాట చలవ వల్ల ఈ సంబంధమైనా కుదిరితే అంతే చాలు'' అంది.

''అదేమిటమ్మా శాంతమ్మా అమ్మడి పెళ్ళి గురించి బెంగపడకు, అమ్మడికేం తక్కువ ? అందాలభరిణె, సుగుణాలరాశి. అమ్మడిని భార్యగా పొందేవాడు ఎన్నో పూజలు చేసి వుండాలి దానికి రాజాలాంటి సంబంధం కుదుర్తుంది చూడు.''

రామచంద్రయ్యగారూ, వెంకట్రామయ్యగారూ చిన్నప్పుడు కలిసి చదువుకోవడమే కాదు. ఉద్యోగరీత్యా ఒకే డిపార్టుమెంటులో పని చేశారు; ఎదురెదురు ఇళ్ళు కొనుక్కున్నారు. వాళ్ళిద్దరూ ప్రాణస్నేహితులు.

అప్పుడప్పుడు రామచంద్రయ్యగారు

పద్మావతి పెళ్ళి

సరదాకి పద్మావతితో ''నీ దగ్గర మందు తీసుకోవాలని వుందమ్మడూ'' అంటారు.

''అదేం వింతకోరిక మామయ్యా... డాక్టరు అవసరం రాకూడదని అందరూ కోరుకుంటారు. నాదగ్గరే కాదు, మరే డాక్టరు దగ్గరా మందు తీసుకోవాల్సిన అవసరం మీకు రాకూడదు'' అంటుంది.

''అదేం దుర్బుద్ధి ?'' అంటారాయన.

పద్మావతి సమాధానం చెప్పదు; పదేపదే నవ్వుతుంది! రామచంద్రయ్యగారు ఎప్పుడైనా జలుబో దగ్గో వస్తే 'హోమియోపతి' మాత్రలు వేసుకుంటారు కాని, 'అలోపతి' మందులు మాత్రం తీసుకోరు!

పద్మావతిని ఎవరైనా చూసుకోడానికి వస్తే అయన ఆవేళకు హాజరు కావాల్సిందే! అబ్బాయిని తరచి తరచి చూసి, 'అమ్మడికి సరైన జోడియేనా ?' అని పదిసార్లు ఆలోచిస్తారాయన డాక్టర్లు కట్నాలు, కాకపోతే అంతకు మించి కానుకలూ అడిగి నప్పుడు, 'వాళ్ళు చదివిన చదువే పిల్లా చదివిందని ఆలోచించరేం ?' అనుకున్నారు. తక్కిన వాళ్ళు తమ అనంగీకారాన్ని తెలిపి నప్పుడు నిర్ఘాంత పోయారు. 'ఆడది పెద్ద చదువు చదివితే ఓర్వలేని వాళ్ళు...డాక్టరుని చేసుకునే ధైర్యంలేని పిరికివాళ్ళు...' అనుకున్నారు. నిజానికి వాళ్ళు పద్మావతిముందు తీసి కట్టే శాంతమ్మ దిగులుపడితే 'ఏందుకమ్మా విచారిస్తావ్ ?...బొగ్గేదో మాణిక్యమేదో తెలుసుకోలేని మూర్ఖులు...డాక్టరీ చదివిందనగానే అహమూ, గర్వమూ వుంటాయని వాళ్ళ భయం...అంతే కాదు ఆడది పెద్ద చదువు చదివితే ఓర్వలేని సంకుచిత మనస్తత్వం కలవాళ్ళు...అలాంటి సంబంధం అమ్మడికి కుదరక పోవడమే మంచిది' అన్నారాయన.

రామచంద్రయ్యగారు లేచారు.


''కాస్త కాఫీ తీసుకుని వెడుదురుగాని కూర్చోండి అన్నయ్యగారు...'' అంది శాంతమ్మ.

వద్దమ్మ...భోజనం చేసి గంట కూడా కాలేదు...నేను వెళ్ళి మా ఆవిడ్ని పంపిస్తాను'' అన్నారు ఇంటికి దారి తీస్తూ.

రామచంద్రయ్యగారి భార్య సీతమ్మ వచ్చింది. ఆవిడా, సీతమ్మా కలిసి ఓ స్వీటూ, ఓ హాటూ చేశారు శాంతమ్మ పనిమనిషిని పంపి మల్లెపువ్వులు తెప్పించింది. సీతమ్మ దండ గుచ్చింది.

మూగునర అయ్యే సరికల్లా పద్మావతి స్నానం చేసి, ముఖానికి నాజూగ్గా పౌడ రద్దుకుని, నుదుట తిలకం దిద్దుకుంది. ఓ లేతాకు పచ్చరంగు చేనేత చీర కట్టుకో బోతూంటే, శాంతమ్మ పట్టుచీరజాకెట్టు తీసియిచ్చి కట్టుకోమంది. పద్మావతి తల్లి మాటకు ఎదురు చెప్పలేదు. అవికట్టుకుని, చేతులకు రెండేసి బంగారుగాజులూ, మెడలో సన్నని ఒంటిపేట గొలుసు వేసుకుని అద్దం దగ్గరకు వచ్చినిలబడింది.

కూతురి ముస్తాబు ఎంతవరకూ వచ్చిందో చూద్దామని వచ్చిన శాంతమ్మ ఆమెను చూస్తూ కొద్ది క్షణాలు నిలబడి పోయింది. తన కూతురిది ఎంత కళగల ముఖం...ఎంత నిండైన విగ్రహం...పెళ్ళి కూతురి కళ వచ్చేసింది! పద్మావతి దగ్గరకి



వెళ్ళి "లక్ష్మీ దేవిలా కళ కళ్ళాడిపోతున్నావ తల్లీ' అంది. పద్మావతి సిగ్గుపడి ఆవిడ గుండెల్లో ముఖాన్ని దాచేసుకుంది. 'ఉండవే తల్లీ...చీరనలిగుతుంది...జుట్టు రేగింది సరి చేసుకో...నేను చీర మార్చుకుని వస్తాను... అంది.

పద్మావతి నూనె రాయకుండా వదులుగా వేసుకున్న జడ సరిచేసుకుంది. సీతమ్మ ఆమె జడలో మల్లెల దండ తురిమింది.

పద్మావతి మాసపత్రిక చూస్తూ కుర్చీలో కూర్చుంది.

నాలుగయ్యే సరికల్లా రామచంద్రయ్య గారు మడత బట్టలు వేసుకుని వచ్చి వరండాలో కుర్చీలో కూర్చున్నారు.

పద్మావతి పత్రిక చూస్తూ కూర్చున్నదన్న మాటేగాని, ఆమె మనసు మాత్రం దాని పై లగ్నం కాలేదు. రాబోయే పెళ్ళికొడుకును గురించిన ఆలోచనలు ఆమె మనసు నంతనూ ఆక్రమించుకున్నాయి. అతడు అందగాడేనా? అతడికి తను నచ్చుతుందా?

శాంతమ్మ ఆత్రుత క్షణక్షణానికి హెచ్చు తోంది. చిటు చిటుకుమంటే చాలు, పెళ్ళి వారొస్తున్నారేమోనని గుమ్మం వైపుతొంగి చూస్తోంది. 'అమ్మాయిని తీసుకురమ్మని ఆయన ఎప్పుడు పిలుస్తారా ?' అనిసీతమ్మ ఎదురు చూస్తోంది.

అయిదయింది. రావాల్సిన పెళ్ళికొడుకు రాలేదు. రామచంద్రయ్యగారికి ఏమీపాలు పోలేదు. 'అమ్మాయి డాక్టరని రామం చెప్ప లేదేమో ?... ఈవూరొచ్చాక తెలిసి, అమ్మాయిని చూడడ మెందుకనిరాలేదేమో' అనుకోసాగింది శాంతమ్మ

పద్మావతి ముఖంలో మందస్మిత రేఖలు మాయమైనాయి 'అతడెందుకు రాలేదు ?' తను 'డాక్టరని' తెలిసిరాలేదా ?' అన్న ఆలో చనలు ఆమెమనసు నంతనూ ఆక్రమించు కున్నాయి

మరో అరగంటచూసి,

"వాళ్ళింక రానట్లేనమ్మా శాంతమ్మా. మరి నేవెళ్తాను..." అంటూ భారమైన నిట్టూర్పు విడచి, ఇంటికి దారి తీశారు రామచంద్రయ్యగారు. ఆయనవెనకే సీతమ్మ వెళ్ళింది.

శాంతమ్మ పద్మావతి డిగాలు ముఖాలు వేసుకుని కూర్చున్నారు. ఎవరి ఆలోచనలు వాళ్ళని ఇల్లంతా భరించలేని నిశ్శబ్దంతో

పద్మావతి పెళ్లి

నిండివుంది. పద్మావతి ఆ నిశ్శబ్దం తను భరించలేక, "గది తలుపులు తియ్యవే సుబ్బులు..." అంది.

వరండాలో కూర్చున్న సుబ్బులు గది తలుపులు తీశాక, బట్టలుమార్చుకోకుండానే 'క్లినిక్' లోకి వెళ్ళి 'మెడికల్ జర్నల్' చదువుతూ కూర్చుంది పద్మావతి. మరో అరగంట గడించింది.

"దండాలు డాక్టరమ్మా"

పద్మావతి యాంత్రికంగా తలెత్తి చూసి, "అలాకూర్చుని చెప్పు. ఏమిటి నీ జబ్బు?" అంది.

"నాక్కాదమ్మా నేను 'ఇంజనీరు' గారి బంట్రోతుని, చిన్నయ్యగారికి జ్వర

నవ్వు

— పి.వి. కృష్ణారావు

నవ్వు మిస్టిక్
నీ చైతన్యం ఒక స్టిక్.
విశ్లేషించి చూస్తే
అవ్యక్త చైతన్యం అందరిదీ ఒక్కటే,
నీ ముసుగు లోపల అన్నీ పీడలే.
యుగాల గతం
నిన్ను తాకిస్తే,
ఇన్ సెక్ట్ భయాలతో
మానసిక జాడ్యాలతో
భవిష్యత్తు గురించి కలలు కంటూ,
'మండలం'లోకి మరుగై పోతావు.

మొచ్చింది. అమ్మగారు మిమ్మల్ని తీసుకు రమ్మన్నారు."

"సరేపద."

"ఉండమ్మా...రిక్షా పిలుస్తాను..."

రిక్షా వచ్చేక పద్మావతి స్టెతస్కోపు చేత బట్టుకుని ఎక్కింది. సుబ్బులు మెడికల్ చెస్ట్ పట్టుకుని రిక్షాఎక్కి ఆమెకాళ్ళ దగ్గర కూర్చుంది. బంట్రోతు రిక్షా ముందు నడిచాడు.

పద్మావతినిచూస్తూనే రండిడాక్టరుగారు అంటూ స్వాగతం చెప్పింది ఇంజనీరుగారి భార్య. ఆవిడ వయసు దాదాపు ముప్పయ్ అయిదేళ్ళు వుంటుంది. ఆవిడ పద్మావతికి పరిచయస్తురాలే తన కోసమో, పిల్లల కోసమో పద్మావతి దగ్గరకు వస్తూనే ఉంటుంది. ఆవిడ లోపలకు దారితీసింది.

పద్మావతి అనుసరించింది. వాళ్ళు గదిలో ప్రవేశించడంతో పక్కమీద పడుకున్న అతడు లేచి కూర్చున్నాడు. అతడు పద్మావతి వూహించినట్లు కుర్రాడు కాదు. ముప్పయ్యేళ్ళు దాటిన వాడు. ఆరడుగుల భారీ విగ్రహమూ, విశాలమైన కళ్ళు వంపు తిరిగిన నాసికా, తుమ్మెదరెక్కల్లా మీసాలూ చామనఛాయ అయినా చూడముచ్చటైన విగ్రహం అతడిది. నొక్కుల జుట్టు నుదుటి మీదపడి వింత అందాన్నిస్తున్నది పద్మావతి కుర్చీజరుపుకుని కూర్చుని,

"చెప్పండి... ఎప్పట్నుండి జ్వరం..." అంది.

"పొద్దున్న మామూలుగానే భోజనం చేశాడు. కాసేపు పడుకుని, లేస్తూనే 'జ్వర మొచ్చింది అక్కా...' అన్నాడు. అంది ఇంజనీరుగారిభార్య...

"టెంపరేచర్ చూశారా ?..."

"మాటమూడుంది."

పద్మావతి 'స్టెతస్కోపు'తో అతడిని పరీక్షించింది. అతడివైపు చూసి "చెప్పండి ఎలావుంది మీకు ?..." అంది.

"తలనొప్పి...దగ్గు...జలుబు...కొద్దిగా చలి..."

పద్మావతి 'ప్రిస్క్రిప్షన్' రాసి ఇంజనీరు గారి భార్య చేతికిస్తూ

"కంగారు పడాల్సింది లేదు...మామూలు ఫ్లూ జ్వరం ... పైన రాసిన 'టాబ్లెట్లు' మూడేసి గంటల కొకసారి... కింద రాసిన 'కేప్స్యూల్స్' ఆరేసి గంటల కొకసారి ... 'సిరప్'మూడుపూటల ఇవ్వండి" అంది. లేచి పద్మావతి బయటకు నడిచింది. ఆమె గుమ్మం దాటకుండానే,

"డాక్టరుగారూ" అన్నాడు అతడు

పద్మావతి వెనుదిరిగి అతడి వైపు ప్రశ్నార్థకంగాచూసింది.

"కటికలంకణం చెయ్యమంటారా డాక్టరుగారూ ... డైటుసంగతి చెప్ప కుండానే వెళ్ళిపోతున్నారు..."

పద్మావతి నవ్వి

"అయామ్ సారీ ... మర్చిపోయాను. 'డైట్' విషయంలో ఆంక్షలేమీ లేవు తినగలిగినంత 'బ్రెడ్' తినండి తాగగలిగి నన్ని పాలు త్రాగండి. 'ఆర్ యూ సేటిస్ ఫైడ్ ?" అంది.

"మీది చాలా జాలిగుండె డాక్టరుగారూ"

పద్మావతి నవ్వుకుంటూ బయటకు నడిచింది. ఆమె రిక్షా ఎక్కుతుంటే "రేపు సాయంత్రం వచ్చి చూస్తారుగా ..." అంది ఇంజనీరుగారి భార్య.

"అలాగే..." అంది పద్మావతి.

ఆరాత్రి శాంతమ్మకు కంటిమీద కునుకు లేదు కూతురు పెళ్ళి గురించే ఆలోచించింది. ఇక పద్మావతి కూడా పక్కమీద మేను వాల్చిందన్నమాటేగాని నిద్రపట్టింది కాదు. అతడు ఎందుకు రాలేదు? ఒక విధంగా చూస్తే అతడు ఉత్తముడే ఎందువల్లనంటే లనవిచూసి వచ్చావలేదు!

ఆ మరునాడు సాయంత్రం పద్మావతి ఇంజనీరు గారింటికి వెళ్ళింది ఆ సమయాన అతడు మంచంమీద కూర్చుని 'పేషెన్సు' ఆడుతున్నాడు.

పద్మావతి కుర్చీలో కూర్చుంటూ,

"జ్వరం పూర్తిగా తగ్గిపోయినట్టుందే" అంది.

"పొద్దున్న 'టెంపరేచర్' తొంభై తొమ్మిదుంది ఈపూట 'నార్మల్' వుంది. అంది ఇంజనీరుగారి భార్య.

"మందులు అవే వాడండి..."

"ఆ 'టాబ్లెట్స్', 'కాప్సూల్స్' మింగలేక పోతున్నాను డాక్టరుగారూ..." అన్నాడతడు కంగారుగా.

పద్మావతి బల్ల మీద వున్న మందుసీసా చూసి

"పోన్లెండి... ఈ పూటకి మాత్రం వేసుకోండి..." అంది.

"డాక్టరుగారూ... 'నార్మల్' వచ్చేసింది ఈ పూట భోజనం చెయ్యచ్చునా అండీ" పద్మావతి నవ్వి.

"రేపొద్దున్న కూడా 'నార్మల్' వుంటే భోజనం చెయ్యండి. చెయ్యమన్నాను కదానని ఆవకాయా, గోంగూర పచ్చడి వేసుకుని తినకండి. ఒకటి రెండు రోజులు పత్యం చేస్తే మంచిది..." అంది.

ఇంజనీరుగారి భార్య గుమ్మం వరకూ వచ్చింది. పద్మావతి రిక్షా ఎక్కుతూ "నేను రేపు రానవసరం లేదు. పొద్దున్న 'నార్మల్' వుంటే అన్నం పెట్టండి..." అంది.

ఆ మరునాడు ఉదయం పదిగంటలవేళ. పద్మావతి క్లినిక్ లో కూర్చునివుంది. వచ్చిన పేషంట్లు అందరూ వెళ్ళిపోయారు. ఇంజనీరుగారి బంట్రోతు వచ్చాడు. అతడికి 'నార్మల్' వుందని చెప్పి, ఓ కవరు చేతికిచ్చి వెళ్ళిపోయాడు. ఫీజు పంపేరు కాబోలుననుకుంటూ పద్మావతి కవరు చింపింది. దాన్లో ఓ ఉత్తరమూ, ఓ చెక్కూ వున్నాయి. అది 'బ్లాంకు చెక్కు' గ్రిండ్లేస్ బ్యాంకు మద్రాసు పారిస్ కార్నర్ బ్రాంచిది. ఆ ఉత్తరం సుదీర్ఘమైనది. 'ఏమిటీ ఉత్తరం?' అనుకుంటూ చదవసాగింది.

"డాక్టరు పద్మావతి.

మీరు మొన్న సాయంత్రం ఓ డాక్టరుగా వచ్చారు నేను పేషంటుని, మీరు డాక్టరు. అప్పుడే మిమ్మల్ని ప్రప్రథమంగాచూశాను.


'మనసుకు ముఖమే సాక్షి' అంటారు డాక్టరు. ఆ సమయాన మీ ముఖం అతిగంభీరంగావుంది. మీరు దేన్ని గురించో దీర్ఘంగా ఆలోచిస్తున్నారని యిట్టే గ్రహించాను. దేన్ని గురించి ఆలోచిస్తున్నారో కూడా వూహించాను. మిమ్మల్ని అంతగా ఆలోచనల్లో పడేసిన వ్యక్తిని నేనే డాక్టరు...ఆ రోజు సాయంత్రం నాలుగూ అయిదూ గంటల మధ్య మిమ్మల్ని చూడ్డానికి రావాల్సిన వ్యక్తిని నేనే.

ఆ రోజు ఉదయం మద్రాసు నుండీ హైదరాబాదు 'ఎక్స్ప్రెస్'తో వచ్చాను. ఉత్తరం పత్తరం లేకుండా హఠాత్తుగా వచ్చిన నన్నుచూసి ఆశ్చర్యపోయిందిఅక్కయ్య భోజనాలయ్యాక తీరిగ్గా కూర్చుని అక్కయ్యకు అసలు విషయం చెప్పాను. మీరు చాలా అందంగావుంటారంది, ఎమ్.డి. పాసయి 'ప్రాక్టీసు', చేస్తున్నా ఆలా కన్పించరంది, ఉత్తమురాలంది, శాంతమూర్తి అంది.

మీ మామయ్యగారు మిమ్మల్ని గురించి చెబుతూ యింతకుముందు మిమ్మల్ని చూసుకుని వెళ్ళిన వాళ్ళ విషయం చెప్పారు. ఏమీదాచకుండా ఉన్నదున్నట్టు చెప్పిన ఆయనపై గౌరవభావం కలిగింది. అయితే అందమూ గుణగణాలూ వున్న మిమ్మల్ని వాళ్ళు ఎందుకు వద్దన్నారో అర్థం కాలేదు. దాక్షిణ్య కట్నం కానుకలు చాలకా, తక్కిన వాళ్ళు డాక్టరుని చేసుకోడం సాహసమవుతుందని వద్దన్నారేమో?

అక్కయ్యను చూపిన్నట్టూ అవుతుంది, మిమ్మల్ని చూడ్డమూ అవుతుందని ఆని వారం బయలుదేరి హైదరాబాదు వెళ్తున్నట్టు మామయ్యగారికి చెప్పాను. వెంటనే ఆయన 'క్యాలెండరు'చూసి సాయంత్రం నాలుగూ-అయిదు గంటల మధ్య బావుందని చెప్పారు. హైదరాబాదులో అక్కయ్య వున్నట్టు చెప్పలేదు. తిరగడమూ ఆటోరిక్షా ఖర్చు కూడా యివ్వకోవడమూ షుటరామూ నాకు వచ్చదు.

భోజనంచేసి పడుకున్నానో లేదో జ్వరం తగిలింది. సాయంత్రమయ్యేసరికి ఎక్కువైంది. పెళ్ళిచూపులకు రావడం లేదని కబురు పంపుతానంది అక్కయ్య. నేను వద్దన్నాను. డాక్టరుగా మిమ్మల్నే పిలుద్దామన్నాను దానివల్ల నా వైద్యమూ, మిమ్మల్ని చూడ్డమూ రెండు కార్యాలూ నెరవేరుతాయి. అక్కయ్య సరేనంది. మీకుకబురుపంపడమూ మీరు రావడమూ జరిగింది. మీముఖాన నవ్వు లేదు. పరాకుగా ఆలోచనల్లో వున్నట్టు గ్రహించాను. మిమ్మల్ని నవ్వించడానికి ప్రయత్నించాను. పట్టుచీరతో, మధుట తిలకంతో, తలలో మల్లెలతో మీరెంతో అందంగా వున్నారు. రెండు రోజుల్లో మిమ్మల్ని గురించి నేనొకటి తెలుసుకున్నాను





పద్మావతి పెళ్ళి

డాక్టరు... మీకు అందమేకాదు, రూపానికి తగ్గ మంచి మనసుకూడావుంది మిమ్మల్ని వదన్నవాళ్ళు ఎంతటి అదృష్టహీనులో అర్థమైంది అదృష్టహీనుడికి కళ్ళకు మసకలుకమ్మి మాణిక్యంకూడా బొగ్గులా కన్పిస్తుందట ! చాలా కాలంగా నేను అన్వేషిస్తున్న సుందరి మీరేనని మిమ్మల్ని చూసిన తొలిక్షణంలోనే తెలుసుకున్నాను.

నన్నుగురించిచెప్పాలంటే నాఉద్యోగమూ చదువూ మీకు తెలుసు. ఒక అక్కయ్యా, నలుగురు చెల్లెళ్ళు వున్నారు. అందరికీ పెళ్ళిళ్ళయ్యాయి. అక్కకీ, చెల్లెళ్ళకీనేనంటే ఎవలేని ప్రేమానురాగాలు. అన్నగా తమ్ముడిగా వో యింటికి పండగకీ పబ్బానికీ వాళ్ళు వస్తూవుండాలి. ఇక ఆస్తిపాస్తులు.. పల్లెటూళ్ళో కాస్త పొలమూ, ఇల్లూ వున్నాయి.

క్లబ్బులకు వెళ్ళే అలవాటు లేదు ఇంటిని ఆరాధించే తత్వంనాది. పెళ్ళయ్యాక నేను ఆలోచించేది నాయిల్లు నా సంసారం నాభార్య మనసులో అనుక్షణమూ నేను వుండాలి... నామనసులో నా భార్య వుండాలి. అప్పుడే అనుబంధం పూవికితావి అద్దిన చందాన వుంటుందేమో ?

నాకు తల్లీతండ్రిలేరు. మీకు ఉన్నదల్లా తల్లి పెళ్ళయిన తర్వాత మీరు, మీ అమ్మగారూ వేరువేరుగా ఉండాల్సిన అవసరంలేదు. అంతేకాదు ఆవిడ మనతోనే వుండాలని కోరతాను. ఇంటికి పెద్దదిక్కు వుండాలి.

మీరు 'ఎమ్.డి' చదివారు. చదివిన చదువు సార్థకం చెయ్యాలని మీకు వుండచ్చు. ఉండాలికూడా. పెళ్ళయ్యాక మీరు ఇప్పటి లాగే 'క్లినిక్' నడుపుకోవచ్చు.

నేను బ్యాంకిలో ఆఫీసర్ని కావాలంటే హైదరాబాదు ట్రాన్స్ఫర్ చేయించు కోవడం ఏమంత కష్టంకాదు.

డాక్టరు మీరు నాకు నచ్చారు. అయితే మీకు నేను నచ్చానో లేదో తెలియదు ! అబ్బాయికి అమ్మాయి నచ్చితేచాలు అన్నది పెద్దవాళ్ళతత్వం, కాబోయే భార్యవిషయంలో మగవాడికి కోరికలున్నట్టే, కాబోయే భర్త విషయంలో స్త్రీకి కోరికలుండచ్చు. మీ మనసులో ఏముందో నాకు తెలీదు. మీరు నన్నారని కనీసం అక్కయ్యకికూడాచెప్పలేదు.

మీకు నేను నచ్చని పక్షంలో మీ అమ్మగారికి కూడా మనం ఒకరికొకరు చూసుకున్నట్లు చెప్పకండి నా ఉత్తరమూ, మీ వైద్యమూ ఓ అందమైన కలగా కలకాలం గుర్తుంచు కుంటాను. మీకు నేను నచ్చిన పక్షంలో మా అక్కయ్యకు కబురు పంపండి. మీ మామయ్య గారికి తెలియపరచండి.

ఇవాళ సాయంత్రం మద్రాసు 'ఎక్స్ ప్రెస్'లో వెళ్ళిపోతున్నాను !

మీరు నాకు వైద్యం చేశారు మీకు 'ఫీజు' ఇవ్వాలి అయితే మీ 'ఫీజు' ఎంతో తెలీదు. అందువల్ల 'బ్లాంక్‌చెక్' జతపరుస్తున్నాను. స్వీకరించండి.

సదా మీ శ్రేయస్సుకోరుతూ,

రాజశేఖరం

ఉత్తరం చదివిన పద్మావతి ముఖంలో సిగ్గు మొగ్గలు తొడిగింది. సుబ్బులి తలుపులు వెయ్యమని చెప్పి లోపలికి దారి తీసింది. శాంతమ్మకూతురివైపు చూసింది. ఆవిడకు ఆమె ముఖంలో కొత్త అందాలు కన్పించాయి.

"ఏమిటి తల్లీ... ఆ సంతోషం..."

పద్మావతి తలెత్తి ఒక్కక్షణం తల్లి వైపు చూసి, సిగ్గుతో ముఖం దించేసు కుంది నోరు విప్పక, ఉత్తరం ఆవిడచేతికిచ్చి, గదిలోకి వెళ్ళి పక్కమీద వాలిపోయి తల గడలో ముఖం దాచేసుకుంది.

శాంతమ్మ ఉత్తరంచదివింది. అంతులేని సంతోషంతో కూతురి గదిలోకి వచ్చింది. మంచం మీద కూర్చుని తలనిమురుతూ, "నాకు తెలీకుండానే పెళ్ళిచూపులు అయి పోయాయటే ?..." అంది.

"నాకు మాత్రం ఏంతెలుసమ్మా..."

"ఒక్కసారి లేతల్లీ..."

పద్మావతి లేచికూర్చుని తలదించుకున్నే,

"ఎందుకమ్మా ?" అంది,

"అతడు నీకు నచ్చాడా ?..."

పద్మావతి ఒక్కక్షణం తల్లి ముఖంలోకి చూసి, ఆవిడ భుజంమీదకు వాలిపోయి,

"ఫో అమ్మా..." అంది.

శాంతమ్మ కూతురిని గాఢంగా కౌగిలిం చుకుని నుదుట ముద్దు పెట్టుకుంది. ఆ తర్వాత

"అన్నయ్యగారికి చెప్పి వస్తాను..." అంటూ రామచంద్రయ్యగారింటికి దారి తీసింది. *(అయిపోయింది)*

సంజయ్ అనుభవం



దొడ్లంకి వెంకట్రావ్

అంబర్

ఊరికి చివరిలో ఉంది 'సీనియర్ కాలేజి.

ఆ కాలేజీలో పన్నెండు వందల సభ్యులతో కూడుకున్న ఒక యూనియన్ ఉంది. దానిపేరు– ''జోకర్స్ యూనియన్'' దానికి నామకరణం చేయటం ఒక పెద్ద ప్రోబ్లమ్ అయి, అందరు సభ్యులూ కాలేజి క్యాంటీన్‌లో సమావేశమై, ఆలోచన చేసి, ఆ ఆలోచనలో మూడు పెట్టెల సిగరెట్లు తగలేసి, ఏకగ్రీవంగా ఒక అభిప్రాయానికి వచ్చి, 'జోకర్స్ యూనియన్' అని పేరు పెట్టుకున్నందుకు ఆ రోజు కాలేజీ ఎగ్గొట్టవలసి వచ్చింది. నామకరణ దినోత్సవ సందర్భంలోనే అందరూ సంజయ్‌ని ఆ యూనియన్‌కి ప్రెసిడెంటుని చేసి, టీ పార్టీ చేసుకొని, సంజయ్ జేబు ఖాళీ చేయించేశారు. జేబులో ఒక్క పైసా కూడా లేదనే బాధ తప్ప, పార్టీ కోసం ఖర్చు పెట్టాల్సి వచ్చినందు కేమాత్రమూ బాధ పడలేదు సరికదా తను ప్రెసిడెంటు అయినందుకు మరీ పొంగి పోయాడు.

ఆ యూనియన్ వాళ్ళు వేసే జోక్స్‌కు, ప్రదర్శించే వెకిలి చేష్టలకు కాలేజీమొత్తం నగలబడి నవ్వాల్సిందే. లెక్చరర్లు చివరికి ప్రిన్సిపాల్ కూడా వాళ్ళ చేష్టలకి బయటికి చిన్నగా చిరుబుర్రులాడినా (వారి డిగ్నిటీకి లోపం ఏర్పడకూడదని), లోలోపం మాత్రం నవ్వుకోక తప్పదు.

సంజయ్ పెద్దగా కోటీశ్వరుల బిడ్డ కాకపోయినా డబ్బు విషయంలో మాత్రం లోటు లేదు. తన తల్లి దండ్రులకు తాను ఒక్కడే కొడుకు కావటం మూలంగా కాస్త సరదాగానే రోజులు గడిపేస్తున్నాడు. డబ్బు అడిగితే తండ్రి కస్సుబుస్సు లాడినా, చాటు–మాటుగా తల్లి నోట్లందివ్వటంతో సంజయ్ తల్లి కొంగు పట్టుకొనే తిరుగుతాడు. ఫర్వా లేదు. కాకాకొట్టి తల్లి కన్ను కప్పటంలో మాంచి సిద్ధహస్తుడం కాకపోయినా, తల్లి వెన్న మనసును ఆసరాగా చేసుకుని, తన అవసరాలు తీర్చుకోగల సమర్థుడు సంజయ్.

'మనీ మేక్స్ మెనీ థింగ్స్' అంటాడు సంజయ్. స్నేహితులకు కుప్పలుగా తన చుట్టూ తిప్పించు కోవాలన్నా, కాలేజీ ఎగ్గొట్టి, అటెండెన్సు సర్దుబాటుచేయించు కోవాలన్నా, యూనివర్సిటీకి వెళ్ళి ప్యాసు చేయించుకోవాలనుకున్నా, చివరికి ఆడపిల్లల అందాల్ని అనుభవించాలన్నా డబ్బే కావాలంటాడు. అదే అన్నిటికంటే ముఖ్య మంటాడు. అన్నింటినీ డబ్బుతో జేరీజావేసే మనిషి సంజయ్. అల్లరీ చిల్లరిగా తిరగడానికి, ఆడపిల్లలను అల్లరి చేయడానికి, హాయిగా కాలాన్ని ఎంజాయ్ చేయడానికి అనువయింది కాలేజీ లైఫేనని అంటాడు.

రోడ్లన్నీ సర్వేచేసి సంజయ్ ఇల్లు చేరే సరికి సరిగ్గా రాత్రి తొమ్మిదయింది మధ్య గదిలో నాలుగు కుర్చీల మధ్య టీపాయ్‌మీద ట్రేలో ఉన్న ఖాళీకాఫీ కప్పులు ఎవరో– ఒకట్టాలో, స్నేహితులో వచ్చి, అప్పటి వరకూ ఉండి, అప్పుడే వెళ్ళిన వార్తని అందిస్తున్నాయి.

సంజయ్ తన గదిలోకెళ్ళి బట్టలు మార్చుకుంటూండడం చూసి, కాఫీ పట్టు కొచ్చింది సంజయ్ తల్లి మహాలక్ష్మమ్మ. ముఖం కడుక్కొని టవల్‌తో తుడుచు కుంటూ గదిలో కొచ్చిన సంజయ్ తల్లిచేతి నుండి కాఫీ కప్పందుకున్నాడు.

''అమ్మా! ఎవరో మనింటికి వచ్చివెళ్ళి నట్టున్నారు ?'' కాఫీ తాగుతూ అడిగాడు.

''ఆఁ...చెప్పటం మరిచాను. కాంతారావుగారని, నాన్నగారికి తెలిసినతనట. అతనికి ట్రాన్సఫరయి, ఈ వూరు వచ్చేశారట. ఇక్కడ మనమున్నామని తెలిసి, నాన్నగారిని కలిసి పోదామని భార్యా బిడ్డ సమేతంగా వచ్చి వెళ్ళిపోయారు. చాలాసేపు కూచొని, అన్ని విషయాలు మాట్లాడారు. నువ్వు బి.ఏ. చదువుతున్నావని చెప్తే ఎంత మురిసి పోయారనుకున్నావ్ !...'' బట్టలు బీరువానుండి తీసి, వేసుకుంటూ అంతా వింటున్నాడు సంజయ్.

"వాళ్ళమ్మాయి ఎంత బాగుందను కున్నావ్ ?..." 'అమ్మాయి' అనేసరికి ముఖం పైకెత్తి చూశాడు. తల్లి అనుమానిస్తాదని మళ్ళీ దించేసుకున్నాడు.

"...పేరు నళినియట" ఎంత బాగుంది అనుకున్నాడు.

"...వాళ్ళకి పిల్లలు లేకపోతే నళినీని దత్తత చేసుకున్నారట. గుండ్రని ముఖం, పెద్దకళ్ళు, నవ్వితే సొట్టలుపడే బుగ్గలు. చాలా అందంగా ఉందిరా!..." చెవులు నిక్కించి వింటున్న సంజయ్ అంతలోనే కలలు కనటం ప్రారంభించాడు.

"...వెళిపోతూ వాళ్ళింటి అడ్రసు ఇచ్చారు. మీకాలేజీకి వాళ్ళిల్లు దగ్గరేనుట. నిన్నొకసారి వాళ్ళింటికి రమ్మని మరీ-మరీ చెప్పారు" అంటూ జాగ్రత్తగా బుక్-షెల్ఫ్‌లో దాచి వుంచిన అడ్రస్ కాగితం తీసి సంజయ్ కిచ్చింది. అమాంతంగా ఆత్రుతగా అందుకోబోయి సంజయ్ చిత్తు కాగితం ముక్కను చూస్తున్నట్లుగా నటిస్తూ అందుకున్నాడు. వంటగది వైపు మహాలక్ష్మమ్మ వెళ్ళిపోవటంతో అడ్రస్ కాగితాన్ని పదిలంగా చేతులలోకి తీసుకొని ముద్దులు కురిపించేశాడు. అంతలోనే నళినీని ముద్దు పెట్టుకున్నట్లు ఫీలయిపోయి, అప్పటి కప్పుడే వాళ్ళింటి కెళిపోవాలను కున్నాడు. కాని, ఎందుకో బాగుండదనుకొని ఆగిపోయాడు.

పన్నెండు దాటి ఒంటి గంటవుతున్నా పక్కమీద దొర్లుతున్న సంజయ్‌కి నిద్ర

సంజయ్ అసంభవం

రావటం లేదు నళినీ ఊహలలో విందుకొని ఊరిస్తుంది. తల్లి వర్ణించిన నళినీ రూపాన్ని పదింతలుగా మెరుగులు దిద్దుకొని ఊహాలోకంలో ఊరేగిపోతున్నాడు.

మనిషి గొప్ప బలహీనుడు. కష్ట మొచ్చినా భరించలేడు, సుఖ మొచ్చినా భరించలేడు. రెండింటినీ సమానంగా భరించగలిగితే... ఇంకేం?... మహాత్ముడై పోగలడు.

సంజయ్ మెల్లగా నిద్రలోకి జారిపోయే సరికి సరిగ్గా రెండయింది.

* * *

ఒకే రంగుపాంటు, షర్టు టక్ చేసు కొని, రెండంగుళాల దళసరితో ముఖానికి పౌడర్ అద్దుకొని, ఒకటి రెండుసార్లు అద్దంముందు నిలబడి చూసుకున్నాడు. తన ఆకారాన్ని. అక్కడక్కడా పౌడరు ఒత్తుగా కన్పిస్తే రుమాలుతో కవర్ చేశాడు. ఎంత ప్రయత్నించినా షేవింగ్ చేసుకుంటున్నప్పుడు గడ్డం దగ్గర తెగిపోయిన మచ్చ మాత్రం పోలేదు. అద్దంలోలా ప్రతిబింబం కన్పించే టట్లుగా పాలిష్ చేయబడిన బూట్లు తళుక్కు మంటున్నాయి. చేతినున్న సీకో వాచి చూసుకున్నాడు. సైం తొమ్మిది అయింది వంటింట్లో వున్న తల్లికి తాను వెళుతున్నట్లు కేకేసి, కాంపౌండ్ గేటుదాటి రోడ్డు మీదకి స్కూటర్‌ని పోనిచ్చాడు.

అడ్రస్ ప్రకారం ఇల్లు దొరికింది ఇల్లు కాస్త చిన్నదైనా, పూలమొక్కలతోటి, ఇంటి ముందున్న సన్నజాజుల పందిరితోటి ఎంతో అందాన్ని సంతరించుకొంది.

"పందిరి క్రింద అమ్మాయి ఎవరు చెప్మా!... బాబ్డ్‌హెయిర్, గుండ్రనికళ్ళు, సొట్టలు పడుతున్న బుగ్గలు, చక్కని పళ్ళ వరుస, చేతుల్లేని జాకెట్టు, సన్నని ఉల్లి పొరలాంటి చీర వెనక నుండి కనిపించే అందాల పొంగులు... ఓహ్! ఏపిల్ పండులాగుందా అమ్మాయి... తప్పకుండా నళినే అయ్యుంటుంది..."

"ఎవరు కావాలండి ?"

ఆమె అందాన్ని తనివితీరా చూస్తున్న సంజయ్ ఆమె వేసిన ప్రశ్నను వినిపించుకోనే లేదు.

"మిమ్మల్నేనండీ! ఏమిటలా చూస్తున్నారు ?"

తుళ్ళిపడి తేరుకున్నాడు

"నేనండి...నేను.. మీరు...మీనాన్నగారు ...కాంతారావుగారు కదండీ..."

తడబడుతున్న సంజయ్‌ని చూసి క్షణాలు మని నవ్వింది. సంజయ్ సిగ్గుపడి పోయాడు


"రండి లోపలికి" అంటూ లోనికి ఒయ్యారంగా దారి తీసిన నళినీని అనుసరించాడు సంజయ్. తనను తాను సంభాళించుకొనే ప్రయత్నం చేసుకుంటున్నాడు నెమ్మదిగా.

"కూచోండి!" కుర్చీ చూపించింది. "ఇప్పుడే వస్తాను" అంటూ లోనికెళ్ళి పోయిన నళిని రెండు నిముషాల్లో కాఫీ కప్పుతో వచ్చింది

"మీ పేరు నళిని కదండి!" ధైర్యంగా అడిగేశాడు.

"అవును మీకెలా తెలుసు ?" కాఫీ అందించింది.

సంజయ్ గేరు మార్చాడు.. "నాకు తెలియకపోవడమేమిటి మీ నాన్నగారు, మా నాన్నగారు ఫ్రెండ్స్ చిన్నప్పుడు మీరు నేనూ ఆడుకొన్న ఆటలు గుర్తు రాలే? నేను...సంజయ్‌ని అప్పుడే ఎంత దానివయి పోయావ్. ఇసుకలో పిచ్చుక గూళ్ళు కట్టు కొని, లక్కపిడతలతో, బొమ్మలతో ఆడుకునే వాళ్ళం కదూ! ఏదయినా మనం ఇద్దరం సగం-సగం పంచుకొనేవారం ఆకస్మాత్తుగా మీ నాన్నగారికి ట్రాన్స





మీ పిల్లలకు అవసరం
పుష్టికరమైన ఆహారం
మీ పైరుకు అవసరం
విజయ్



పిల్లలాగానే పైర్లు కూడా ఏపుగా పెరగాలంటే పుష్టికరమైన ఆహారం ఇవ్వాలి. అందుకై నత్రజని, భాస్వరం, పోటాష్‌లను అవసరమైనంతగా పైరకు వేయాలి. విజయ్ కాంప్లెక్స్ ఎరువుల్లో ఈ మూడు ముఖ్య పోషక పదార్థాలు సరియైన పాళ్ళలో వున్నాయి.


మీ భూముల, పంటల అవసరాన్ని గుర్తించి తయారు చేసిన కాంప్లెక్స్ ఎరువులే విజయ్ 17-17-17, విజయ్ 14-28-14, విజయ్ 24-24-0.

ఆసియాలో పెద్దది, అధునాతనమైనది అయిన మద్రాస్ ఫర్టిలైజర్స్‌వారి కర్మాగారంలో విజయ్ ఎరువులు మీకై తయారుచేయ బడుతున్నాయి.

విజయ్ ఎరువులనుగురించి ఇంకా వివరాలకు ఈ క్రింది వారిని సంప్రదించండి.

ఏరియా మేనేజర్
మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
44, శాంతి నగర్ కాలనీ, హైదరాబాదు-500 028

VIJAY
MADRAS FERTILIZERS



MFL-1517

వరకు తూర్పారినుండి వెళ్ళిపోవటంతో మనం విడిపోయాం. అప్పుడు నేను ఎంత బాధపడ్డా ననుకున్నావ్?"

కళ్ళు పెద్దవి చేసుకొని, సంజయ్‌ని, అతని, ముఖ కవళికల్ని పరిశీలిస్తూ, అతని మాటలు వింటూ, ఆశ్చర్యంగా అలాగే చూస్తూ ఉండిపోయింది నళిని. ఏకా రంగా పెరిగిన పెద్ద జుత్తు, బొద్దు మీసాలు, పెద్ద కళ్ళద్దాలు, బెల్‌బాటంలు... ఆ జోకర్ ఆకారాన్ని చూసి ఒకవైపు నవ్వొస్తోంది ఆమెకు.

"అలాగా అప్పుడు చిన్నదాన్నయి ఉంటాను. అందుకే సరిగ్గా గుర్తు రావటం లేదు...కాఫీ తీసుకోండి. చల్లారి పోతుంది"

"ఓ! తప్పకుండా..." అని సిప్ చేయ బోయి, ఆగి తనను వింతగా చూస్తున్న నళినిని చూశాడు.

"ఆగిపోయారేం?" అడిగింది.

"మరి, మీకో కాఫీ..." అంటూ సాసరులోకి ఒలకబోశాడు కాఫీని.

"అబ్బే, ఇప్పుడే నేను తాగానండి..."

"ఫర్వాలేదు, తీస్కోండి ... ఒక్కణ్ణే అంతా తాగేయటం నాకిష్టంగా ఉండదు."

సాసరునందుకొని తాగేసింది నళిని. ఖాళీ కప్పు టీపాయ్ మీదుంచాడు సంజయ్.

"మీ అమ్మగారు, నాన్నగారు..."

"ఇద్దరూ కలిపి మార్నింగ్ షోకి వెళ్ళారు. నేను అదోలా ఉందని చెప్పి ఉండి పోయాను."

"అబ్బ...ఎంత గొప్ప అవకాశం?" అను కున్నాడు.

రెప్ప వాల్చకుండా సంజయ్‌నే అలా చూస్తున్న నళినిని చూసి సంజయ్ కొంచెం ఇబ్బందిఫీలయినా, ఆ చూపుల్లో కురుస్తున్న అమృత వర్షానికి ఆనంద భరితుడైపోయి, తనూ అలాగే చూస్తూ కూచున్నాడు. క్షణం ఒకరి నొకరు చూసుకుంటూ మౌనంగా ఉండిపోయారిద్దరూ.

"ఏమండీ!...ఏమిటలా చూస్తున్నారు" అడగాలనే అడిగాడు.

"ఎలా చూస్తున్నాను?" చూపులు మరల్చకుండానే అడిగింది.

"అదోలా..."

"అంటే?..."

"అంటే... సలీంని చూస్తున్న అనార్కలిలా, షాజహాన్‌ని చూస్తున్నముంతాజ్‌లా మజ్నూను చూస్తున్న లైలాలా, దేవదాసుని చూస్తున్న పార్వతిలా..." చరిత్ర తిరగే యటం ప్రారంభించాడు.

"ఇంకా..." రెప్ప గొడుతున్నట్టుగా అంది.

"ఇంకా..." లేచి నిలబడ్డాడు, "ఇంకా ప్రేమకు ప్రతి రూపంగా చరిత్రలో చిర స్థాయిగా నిలిచిపోయిన ప్రియుని ముందు ప్రేయసిలా..." నళినీ చుట్టూ ప్రదక్షిణాలు చేస్తూ, ఊపిరి తీస్తూ, విడుస్తున్నప్పుడు ఎగిసి పడుతున్న నళిని బిగువుల్ని చూస్తూ ఒక్కొక్క డైలాగు చెప్తున్నాడు.

"ఇంకా..."

"నళినీ!..." నెమ్మదిగా చెవికొరికాడు.

"ఊఁ..." కళ్ళు మూసుకొని 'ఊ' కొట్టింది.

ఇక అభ్యంతరం లేదనుకొని, గట్టిగా కౌగిలించుకొని, పెదవులను ముద్దెట్టుకున్నాడు. ఆ ముద్దులో, ఆ కౌగిలింతలో ఎంతో ఆనందాన్ని, అనుభూతిని పొందు తున్నాడు.

తల్లి మహాలక్ష్మమ్మ కేకతో తలగడ దిండును గుండెల కద్దుకుంటున్న సంజయ్ తుళ్ళిపడి లేచాడు. గడియారం వరుసగా తొమ్మిది గంటలు కొట్టింది. తన తీయటి కలని, ఆ కలలోని మధురానుభూతిని నెమర వేసుకుంటూ మంచం దిగాడు.

స్నానం-పానం గంటలో ముగించేసుకుని ట్రిమ్‌గా టాయిలెట్ అయి, స్కూటరు తీసుకొని బయల్దేరాడు అడ్రసు ప్రకారం ఇల్లు దొరికింది కాని కలలోలా చిన్నదేం కాదు, పెద్ద బంగళా, చుట్టూ రక-రకాల పూల మొక్కలతో అందమయిన గార్డెన్. ఇంటి ముందు సన్నజాజుల పందిరగాని, పందిరి క్రింద అందాల నళినీగాని కనిపించ లేదు సంజయ్‌కి.

నళినికి బదులు కాంతారావుగా రెదు రొచ్చారు.

"ఎవరు బాబూ?"

కాంతారావుగారు ముసలతనేమీ కాదు. దగ్గర-దగ్గర వలభై సంవత్సరాల వయసు ఉంటుంది. అతన్ని చూడగానే నమస్క రించాడు వినయ పూర్వకంగా.

"నేను రంగారావు గారబ్బాయినండీ, పేరు సంజయ్."

"ఓహో! నువ్వేనా రావోయ్‌రా!" అంటూ లోనికి తీసుకెళ్ళాడు. ఒసేవ్ ఇదిగో! ఇలా రావే! రంగారావుగారబ్బాయి సంజయ్ వచ్చాడు." అంటు పెళ్ళాన్ని కేకేసి, సంజయ్‌కి సోఫా చూపించాడు.

చుట్టూ ఆశగా చూశాడు సంజయ్— నళిని కనిపిస్తుందేమోనని. ఎక్క కనిపించ లేదు. కాంతారావుగారు ఏవేవో కబుర్లు చెబుతుంటే అనాలోచితంగా వింటూ కూచున్నాడు. కాఫీలు పట్టుకుని కాంతారావు గారి భార్య వచ్చింది.

"ఇదిగో! ఇతడే సంజయ్..." అంటూ పరిచయం చేశారు కాంతారావుగారు.

"నమస్కారమండీ!" వినయాన్ని నటనా పూర్వకంగా ప్రదర్శించాడు.

"నమస్కారం. కాఫీ తీసుకో బాబు!"

'నళినీ చేత కాఫీ పంపిస్తేనేమో, ఈవిడ మోసుకొచ్చింది' లోలోపల తిట్టుకుంటూ కాఫీ అందుకున్నాడు.

సరిగ్గా గంటన్నర గడిచిపోయింది. ఏదీ, నళిని కన్పించదేం? ఇంక ఓపిక నశించి పోయింది సంజయ్‌కి.


"కాంతారావుగారు! వచ్చి చాలా సేపయింది. ఇక వస్తానండి" అంటూ లేచాడు. "అన్నట్టు మా అమ్మగారు నళినీ గురించి చాలా చెప్పారు" నళినిని పరిచయం చేయటం మరిచిపోయారని గుర్తు చేస్తున్నట్టు అన్నాడు.

"ఓహ్! మరిచే పోయాను...అమ్మా! అమ్మాయి నిలా పిలువు!..."

సంజయ్‌కి చాలా ఆనందమైపోయింది.

అలాగే గుండె స్పందనా వేగం హెచ్చింది. నళినీ అందాన్ని, అవయవ సొంపుల్ని స్మరించుకుంటూ ద్వారం వైపు చూడ సాగాడు. ఆత్రుత...నళినిని ఎంత వేగం చూస్తానా అన్న ఆత్రుత సంజయ్‌లో విపరీతమయింది.

కాంతారావుగారి భార్య, ఆవిడ వెనకాలే నాజూగ్గా నడుచుకుంటూ వస్తున్న నళినిని చూసి సంజయ్ సడన్ షాక్ తిని గుస్సుమని గాలిపోయిన సైకిల్ ట్యూబ్‌లా అయి పోయాడు. కళ్ళు కన్పించనంత కటిక చీకటి



సూపర్ 777
మురికికి ముప్పు, మెరుపుల తెలుపు
SWASTIK
SUPER
777
detergent washing bar
భారతదేశంలో లక్షలాది గృహిణులు మెచ్చిన
సూపర్ 777 డిటర్జెంట్ ఉతికే బార్.
హెచ్చు తెల్లదనము, తక్కువ ఖర్చులో

సంజయ్ చుట్టూ క్రమ్మేసినట్లనిపించింది; మెల్లగా తేరుకున్నాడు.

అమ్మ చెప్పినదానికన్నా నాలుగింతలు అందంగా ఉంది నళిని. గుండ్రని ముఖం,

బాబ్డ్ హెయిర్, చక్రాల్లాంటి కళ్ళు, చక్కని నవ్వు... ఓహ్... పువ్వుల-పువ్వుల గొంతులో నళిని వింతో చెప్పలేనంత అందంగా ఉంది.

చటుక్కున నెత్తుకొని ముద్దు పెట్టుకున్నాడు సంజయ్.



సీరియల్

మోహనరూప

మాదిరెడ్డి సులోచన

అందరూ ముందుకు దూకారు. పెళ్లి వారు అదిరిపోయారు. స్థానబలం లేదు ఏదో కొద్దిసేపు వాదించారు. వివాహం తరువాతయినా, వాయిదాల మీద కట్నం ఇవ్వాలని కోరి, పందిట్లోకి వచ్చారు.

"వీళ్ల నాశనం అయిపోయిరీ! నాకో వంట మనిషి, ఇంటిమనిషి బెడద తప్పుతుందనుకున్నాను" పెళ్లికూతురి ముసలి మేనమామ తిట్టుకున్నారు. విచ్చుకత్తుల పహరా కిస్తున్నట్టు అందరూ చుట్టూ నిలబడి శుభకార్యం పూర్తి చేయించారు. ఆ తరువాత అందరూ వెళ్ళటానికి లేచారు. పెళ్లికూతురు తండ్రివచ్చి చేతులు పట్టుకున్నాడు.

"బాబూ! ఈరోజు మీరు పూనుకోకపోతే మా అమ్మాయిని ఆ ముసలాడికిచ్చి చేసేవారము. మీ ఋణం ఈ జన్మలో తీరేది కాదు. కనీసం భోజనం చెయ్యండి" అని బ్రతిమాలాడు. అందరూ సుష్టుగా భోజనము చేసి, వచ్చేశారు. తలుపులో నిలబడి పెళ్లి కూతురు చూపిన చూపులు, ఈ జన్మలో మరిచిపోలేడు. బయట స్నేహితులతో కబుర్లు చెబుతున్న పెళ్ళికొడుకు చేయిబట్టి లాక్కొచ్చాడు.

"నువ్వూ మగాడివే. ఇంత ఇబ్బంది పడి ఇచ్చిన కట్నం ఉంటుందటయ్యా. కట్నం మిషతో అమ్మాయిని ఏమన్నా అన్నారో మా అసలు స్వరూపాలు చూస్తారు." బెదిరించాడు. "లేదండి, పొరపాటయింది", అన్నాడా యువకుడు సిగ్గుపడి. అందరు బయటకి వచ్చారు.

"ఇంద్రా! ఈ వార్త, వార్తాపత్రికకు ఇస్తే ఏం?"

"ఓయస్!" అన్నారు అందరూ.

"మనము ఒక అమ్మాయికోసం చేశాముగాని పబ్లిసిటీ కోసం కాదుగా..." అన్నాడు ఇంద్రమోహన్.

"యువతరం యెప్పటికప్పుడు కన్ను విప్పుతుందని తెలియాలి, అందుకే ఇద్దాం." అన్నారు అందరూ.

"ఒరేయ్! నాకు తెలుగులో ఫస్ట్ మార్క్స్! నేను డిక్టేట్ చేస్తాను. నువ్వు వ్రాయి." అన్నాడో షావుకారుగారి కొడుకు.

"ఏద్వి..." ఓ పేపర్ సంపాదించాడు ఇంద్ర.

(గత సంచిక తరువాయి)

"ఈనాడు...గ్రామములో ఆగిపోయిన పెళ్లిని రక్షించిన ఉదంతం..."

"పెళ్లిని రక్షించడం ఏమిట్రా!" వ్రాయటం ఆపి అడిగాడు ఇంద్రమోహన్.

"కాదు...కట్నం లేదని ఆగిపోయిన శ్రేష్ట పరిస్థితులలో..."

"శ్రేష్ట ఏమిట్రా! నీ ముఖం క్లిష్ట అను." విశ్వం అన్నాడు.

"ష్ట ఒక్కటే కదరా. మొదటి అక్షరం కాస్త తప్పు"

"నీ ముఖం! నీకు నీ తెలుగుకు ఓ నమస్కారం. నేనే వ్రాసి పంపుతాను." ఇంద్రమోహన్ విసుగ్గా లేచాడు.

"నా పేరు...వ్యాస కర్త...గా .."

"మా కర్మగాలి నువ్వే దొరికావుట్రా; సరే నీ పేరునే పంపుతాను. మొదట అందరికి టీలు పోయించు... ఊఁ..." అందరూ అతన్ని హోటల్‌కు తీసుకువెళ్లారు.

"ఒరే షావుకారు కొడుకూ! ఒట్టి టీ త్రాగటం అవమానకరంరా నీకు, మీ నాన్నకి. టిఫిన్ కూడా చేద్దాం", మరొక స్నేహితుడు అడిగాడు

"మీవి కడుపులా, కాగులురా! అరగంట

జరిగిన కథ 3 స్నేహితులు విశ్వం, ఇంద్రమోహన్, పాషా, స్యామ్‌సన్, చక్రిలు విహారయాత్ర ముగించుకొని హైదరాబాద్ చేరినపుడు ఇంద్రమోహన్ ఐ. డి. పి. ఎల్‌లో ఇంటర్‌వ్యూకి వెళ్ళగా; మిగిలిన స్నేహితులు, అక్క సుగుణ, బావలతో కలిసి ఒక సంబంధం చూస్తాడు విశ్వం. ఆమె శ్రీహరి, రుక్మిణిల ఏకైక కుమార్తె డాక్టర్ రూప. ఆమె ఆహ్వానంమీద ధనికుడైన విశ్వం బీదవాడైన ఇంద్రమోహన్‌తో నర్సింగ్‌హోమ్ చూడటానికి సాగర్ వెళ్తాడు కానుకలన్నా కోరలేదన్న కారణంగా తన చెల్లెలు పూర్ణకు, తనకు కుండమార్పిడి సంబంధం విఫలమవడం, ఉద్యోగ ప్రయత్నంలో మోసగింపబడడంవల్ల ఇంద్రమోహన్ నిరాశా నిస్పృహలకు లోనవుతాడు.

క్రితమే విందు భోజనం చేశారు. మామూలు విందు కాదు. పెళ్లి విందు..." ఒకతను ఆశ్చర్యంగా చూశాడు.

"ఒరేయ్ అర్భకుడా! నోరుముయ్యి."

అందరూ రెండు స్వీట్లు, మిక్చర్, కాఫీ ఆర్డర్ చేశారు.

"అలాగే మిరపకాయ బజ్జీలు ఆర్డర్ చేయనేమిట్రా?"

"ఊఁ..." అన్నాడు షావుకారిగారబ్బాయి.

రెండు మూడు రకాలు ఆర్డర్ చేసి, తిన్నారు. అందరూ లేచారు.

"బెయరర్, బెయరర్, బిల్, దే, దే, పే..." అని తుర్రుమన్నాడు షావుకారుగారి అబ్బాయి.

"ఆఁ ... ఏమిటి?" విశ్వం నోరు వెళ్లబెట్టాడు.

"అర్థం కాలేదా విస్సీ! యెవరి బిల్లు, వారిచ్చుకోవాలట."

"చాలా బావుంది..." అందరూ జేబులు చూచుకున్నారు ఒక్క విశ్వం దగ్గర తప్ప అందరి దగ్గర చిల్లర డబ్బులే ఉన్నాయి. తంటాలుపడి బిల్లిచ్చి బయట పడ్డారు. ఆనాటి ఉత్సాహం ఏమయింది! అడుగడుగునా జీవితం యెందుకింత కృంగదీస్తుంది.

తను కట్నం, కానుకలు వద్దన్నాడు కాబట్టి తనది లోపమా! గుడ్ గాడ్! అనుకున్నాడు.

"ఇంద్రా... ఒరేయ్ ఇంద్రిగా..." విశ్వం రోడ్డుమీద నిల్చొని పిలిచాడు. అన్నీ పోయాయి. తనకు మిగిలిందల్లా, ఒక విశ్వం స్నేహం. అదీ పోగొట్టుకోలేడు. అతడిని చూచి లేచాడు

7

విశ్వం యెన్నో విధాలుగా ధైర్యం చెప్పినా, ఇంద్రమోహన్‌కు భయంగా, సిగ్గుగా కూడా ఉంది. ఒక అనాయకురాలయినటువంటి స్త్రీపైన తను నిఘా వెయ్యాలా! కాదు అని గట్టిగా అనలేదు. ప్రస్తుతం ఇంట్లో వాళ్ళను పస్తులనుండి తప్పించాలి. అందుకే ఉద్యోగం ముఖ్యం!

"విశ్వం! నేనొక్కమాట చెప్పనా!"

"నువ్వు ఏం చెబుతావో నీకళ్ళలో చదవగలనురా. నువ్వు ప్రత్యేకంగా పనికట్టుకుని ఆమె గుణగణాలను పరిశీలించటానికి వెళ్లటం లేదు. వాళ్ళకు

అక్కడ పని పర్యవేక్షణకు ఒక నమ్మకమయిన మనిషి కావాలి...''

''నామాట వినరా! రూపాదేవిని అనుమానించటం...''

''నోరుముయ్యి! అనుమానించానట్రా ఫూల్! అక్కడ ఉంటావు. ఓ కన్నేసి ఉంచమన్నాను.''

''ఆ చక్రిగాడు నీ బుర్రపాడు చేసాడురా.''

''ఏడ్చావ్...'' అంటుండగానే బస్ వచ్చింది. ఇంద్రమోహన్ ఎక్కేడు.

''అన్నయ్యా! నువ్వు ఉత్త మతిమరుపువాడివి. అమ్మ...రాత్రంత కష్టపడి ... విశ్వం అన్నయ్య... భార్య...కోసం చేగోడీలు...'' ఒగరుస్తూ వచ్చాడు చందు. ఓ చిన్నమూత బుట్ట పట్టుకుని.

''అబ్బ! అంతలా పరుగెత్తక పోతేనేం!'' విసుక్కున్నాడు. ఆ బుట్టతీసి బస్సులో సర్దుకున్నాడు.

''ఇంద్రా! నీ చేగోడీల బుట్ట ఇనాగరేషన్ చేద్దామా!'' విశ్వం నవ్వుతూ అడిగాడు.

''రైట్...'' అని కండక్టరు అనటం బస్ కదలటం ఒకేసారి జరిగాయి.

ఇంద్రమోహన్ చెయ్యూపి, వచ్చి తనసీట్లో కూర్చున్నాడు. అంతభారమైన హృదయములో ఓ మరపురాని మధురస్మృతిలా చేగోడీల ఇనాగరేషన్ ఘట్టం మెదిలింది. తను, విశ్వం, చక్రి, సుధీర్ అంతా హాస్టల్లో చేరిన కొత్త. అక్కడ అన్నం తిన్నా అరగంటలో మళ్లీ ఆకలి అయ్యేది. ఏదో చిరుతిండ్లు కొనుక్కుని తినేవారు. నెలాఖరు, బఠానీలు కొందామన్నా ఒక్క చిల్లిపెంకు లేదు. ఆకలితో నక, నకలాడుతూ గది చేరారు. సుధీర్ ఊరునుండి, ఊరగాయలు, నెయ్యి, చేగోడీలు వచ్చాయి. వాడింకా గదికి రాలేదు. ''ఒరేయ్! ఈ చేగోడీల వాసన జీర్ణశక్తిని పెంచుతుంది కదరా!'' అడిగాడు విశ్వం


''నువ్వు డాక్టరు వయితే జీర్ణశక్తి పెరగడానికి చేగోడీలు చేసుకోండి, అనేవాడివి నోరుముయ్యి.'' ఇంద్ర అరిచాడు. ''వాడు వచ్చేటప్పటికి మనము ఉంటామో ఉండమో ఇనాగరేట్ చేద్దామా! నల్గురం ఉన్నప్పుడు సందడిగా ఉంటుంది.'' విశ్వం చేగోడీల పొట్లం విప్పాడు. అందరూ చప్పట్లు కొట్టారు. తలా నాల్గు ఒక్క ఊపులో, కసి ఉన్నట్టు, కర, కర నమిలి మింగేశారు. పొట్లంలో ఆఖరి చేగోడి అయిపోతుండగా వచ్చాడు సుధీర్.

''ఒరేయ్! అన్యాయంరా అక్రమంరా. నా చేగోడీలు...'' ''ఒరేయ్! నువ్వెంత సంకుచితుడివిరా. ఇంకా నా, నీ అనే భ్రమలో ఉన్నావా? అంతా ఒక్కటే మనమంతాఒక్కటే.'' చక్రం పాడేసాడు.

సుధీర్ ఏడ్పు ముఖం పెట్టాడు. యెవర్నో మింగేయాలన్నంత కసి ఉన్నా, ఏం చేయలేక పోయాడు.

''ఇనాగరేషన్ చేసిన మొనగాళ్ళు, ఆ ఏడ్పు గొంతుకలతో ఓట్ ఆఫ్ థాంక్స్ ఏడ్వకూడదూ!''

''చేగోడీల ఇనాగరేషన్‌కు ముఖ్య కారకుడయిన మా మిత్రుడు, దాత అయిన సుధీర్‌కు మా హృదయపూర్వక ధన్యవాదాలు అర్పిస్తూ, చేగోడీల తాలూకు నూనె గొంతును



ఇర్రిటేట్ చేస్తుంది కాబట్టి, ఆ గొంతులో కాసిన్ని కాఫీనీళ్లు పోయించి పుణ్యం కట్టుకోవాలని ప్రార్థిస్తున్నాను. నిమిషం చేగోడీలు కర, కర నమిలేసిన నా మిత్రులకు హార్దిక ధన్యవాదాలు...'' ఇంద్రమోహన్ చేతిని మైక్‌లా చేసి స్టైలుగా చెప్పాడు

''నోరుముయ్యి, మీ అందరికి నా ఉసురు కొట్టి, రాత్రి సాంబార్లో ఏ బొద్దెంకో రావాలి. అన్నంలో...'' ఇంకా ఏదో అనబోయాడు సుధీర్. అతని నోరు మూశాడు ఇంద్రమోహన్.

''ఓట్ ఆఫ్ థాంక్స్ చెప్పాక, అవాకులు, చెవాకులు వాగుతావుట్రా!'' అన్నాడు. సుధీర్ దులపరించుకున్నాడు.

''ఇదే నా శాపం! మీ అందరికి తలో అరడజను ఆడపిల్లలు పుట్టనీ...''

ఆ రోజు నవ్వారు. ఈరోజు ఆడపిల్ల జీవితం అంటే విపరీతమైన జాలి కల్గింది. విశ్వం ఇంత సంకుచితుడని అనుకోలేదు. తను పరిస్థితులకు బానిసయ్యాడు.

''ఊఁ... కాస్త కాళ్లు ముడుచుకో...'' ప్రక్కనున్నాయన అనటంతో సిగ్గుపడి కాలేజి రోజులు వదిలి వాస్తవంలోకి వచ్చేశాడు.

రెండు గంటలకు నాగార్జునసాగర్‌లో బస్సు దిగాడు. ఎండ పెట, పెటలాడింది. మార్చిలోనే ఇంత వేడిగా ఉంటే ఇంకా ముందు మూడు నెలలు యెలా ఉంటుందో, తన సామాను, చేగోడీల బుట్ట ఒకచోట పెట్టుకొని ఆలోచనలో పడ్డాడు. ఇంత సామానుతో తను నడిచి పోగలడా! నాగార్జునసాగర్‌లో ఆటోలు గాని, రిక్షాలు గాని దొరకవు. తనకు తెలిసినవారెవరి దగ్గర కారున్నట్టు గుర్తులేదు. ''హల్లో!'' అతి మృదువైన కంఠము వినిపించింది. వెనక్కు తిరిగాడు. అలసటవల్ల వడలిపోయిన ముఖంతో, అందంగా నవ్వుతూ నిల్చుంది రూపాదేవి.

''నమస్తే...నమస్తే...'' అన్నాడు కంగారుగా

''మీ స్నేహితుని ఉత్తరం మార్నింగ్ పోస్ట్‌లో వచ్చింది. ఉత్తరం చూస్తూనే, మీరిబ్బంది పడతారని వచ్చేశాను.''

''థాంక్స్! మెనీ, మెనీ థాంక్స్.''

''మీరు జంట పదాలు వాడాలా!''

''నోనో. సారీ. సారీ...''

ఈసారి రూపాదేవి, ఫక్కున నవ్వింది.

''అంతకంగారెందుకండీ సమయానికి మీరు రావటం నాకెంత తేలికగా ఉందో తెలుసా! నాన్నగారికి ఫారిన్ వెళ్ళే ఛాన్స్ రావటంతో 'అప్‌సెట్' అయ్యాను.'' అన్నది. ఆమె వినయానికి అతను నోటమాట రానట్లుండిపోయాడు. ఆమె చక, చక సామాన్లు డిక్కీలో చేర్చింది.

''అయామ్ సారీ!'' కంగారుగా పరుగెత్తాడు సామానుకోసం. అప్పటికే అది డిక్కీ చేరిందాయె.

''పరవాలేదు, రండి.'' ముందటి సీటు చూపింది. క్షణం తటపటాయించి ఎక్కాడు. ఆమె కారు ఎక్కింది. స్టార్ట్ చేసింది

''ఇక్కడ పని పర్యవేక్షణకు యెవరు వస్తారో తెలియక నేనేమి ఏర్పాట్లు చేయలేదు. మీకు మా క్వార్టరులో గది కావాలా? లేక వేరే ఇల్లు చూడమంటారా?''

''మీ... ఇష్టం ... ఇ'' మరోసారి అనబోయి ఆగిపోయాడు.

''భోజనం సంగతి యెలా? మా వంటావిడ బాగానే వండుతుంది. క్యారియర్ పంపమంటారా'' మీ పర్యవేక్షణలో వంట చేయించుకుంటారా?''

''మీ ఇష్టం—''

''నాన్నగారు తిరిగి వచ్చేవరకు కాస్త మీకు అదనం పని వుంటుంది. ఏమనుకోరుగా.''

''అనుకోను'' ఎదురుగా రోడ్డుమీదకు చూస్తూ జవాబిచ్చాడు.

''ఏం పని అని అడగరేం?''

''మీరే చెబుతారుగా!''

''అప్పుడప్పుడు మాచర్ల వెళ్ళి, మా తాతయ్య వ్యవసాయం యెలా జరుగుతుందో, పట్నంనుండి యెరువులు ఏమయినా కావాలేమో కనుక్కోవాలి.''

''ష్యూర్!''

''నర్సింగ్ హోమ్ నిర్మాణ విషయము కూడా పూర్తిగా మీదే బాధ్యత. నాకు డబ్బిచ్చేందుకే సమయం ఉంటుంది.''

''మంచిది.''

''సాయంత్రం నాన్నగారు అన్నీ అర్థం చేస్తారు.''

''థాంక్స్.''

కారు టర్న్ తీసుకోవటంతో అజాగ్రత్తగా ఉన్న అతను తూలి రూపాదేవి భుజం మీద పడ్డాడు. రెప్పపాటులో ప్రమాదం తప్పింది ఇద్దరూ సర్దుకు కూర్చున్నారు.

''సారీ!'' అన్నాడు ఎర్రబడిన ముఖం ఆమెకు కనిపించకుండా దాచుకుని.

''మీరు ఏమాలోచిస్తున్నారు?'' అన్నది తనూ రోడ్డువంకే చూస్తూ. అతను కంగారు పడ్డాడు.

''అబ్బే...ఏం లేదు.''

''నాకు తెలుసు చక్కగా చదువుకుని, ఫస్ట్ క్లాసులో పాసయి, ఈ గుమస్తా ఉద్యోగం చెయ్యాల్సి వస్తుందే అని బాధపడుతున్నారు అవునా!''

''కాదండీ, మీరు హండ్రెడ్ పర్సెంట్ రాంగ్.'' అన్నాడు.

''అమ్మయ్య ఇప్పటికయినా పూర్తి వాక్యం మాట్లాడారు. మీ స్నేహితులేమో, మావాడు రేడియోలాంటివాడు. అని వ్రాశారు. రేడియో అయినా స్విచ్చి నొక్కితే ఆగుతుంది కాని మావాడు గొంతునొక్కినా ఆగడు...''


''ఆ రాతలు నమ్మి మీరు రేడియో అమ్మి పారేద్దాం అనుకున్నారా ఏం కర్మ.'' ఈసారి నవ్వాడు.

''నన్ను చూస్తే భయమా! ఈ ఉద్యోగం ఇష్టంలేక సంకోచమా? అని భయం కల్గుతుంది.''

''అదేం లేదు. నా సమస్యలు నాకున్నాయి.'' అన్నాడు నెమ్మదిగా నీ శీలం, గుణం పరిశీలించటానికి, మేనేజ్‌మెంటు మిషతో స్నేహితుడు పంపాడని యెలా చెబుతాడు?

''ఓ...ఐసీ! జరిగిందంతా విశ్వం రాశారు ఇంద్రమోహన్‌గారూ! మన పొరపాటు లేనప్పుడు మనము బాధపడకూడదనీ నా సిద్ధాంతం. మీ ఆశయము అర్థం చేసుకోలేనివారు దురదృష్టవంతులు. అలాంటి అమ్మాయిలు దొరక్కపోరు...''

ఇంద్రమోహన్‌కు సిగ్గు, బాధ, రెండు కలిగాయి. తన స్వంత విషయాలు కాబోయే భార్యకు వ్రాయమన్నదెవరు! ''మీకు మీ చెల్లి వివాహం గురించి ఏదయినా ఆలోచన ఉంటే ఈసారి మాచర్ల వెళ్లినప్పుడు మా తాతగారి చెవిలో వెయ్యండి. ఆయన దగ్గర మతాలవారిగా, కులాలవారిగా అమ్మాయిల అబ్బాయిల లిస్ట్ ఉంటుంది. నూరు అబద్ధాలు ఆడి ఓ పెళ్లి చేయాలని నమ్మే వారిలో ఆయన మొదటివారు.



ఆ సిద్ధాంతాన్ని నూటికి నూరు పాళ్ళ సమ్మేవాస.'' అన్నది.

''అలాగా...'' ఆసక్తిగా విన్నాడు


''మా తాతయ్య, నాన్న ఎప్పుడయినా, దేనికయినా దెబ్బలాడుకున్నారంటే ఒక్క విషయం లోనే, పెళ్లిళ్ల మధ్యవర్తిత్వం మానెయ్యమని నాన్న అంటారు. 'అబ్బే ప్రత్యేకంగా మాట్రిమోనియల్ కన్‌సల్టింగ్ కోసం ఓ ఆఫీసు తీద్దామను కుంటున్నాను.' అంటారు తాతయ్య.''

''పరోపకారం...''

''చేతిదే వదులుతుంది. తేడా వచ్చిందంటే తిట్లు కూడ తింటారు. అయినా ఆయన పిచ్చి ఆయనకానందం.''

''ఇచ్చి పుచ్చుకునే కేసులయితే యెవరయినా డీల్ చేస్తారు. మేం పెళ్లి చేసి పంపడమే గొప్ప అనుకోండి.''

''ఆ విషయములో మీరు నిశ్చింతగా ఉండండి. మా తాతయ్య కత్తికి రెండు వైపులా పదునే మీలాంటి కేసు తగిలిందనుకోండి. ఆఁ మనకు కల్గి మనము సంపాదించుకోవాలిగాని యెవరయినా పెడితే ఉంటుందా? అంటాడు. ఇక బాగా ఇవ్వగల్గిన వాళ్ళున్నారనుకోండి.



ఏందయ్యా! ఉన్నప్పుడు ఇచ్చుకోవటానికేం? మనకు పేరు ప్రతిష్టలు ఆడపిల్లలవల్లేనురి.' అని ఊదరగొడతారు.''

''తాతయ్యను చూడవల్సిందే...'' ఇల్లు రావటంతో కారు ఆగింది. ఇద్దరూ దిగుతుండగా శ్రీ హరి ఎదురు వచ్చాడు. చిరునవ్వుతో పలుకరించాడు.

8

తలక్రింద రెండు చేతులు పెట్టుకుని నిశ్చింతగా పడుకున్నాడు ఇంద్రమోహన్. అప్పుడే లక్కడికి వచ్చి నెల రోజులు దాటింది. రోజులు విమాన వేగంతో వెళ్లిపోయాయి. మొదటి వారమంతా శ్రీహరి గారు పనులు పురమాయించి, కొట్ల వివరాలు, బేరాలు చెయ్యటం, కూలీలను అదమాయించటం నేర్పారు.

ఆయన హైద్రాబాద్‌కు వెళ్లి, అటునుండే భార్యను తీసుకుని అమెరికా వెళ్లిపోయాడు. విశ్వం ఏర్‌పోర్ట్‌కు వెళ్లాడట. రూపలేని నాల్గు రోజులు డాక్టర్ అవతారమెత్తవలసి వచ్చింది. అందరికి ఎండ దెబ్బకో ఏమో జ్వరాలు, వాంతులు అయ్యాయి. కాస్త ఫీజు ఇచ్చుకోగల వారిని వేరే డాక్టరు దగ్గరకు పంపినా, కూలీలకు, చుట్టు ప్రక్క పేదలకు మాత్ర ఇచ్చాడు. రెండు రోజులు హోటల్లో భోజనం చేశాడు. ఆ తరువాత రూపాదేవి ఇంటినుండే క్యారియర్ ఏర్పాటయింది. తల్లికి రెండువందల రూపాయలు మనియార్డరు చేస్తూ ఓ వంద సలహాలు వ్రాశాడు. మరో వంద రూపాయలు చెల్లి పెళ్లికోసం దాస్తున్నానని వ్రాశాడు. ఆమె చాలా సంతోషించినట్టు చందు వ్రాశాడు.

అతను చేయి చాచి కాస్త దూరంలో ఉన్న డైరీ అందుకున్నాడు. అది ఖాళీగా ఉంది. తెల్లవారితే విశ్వం వస్తాడు. అతనికా డైరీలో ఏం కనిపించదు.

''ఒరేయ్ బడుద్దాయి! నీకు మతిమరుపు లేకుండా ఈ డైరీ ఇస్తున్నాను యెప్పటికప్పుడు ఆమె చర్యలు ఈ డైరీలో వ్రాయి.'' అని చెప్పాడు.

ఏం వ్రాయాలి?

రూప ఒట్టి రూప కాదు, అపురూప. విశ్వం అదృష్టవంతుడు. ఆమెలాంటి శ్రమజీవి, శ్రద్ధాసక్తులు గల స్త్రీ అరుదుగా కనిపిస్తారు. యెవరికీ తన మాటలవల్ల నష్టం కలుగరాదన్నట్టు సౌమ్యంగా, చిరునవ్వుతో పలుకరిస్తుంది -- యెంత ఓర్మికో పని చేస్తుందో!

డైరీ దూరానికి గిరాటు వేశాడు.

''రానీ! వెధవకు బుద్ధి చెబుతాను.'' అనుకున్నాడు. అతనికి విశ్వాన్ని యెప్పుడెప్పుడు చూద్దామా అని ఉంది.

మర్నాడు సాయంత్రం కారొచ్చి ఇంద్రమోహన్ గది ముందు ఆగింది. కంగారుగా షర్ట్ వేసుకుని బయటకు వచ్చాడు. కారు దిగిన రూప పక, పకా నవ్వేసింది.

''ఏమయిందండీ?'' అన్నాడు మరింత కంగారుగా.

''మీ షర్ట్ చూసుకోండి...'' అన్నది.

తిరగేసి తొడుక్కున్నాడు. మళ్లీ కంగారుగా లోపలికి వెళ్లి చొక్కాను సరిగ్గా తొడుక్కుని వచ్చాడు.

''ఈ గదిలోనేనా మీరుంటున్నది?''

''అదేమిటండీ అలా అడుగుతున్నారు? ఇంతకు క్రితం వచ్చారా? నేను... టీ త్రాగి వద్దామని వెళ్లాను...''

''మీ స్నేహితుడు వస్తున్నారు. విషయమేమిటో ఆయనముందే తేలుస్తాను పదండి. పదువు, సంస్కారం, శుభ్రత తెలిసిన మనుష్యులుండే గదేనా!''

''చంపేశారు! నేను ఇంకా ఏమిటో అనుకున్నాను. మీరు బస్ స్టాండ్‌కు పదండి. నిమిషంలో వస్తాను.'' అన్నాడు హుషారుగా.

''నా కారులో ఎక్కరాదని శపథం చేశారా ఏం?''

''అబ్బే...అలాంటి దేం లేదండీ...'' వెళ్లి చెప్పులేసుకుని, గదికి తాళం పెట్టి వచ్చాడు. ఆమె ముందు సీటు చూపేలోపలే తలుపు తీసి వెనుక సీట్లో కూర్చున్నాడు.

కారు బస్ స్టాండులో ఆగింది. అప్పటికే బస్ వచ్చింది. విశ్వం చుట్టూ చూస్తున్నాడు.

''హల్లో!'' రూప వెళ్లిపలుకరించింది. విశ్వం చేతిలోని బ్యాగు అందుకున్నాడు ఇంద్రమోహన్.

''ఇంద్రా!...'' చాలా రోజులకు చూచినట్టు అనిపిస్తుందిరా, అన్నట్టున్నాయి చూపులు.

''విస్సీ...సారీ విశ్వం...'' అన్నాడు భుజం మీద చేయివేస్తూ. రూపాదేవి మరోసారి నవ్వింది.

''విశ్వం గారూ! మీరు వ్రాసినవన్నీ అబద్ధం చేయాలని కంకణం కట్టుకున్నారులా ఉంది మీ ఫ్రెండు. రేడియో అయినా స్విచ్చి నొక్కితే ఆగుతుంది, ఇతను ఆగడన్నారు. అలాంటిది ఒక్కమాట మాట్లాడితే ముత్యాలు రాలిపోతాయి అన్నట్టు మాట్లాడుతారు. దానికి కూడా సారీలు క్షమార్పణలు చేరుస్తాడు...''

''ఏరా నిజమేనా!'' కార్లో కూర్చున్నారు అందరూ.

''నిజమేనా అని తిన్నగా అడుగుతున్నావా! బకాసురిడికి అన్న అని వ్రాశారా! ఓ పూట ఉపవాసమయినా ఉంటాడు కాని, ఇది అని చెప్పడండీ...''

''మా వాడికి బాగుపడే రోజులు వచ్చాయన్నమాట. అన్నట్టు మరిచిపోయావ్రా ఇంద్రా మీ పొలం సంవత్సరానికింత అని కౌలు కిచ్చారు. అప్పుల వాళ్ళ ఒత్తిడి ఎక్కువయిందని ఎద్దుల, ఆవులు అమ్మి కొంత తీర్చారు...''

ఇంద్రమోహన్ తల వాలిపోయింది. రూపాదేవి విశ్వం కాబోయే భార్యే కావచ్చు. తనకు పరాయిదేగా. ఆమె ముందు తను లేని తనము ఎత్తి చూపడం కన్నా, ఏ మొండి బాకో గుండెల్లో దిగవేయటం నయమేమో.

రూపాదేవి అతని అవస్త గ్రహించింది. విశ్వం చెబుతూనే ఉన్నాడు. అమె అడ్డు పడింది.

''ఏవయినా వేరే విషయాలు చెప్పండి. మీరిద్దరున్నప్పుడా విషయాలు మాట్లాడుకుందురుగాని.'' మధ్యలో త్రుంచేసిందామె. కృతజ్ఞతా పూర్వకంగా చూచాడామెవంక.

''ఆదుర్దాలో ఏదో చెప్పాను.'' అన్నాడు. అతనికి చాలా తృప్తిగా ఉంది. ఇంద్రమోహన్ తన పరిధి తెలుసుకుని ప్రవర్తిస్తున్నందుకు. రాగానే 'మీ స్నేహితుడు ఇలా, అలా' అని నేరాలు ఎక్కడ వినిపిస్తాయో అనుకున్నాడు. కారు ఇంటి ముందు ఆగింది. ముగ్గురూ లోపలికి వెళ్లారు. ఇంద్రమోహన్ లోపలికి వెళ్లి వంటామెను అడిగాడు.

''మీ కాబోయే అల్లుడుగారు వచ్చారు. ఏవయినా తీసుకు రావల్సినవి ఉన్నాయా?''

''పాయసం చేశానయ్యా, యాలకులు లేవు...''

''అయితే తీసుకువస్తాను.'' వెనుతిరిగాడు.

''ఆఁ... రేపు గారెలు చెయ్యమంటుందో ఏమో అమ్మ. మినపపప్పు లేదు, అన్నీ ఉన్నాయి... ఆఁ మరిచేపోయాను బాబూ! అగ్గిపెట్టెలు లేవు...ఆగండి టీ పొడి లేనట్టుంది... ఆ ఆ చెప్తానే ఓ నెస్ పట్టండి...నెయ్యి రవ్వంతే ఉంది. ఓ కిలో నెయ్యి పట్టండి. ఆఁ ఇంకేం కావాలి, అన్నీ ఉంటాయి ఇంట్లో...అవునూ పోపులోకి మిరపకాయలు నిండుకున్నాయి. యెందుకయినా మంచిది ఉప్పు, ఓ రెండు కిలోల ఉల్లిపాయలు, ఆఁ...పళ్లు...'' తిరిగి చూచింది ఇంద్రమోహన్ లేడు అక్కడ.

''అయ్యో అన్నీ తీసుకు వస్తానన్నాడే...''

''అమ్మా! అన్నపూర్ణగారూ! ఇప్పుడు చెప్పండి,'' కాగితం పెన్ను తెచ్చుకొని కూర్చున్నాడు.

ఆమె తీరికగా అన్నీ వ్రాయించింది.

''కాఫీ, టీ ఏది కావాలో అడుగు మీ అల్లుడి గార్ని''. అని సంచీ తీసుకుని వెళ్లిపోయాడు అతను వచ్చేసరికి హాల్లో మరో క్రొత్త యువకుడు కూర్చుని కబుర్లు చెబుతున్నాడు.

''రారా ఇంద్రా! కాసేపు కార్డ్స్ ఆడదాం''.

''మీరు ఆడండిరా. నాకు కాస్త పని ఉంది. మా ఆర్కిటెక్ట్ మహాశయుడిని, కాపేసి పట్టుకోవాలి.'' సామాన్లిచ్చి బయలుదేరాడు.

''ఇంద్రమోహన్‌గారూ! ఇతను మన దగ్గర కొన్నాళ్లు పని చేయటానికి వచ్చాడు, పేరు శోభన్...''

''ఒట్టి శోభన్‌యేనా! నేనింకా హీరో శోభన్‌బాబు అంటారేమో అనుకున్నాను.'' నవ్వేసి వెళ్లిపోయాడు ఇంద్రమోహన్. అతను వచ్చి, చీకటి పడుతుందని మరిచిపోయి, బ్రిడ్జిమీద నిలబడ్డాడు. తనలోని ఆశా, నిరాశల్లాగే నీళ్లలో ప్రతిబింబిస్తున్నాయి నక్షత్రాలు. నీటికి అవతలి గట్టు సుదూరంలో కనిపించింది. తన కష్టాలు తీరేది యెలా?

వాస్తవమే చెప్పాడేమో విశ్వం, అయినా తనకు అంత చేదుగా, అవమానంగా అనిపించింది యెందుచేత? రూపాదేవిముందు చెప్పాడనా! ఛీ! తను సంకుచితుడు. తనకు అన్ని వేళలా చేదోడు, వాదోడుగా విశ్వం మాటలు అవమానంగా భావిస్తు

సినిమా విశేషాలు

ఆసియా చలన చిత్రోత్సవం

ఇరవై నాలుగవ ఆసియా చలన చిత్ర పుత్సవం "సిడ్నీ" లో జరుగుతుంది. అక్టోబరు ఒకటి నుంచి...నవంబరు ఆరు వరకు ఈ చిత్రోత్సవం జరుగుతుంది.

ఈ పుత్సవంలో ఇండియా, సింగపూర్, హాంకాంగ్, ఇండోనీషియా, జపాన్, మలయా, థాయ్‌లాండ్, శ్రీలంక, బంగ్లాదేశ్, వంటి అనేక దేశాలు పాల్గొంటాయి.

ఇండోనీషియాకు వెళ్లనున్న తెలుగు నటి

ఒక తమిళ చిత్రం ("ప్రియ") షూటింగు "ఇండోనీషియాలో, సింగపూర్...మలయా" దేశాలలో జరుగుతుంది. ఆ చిత్రంలో కథానాయిక పాత్రను తెలుగు నటి శ్రీదేవి పోషిస్తున్నది.

వచ్చే నెల 19 న, శ్రీదేవి, కథానాయకుడు రజనీకాంత్ ఇండోనీషియాకు బయల్దేరగలరని తెలిసింది.

శ్రీదేవికి "పదహారేళ్ల వయస్సు" తమిళ చిత్రం అనూహ్య విజయాన్ని సాధించి ... క్షణం కూడా తీరికలేని షూటింగు నటిగా చేసింది.

ప్రస్తుతం నిర్మాణంలో వున్న అరవై తమిళ చిత్రాలలో శ్రీదేవిది అర్ధశతమని చెప్పొచ్చు

కొత్త నాయికను దీవించిన ప్రముఖ దర్శకుడు

తారక ప్రభు ఫిలింస్ నిర్మిస్తున్న "శివరంజని" స్కోప్ వర్ణ చిత్రంలో కథకు నాయికగా, సుభాషిణి (జయసుధ చెల్లెలు) నటిస్తున్న నిజం పాఠకులకు తెలుసు.

"పెద్దాపురం ... కాకినాడ...యానాం... రఘుదేవపల్లి ... సామర్లకోట" మున్నగుచోట్ల జరిగిన తొలి షెడ్యూలులో "శివరంజని" చిత్రం దాదాపు పూర్తయినట్లు, దర్శక...కథకుడు శ్రీ దాసరి తెలిపారు.

కొత్త నాయిక సుభాషిణి ఎలా వుంది అని శ్రీ దాసరిని ప్రశ్నించాను. 'చాలా మంచి నటి అవుతుంది. చెప్పిన దాన్ని... ఒక్క నిమిషంలో అర్థం చేసుకుని...నటించే ప్రజ్ఞ వుంది. పాటల్లో ఏ మాత్రం జంకు లేకుండా రిథం సెన్సుతో అభినయిస్తుంది", అన్నారు ప్రజా దర్శకుడు.

"శివరంజని" చిత్రీకరణ దిగ్విజయంగా జరగడానికి తోడ్పడిన గ్రామ పెద్దలకు, గ్రామవాసులకు శ్రీ దాసరి పత్రికా ముఖంగా కృతజ్ఞతలు తెలిపారు.

దాసరికి హిందీ మార్కెట్

తెలుగు చిత్ర రంగంలో ఎక్కువ చిత్రాలను చేస్తున్న శ్రీ దాసరిని...హిందీ నిర్మాతలు వారి రంగానికి "రమ్మని" పదే పదే ఆహ్వానిస్తున్నారు.

శ్రీ నాగిరెడ్డి నిర్మిస్తున్న "స్వర్గ్...నరక్" చిత్రీకరణ విధానాన్ని, కథానాయకుడు శ్రీ జితేంద్ర మెచ్చి...తన సొంత చిత్రానికి "చిత్ర దర్శకుడు" శ్రీ దాసరిని ఒప్పించుకున్నారు.

విజయాధినేత శ్రీ నాగిరెడ్డి నిర్మించ బోయే "గుండమ్మ కథ" హిందీ చిత్రానికి శ్రీ దాసరి దర్శకుడు.

ఈమధ్య ఒక బాక్సాఫీస్ హిందీ చిత్ర నిర్మాత శ్రీ దాసరిని సమీపించి "మీరెప్పుడు కాల్‌షీట్లు యిస్తే" అప్పుడే ప్రారంభిస్తాను. నెలకు అయిదు రోజులిస్తే చాలు...మీరెంత పారితోషికం అడిగినా యిస్తాను", అన్నారు.

"మనీ ఇజ్ నాట్ ది క్రెయిటేరియన్... వచ్చే సంవత్సరం జూన్ తరువాత గానీ, చెయ్యలేను", అని రిప్లై యిచ్చారు, దాసరి.



'రాజపుత్ర రహస్యం'లో ఎన్.టి.ఆర్., జయప్రద

న్నాడు. నెల రోజులు పని చేయగానే రూపాదేవి తనకు ఎక్కువా ! కాదు, కాదు... ఏదో కలవరం, యెందుకో తెలియదు. అలాగే కూర్చున్నాడు.

తండ్రి మొదటినుండి చిత్రమయిన మనిషి. రూపాయి వస్తే రెండు రూపాయలు ఖర్చు చేస్తాడు. జీవితాన్ని అతి తేలికగా తీసుకుంటాడు. అరువిస్తే చార్‌మినార్, తాజ్‌మహల్ కూడా కొంటాడు.

అతన్ని మార్చటం తన తరం కాదు. అలాగే ఆలోచిస్తూ కూర్చున్నాడు. కాల గమనము తెలియ లేదు. చల్లగాలి వీస్తుంటే మెల్లగా లేచి గదికి వచ్చాడు. క్యారియర్ ఉంది. వాచ్‌మెన్ కూర్చున్నాడు.

"యెంత ఆలస్యంగా వచ్చినా అయ్యగారు అక్కడికి రమ్మన్నారు." అని చెప్పాడు.

"తల నొప్పిగా ఉంది. రేపు ఉదయం వస్తానని చెప్పు" అన్నాడు. భోజనము కూడా చేయాలనిపించలేదు. లైటు వేసి గది చూశాడు దుమ్ము, ధూళితో అసహ్యంగా ఉంది. రూపాదేవి అన్న మాటలు గుర్తుకు వచ్చాయి. వెంటనే పక్క మాత్రం దులుపుకుని పడుకున్నాడు. లైటు తీసివేశాడు. బయట చీకటి, హృదయంలో చీకటి ! అంతటా చీకటి! తలుపు వేసుకోవటం కూడా మరిచిపోయాడు.

"ఓ గంట గడిచింది. విశ్వం వచ్చాడు.

మోహన రూప

"తలుపులు తీసి పడుకుంటార్రా ?" లైటు వేశాడు స్విచ్చి వెతికి.

"నా దగ్గరేముందని భయపడాలి" లేచి కూర్చున్నాడు.

"ఏమీ అనుకోకురా. అందరి ముందూ మీ కుటుంబ ఆర్థిక పరిస్థితి యెత్తాల్సింది కాదు". నొచ్చుకుంటూ. ఆ క్రిందే కూర్చున్నాడు.

"పరవాలేదు.మరి నాన్న ఏం చేస్తున్నారు?"

"ఊళ్లో కూర్చుని వచ్చే, పోయేవారికి కాఫీలు, టిఫిన్లు ఇప్పిస్తున్నాడు."

"కుటుంబాన్ని తరలించటానికి ది పర్మనెంటు ఉద్యోగం కాదు.ఒకసారి హైద్రాబాద్ వెడితే మిస్ గంగను కలువురా."

"నువ్వు పూలయింది చాలక నేను కావాలా ! శ్రీహరిగారు వచ్చాక అడుగు ఏదయినా వేయించ గలరు"

"తప్పేదేముంది ! ఇంత రాత్రి వచ్చావేం?"

"వెడతానన్నాను. రూపాదేవి 'మంచిది' అన్నది. ఆమెకు, ఆమె స్నేహితుడికి అడ్డంకు ఎందుకని ."

"విశ్వం..." ఆశ్చర్యంగా చూచాడు.

"అవున్రా ! చక్రిగాడు కొన్నిసార్లు సరిగ్గా అంచనా వేస్తాడు. డాక్టరుగార్కి తను ఏం చేసినా, యెలా తిరిగినా చూసి ఊర్కుని, భర్తగా ఉండే మగాడు కావాలి..."

"విశ్వం ! నోరు మూస్తావా నన్ను ముయ్యమంటావా !"

"అప్పుడే యజమానురాలి పట్ల అంత విధేయతా ! ఏది ఆ డైరీ" తల దగ్గరుంటే అందుకున్నాడు.

"ఏమిట్రా ఇది ! ఇందుకేనా డైరీ ఇచ్చింది."

"రోజూ జరిగే రొటీన్ ఏం రాయను రా ! ఏదయినా ప్రత్యేకంగా జరిగితే వ్రాయాలిగాని..."

"ఇంద్రా ! మరే విషయంలోనయినా స్నేహితుడుగా ప్రవర్తించు. కాని ఇది నా జీవితానికి సంబంధించినది. ఈ వివాహం నిశ్చయమయినది మొదలు ఒక్కరోజు కంటి నిండా నిదురపోలేదు..."

"ఆకలి బాధ, అజీర్తి బాధ నిద్ర పట్టనియ్యవు."

"నువ్వు ఏమయినా అనుకో. మనసులో ఏ మలినము లేనిది, నేను వస్తానంటే వద్దన లేదేం ?"

ఇంద్రమోహన్‌కు నిజంగా తలపోటు ప్రారంభం అయింది.

"విస్సీ ! చాలా రాత్రి అయిందిరా ఇప్పుడు పడుకో. రేపు ఉదయం మాట్లాడుకుందాం." ఇంద్రమోహన్ అటు తిరిగి విశ్వానికి స్థలం ఇచ్చి కళ్లు మూసుకున్నాడు.

[ఇంకా వుంది]


అద్భుతమైన
ఫ్రెంచ్
పరిమళంతో
Lakmé
లక్మే
లేవెండర్ టాల్క్
అసలైన ఫ్రెంచ్ లేవెండర్ పరిమళం. అలా ఎంతో కాలం అలాగే నిలిచే పరిమళం గల లక్మే లేవెండర్ టాల్క్.
లక్మే—అందాన్ని తీర్చిదిద్దేది


తాజాగా..
అందంగా..
లోపరహితంగా రూపొందిస్తుంది
లక్మే
వ్యానిషింగ్ క్రీమ్
ఎంతో హాయిగా, మరెంతో సహజంగా...మేకప్ కోసం ఆదర్శప్రాయమైన బేస్... లక్మే వ్యానిషింగ్ క్రీమ్.
Lakmé
VANISHING CREAM
లక్మే—
చర్మసౌందర్యానికి ఏం కావాలో తెలిసినవారలు

విజయవాడలో విక్టరీ చిత్రీకరణ కొత్త తరహా సాంఘికం

శాంతిశ్రీ పిక్చర్స్ అనెడి నూతన చిత్ర నిర్మాణ సంస్థ ఓ కొత్త తరహా సంచలనాత్మక చిత్రాన్ని విక్టరీ మధుసూదనరావు దర్శకత్వంలో ప్రారంభిస్తున్నది.

విజయవాడలో ఒక నెలలో షూటింగు పూర్తి చేసే విధంగా, కార్యక్రమాన్ని రూపొందించినట్టు, చిత్ర సమర్పణుడు శ్రీ అట్లూరి హనుమంతరావు తెలిపారు.

ప్రధాన పాత్రకు ఓ కొత్త నటి ఎంపిక అయినట్టు, తతిమ్మా పాత్రలను శ్రీధర్, నారాయణరావు, నిర్మల పోషిస్తున్నట్టు, దర్శకుడు శ్రీ విక్టరీ చెప్పారు.

ఈ వర్ణ చిత్రానికి ఎస్. వెంకటరత్నం ఛాయాగ్రహణాన్ని, సత్యం సంగీతాన్ని సమకూరుస్తున్నారు. లక్ష్మి ఫిలింస్ విడుదల.

ఎన్టీ ఆర్...జయసుధ నటిస్తున్న "దస్‌నంబర్" తెలుగు చిత్రం

దేవీ ఫిలిం ప్రొడక్షన్స్ ''దస్ నంబరీ'' హిందీ చిత్రాన్ని, అవసరమైన కొద్ది మార్పులతో తెలుగులో నిర్మిస్తున్నది.

శ్రీ రాఘవేంద్రరావు చిత్రీకరణలో జులై 21 నుంచి ప్రారంభం గానున్న యీ వర్ణ చిత్రానికి డి.వి. నరసరాజు రచన్ను, మహాదేవన్ సంగీతాన్ని, విన్సెంట్ ఛాయగ్రహణాన్ని నిర్వహిస్తున్నారు.

'రాధాకృష్ణ'లో జయప్రద



మనోజ్‌కుమార్ పాత్రలో శ్రీ ఎన్టీ ఆర్, హేమమాలిని పాత్రలో జయసుధ నటిస్తున్నారు.

శ్రీ దేవీ వరప్రసాద్ నిర్మిస్తున్న యీ చిత్రంలో జగ్గయ్య, సత్యనారాయణ, ప్రభాకర రెడ్డి, మాడా ముఖ్య పాత్రధారులు.

జూన్ రెండో వారంలో యీ చిత్రానికిగాను, శ్రీ సుందరామూర్తి వ్రాసిన పాటలను బాలు... సుశీల పాడారు.

డిశంబరు నుంచి "కొంటె కుర్రాడు"

విజయమాధవీ పిక్చర్స్ ఏటా ఒక చిత్రాన్ని శ్రీ నాగేశ్వరరావుతో నిర్మిస్తారని, యీ కలం అనేకసార్లు పాఠకులకు తెలిపింది.

''ఆత్మీయుడు'' చిత్రం పూర్తయిన తరువాత, శ్రీ దాసరి చిత్రీకరణలో ''కటకటాల రుద్రయ్య'' స్కోప్ వర్ణచిత్రాన్ని విజయమాధవీ పిక్చర్స్ నిర్మించింది.

డిశంబరు నుంచి శ్రీ అక్కినేని కథానాయకుడుగా, ''కొంటె కుర్రాడు'' స్కోప్ వర్ణచిత్రాన్ని ప్రారంభించనున్నట్టు, శ్రీ వడ్డె రమేష్ తెలిపారు.

ప్రేక్షకులు ఎలాంటి ''యాక్టివ్'' హీరోయిజంను శ్రీ అక్కినేని నుంచి ఎదురు చూస్తారో... అదంతా ''కొంటె కుర్రాడు'' చిత్రంలో వుంటుందని, రమేష్ తెలిపారు.

ఈ చిత్రానికి శ్రీ తాతినేని రామారావు దర్శకుడు.

హిందీలో గుండమ్మ కథ

విజయా పిక్చర్స్ తెలుగులో అఖండ విజయాన్ని సాధించిన ''గుండమ్మ కథ'' చిత్రాన్ని, కొత్త సంవత్సరంలో హిందీలో తలపెట్టినట్టు తెలిసింది.

''స్వర్గ్ ... నరక్'' చిత్రానికి దర్శకత్వం వహిస్తున్న శ్రీ దాసరి శ్రద్ధాసక్తులు శ్రీ నాగిరెడ్డిని ఆకర్షించి ... ఆకట్టుకున్నాయి.

''గుండమ్మ కథ'' హిందీ చిత్రాన్ని, శ్రీ దాసరికి యివ్వడానికి, విజయాధినేత నిర్ణయించారు.

విజయా పిక్చర్స్ తెలుగులో నిర్మించదలచిన కొత్త తరహా సాంఘిక చిత్రానికి కూడా, శ్రీ దాసరి దర్శకుడుగా వుండగలరని తెలిసింది.

మాడమ్ దర్శకత్వంలో మరో చిత్రం

మాడమ్ విజయనిర్మల దర్శకత్వంలో మరో కొత్త చిత్రం ప్రారంభమైంది. ఆ చిత్ర నిర్మాణ సంస్థ పేరు గౌరీశ్వరీ ఆర్ట్స్. నిర్మాత పేరు గౌరీశ్వరీ. సత్యం సంగీత సారధ్యంలో డా.సి. నారాయణ రెడ్డి వ్రాసిన ''ఈ అనుభవాలు వేయి'' అనే పాటను రాజశ్రీ వ్రాసిన ''గువ్వ కూత కొచ్చింది'' అనే పాటను బాలు, సుశీల పాడగా ఇటీవలె రికార్డు చేయడం జరిగింది పై చిత్రానికి గానూ.

మాడమ్ నిర్మల గారు దర్శకత్వం వహిస్తున్న ఈ వర్ణ చిత్రంలో ఆమె నటించడం లేదు. ఆమె దర్శకత్వంలో ఆమె నటించక పోవడం ఇదే మొదటి సారనుకుంటాను.



'ప్రేమ — పగ'తో లత -(☆)-(*)-(ం)-(☆)-(☆

చిన్న పిల్లల ఇతివృత్తం ఆధారంగా నిర్మింపబడుతున్న ఈ రంగుల చిత్రంలో చంద్రమోహన్, రంగనాథ్, జరీనావహాబ్, జయలక్ష్మి, [illegible]మ్మడి, నాగభూషణం ప్రధాన తారాగణం. రా[illegible]శ్రీ, సత్యం, పుష్పాల గోపీకృష్ణ, అంకిరెడ్డి సాంకేతిక బలం.

హీరో నే[illegible]కుంటున్న స్వారీ!

విఖ్యాత చిత్ర నిర్మాత శ్రీ శాండో చిన్నప్పదేవర్ నిర్మించిన తొలి తెలుగు చిత్రం ''పొట్టేలు పున్నమ్మ'' అఖండ విజయాన్ని సాధించింది. రోజు రోజుకు ఆ చిత్రానికి జనసంఖ్య పెరుగుతూ వుండడం... గమనార్హం.

కథ చిన్నదయినా... పాతదయినా, చెప్పే విధానం ఆకర్షణీయంగా వుంటే, ఆ చిత్రానికి ప్రజాదరణ లభిస్తుంది అని, శ్రీ దేవర్ నిరూపించారు.

''గుర్రం... కుక్క'' ప్రధాన పాత్రలను పోషించే మరో ''మాస్ అప్పీల్'' చిత్రాన్ని, శ్రీ దేవర్ జులైలో ప్రారంభించడానికి నిర్ణయించారు.

ఆ చిత్రంలో వీర ధైర్య శూర సాహసాల నాయకుడుగా మురళీమోహన్ నటిస్తున్నారు. ప్రతి రోజు వుదయం రెండు గంటలసేపు మురళీమోహన్ ''గుర్రపు స్వారీ''ని ప్రాక్టీసు చేస్తున్నారు.



(*) 'ముగ్గురు మూర్ఖురాళ్లు'తో జయమాలిని

"రిక్షారాజీ" కి రెండో షెడ్యూలు

విజయలక్ష్మి మూవీస్ రంగుల్లో నిర్మిస్తున్న "రిక్షారాజీ" కి రెండో షెడ్యూలు కూడా తిరుపతిలో పూర్తయినట్లు, దర్శక...కథకుడు శ్రీ డి. ఎస్. ప్రకాశరావు తెలిపారు.

"రిక్షారాజీ" పాత్రను ప్రేక్షకులు ఘనంగా సత్కరించగలరన్న ఆశాభావాన్ని, జయచిత్ర వెల్లడించింది.

అన్నీ వున్న చక్కటి కథ "రి క్షా రా జీ", అన్నారు, నాయక పాత్రధారి శ్రీ చంద్రమోహన్.

జులైలో జరిగే ఆఖరి షెడ్యూలుతో "రిక్షారాజీ" చిత్ర నిర్మాణం పూర్తవుతుందని, నిర్మాత శ్రీ జి. వి. ఎస్. రాజు తెలిపారు.

హీరోలు "రిక్షావాలా" పాత్రలను పోషించారు గానీ, ఒక హీరోయిన్ "రిక్షా" తొక్కే పాత్రను పోషించడం...జయచిత్రతోనే ప్రారంభం.

"రిక్షారాజీ" వర్ణ చిత్రానికి జంధ్యాల రచన్ను, సత్యం సంగీతాన్ని, భాస్కరరావు ఛాయాగ్రహణాన్ని, శాస్త్రి...శివరాజు ప్రొడక్షన్ను నిర్వహిస్తున్నారు.

ఈ చిత్రంలో చంద్రమోహన్, జయచిత్ర, మోహన్‌బాబు, అల్లు రామలింగయ్య, సారధి, నిర్మల, రోజారమణి, హరిబాబు, ముక్కామల, చెంబు రామిరెడ్డి, అత్తిలిలక్ష్మి ప్రధాన పాత్రధారులు.

"రిక్షారాజీ" వర్ణ చిత్రానికిగాను, శ్రీ సత్యం సమకూర్చిన...బాలు...సుశీల... జానకి పాడిన అన్ని పాటలు "మాస్" ను విశేషంగా ఆకర్షించగలవని, రషస్ చూచిన వాళ్ళు చెప్పారు.

విజయలక్ష్మి మూవీస్ నిర్మిస్తున్న యీ కొత్త తరహా సాంఘిక చిత్రానికి, జయచిత్ర కొత్త తరహా పాత్ర పోషణ యస్సెట్ కాగలదు.

తెలుగులో లత

"అందాల రాముడు" చిత్రం విడుదలయిన రోజుల్లోనే...గ్లామర్ నటిగా లత తెలుగు చిత్ర రంగంలో రాజ్యం ఏలగలదని నమ్మిన వాళ్లలో యీ విలేఖరి కూడా ఒకడు.

ఆమె తమిళంలో బాగా బిజీ అయిన కారణంగా..."లత" ను తెలుగు నిర్మాతలు ఎక్కువ చిత్రాలలో పెట్టలేక పోయారు.

ఇప్పుడు లతకు తెలుగు మార్కెట్టు ఆశాజనకంగా వుంది. ప్రస్తుతం లత నటిస్తున్న చిత్రాలు. అమృతా ఫిలింస్ "ప్రేమ...పగ", భాగ్యనగర్ స్టుడియోస్ "అనుకున్నది సాధిస్తా", సత్యచిత్ర "కుమారరాజా", కౌముది పిక్చర్స్ "రా మ బా ణ ం", జయభేరి ఆర్ట్ పిక్చర్స్ "సింహగర్జన" ఇవిగాక ... తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. జి. ఆర్. నటిస్తున్న అన్ని కొత్త చిత్రాలలో లత నాయికగా నటిస్తున్నది.

'మళ్లీ పెళ్లి'

ఈ పేరుతో ఒక చిత్రం వచ్చింది. ఇప్పుడు వ్రాస్తున్నది ఆ చిత్రాన్ని గూర్చి కాదు. అన్ని భాషల నటి శ్రీమతి లక్ష్మి, మలయాళ నటుడు శ్రీ మోహన్ను గాఢంగా ప్రేమించింది. అన్ని సభలకు... సమావేశ సంబరాలకు లక్ష్మితోబాటు మోహన్ కూడా వస్తూ వచ్చారు.

జులై నెలలో లక్ష్మిమోహన్‌గార్లకు వివాహం జరగనున్నట్టు తెలిసింది.

శ్రీమతి లక్ష్మికి లోగడ శ్రీ భాస్కర్‌తో పెండ్లి జరిగింది. ఆమెకు ఓ శిశువు కూడా వుంది. తల్లి దగ్గరే పెరుగుతూవుంది.



'రాముడు—రంగడు'లో ప్రభ


"చట్టక్కారి" చిత్రంలో శ్రీ మోహన్‌తో, లక్ష్మికి పరిచయం ఏర్పడింది. పరిచయం స్నేహంగా మారి... పరిణయానికి దారితీసింది.


[34వ పేజీ చూడండి]


'అమర ప్రేమ'లో ఒక సన్నివేశం




పెరుగుతున్న సంవత్సరాలు కాల్షియం-శాండోజ్ సంవత్సరాలు







ఇప్పుడు అమోఘమైన కొత్త ప్యాక్‌లో దొరుకుతోంది. ఎక్కువ ధర పెట్టకుండానే.



పాప పుట్టక ముందు నుంచే, పాప యొక్క పళ్ళూ ఎముకలూ రూపొందటం మొదలెడతాయి. పసిదనం నుంచీ, పెరిగే వయస్సులో అంతా కూడా కాల్షియం ఎంతో కీలకమైనది.

మీ పాపకి గనక, పెరుగుతూన్న ఏ దశలోనైనా సరే, అవసరమైనంత కాల్షియం లభించకపోతే, తరవాత ఎంత యిచ్చినా ప్రయోజనం ఉండదు. అందుకే నేడే మీ పాపకు కాల్షియం-శాండోజ్ యివ్వడం మొదలెట్టండి. రోజుకు నాలుగు కాల్షియం-శాండోజ్ బిళ్ళలు గనక యిస్తే, అవి పెరిగే దశలోని ఆ ఏళ్ళలో అత్యవసరమైన కాల్షియంను సమకూర్చి, గట్టిపళ్ళనూ, పటిష్టమైన ఎముకలనూ రూపొందిస్తాయి. విటమిన్ సి, డి మరియు బి^{12}తో పటిష్టం చేయబడిన కాల్షియం-శాండోజ్ బిళ్ళల్లో, పిల్లలకి యిష్టమయ్యే రుచిగల వెనీలా సువాసన ఉంది.

కాల్షియం-శాండోజ్ స్విట్జర్‌లాండ్‌లోని శాండోజ్ వారు రూపొందించినది, ప్రపంచంలోని అత్యుత్తమమైన కాల్షియం.

కాల్షియం-శాండోజ్®

గట్టిపళ్ళు, పటిష్టమైన ఎముకల కోసం

SANDOZ

daCunha CS/25D TEL

జి. ఎ. జి. పేజీ

ఆంధ్రప్రదేశ్‌లో చలనచిత్ర పరిశ్రమాభివృద్ధికి శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు సూచనలు

గత 27 ఏళ్ళుగా చలనచిత్ర నిర్మాతగా, ఆంధ్రప్రదేశ్‌లో చలనచిత్ర పరిశ్రమాభ్యుదయమే ప్రధాన లక్ష్యంగా 15 ఏళ్ళ క్రితమే మద్రాసు నించి హైదరాబాద్‌కు తరలివచ్చి స్థానికంగా చిత్రాలు నిర్మిస్తూన్న ప్రముఖ వ్యక్తిగా - ఇంత వరకు ఏనాడూ, ఏ ప్రభుత్వానికీ వినతి పత్రం కాని, నివేదిక కాని సమర్పించని శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు, రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్ర పరిశ్రమపట్ల తీసుకుంటూన్న శ్రద్ధాసక్తులను మెచ్చుకుంటూ స్వరాష్ట్రంలో చిత్ర పరిశ్రమాభివృద్ధికి 23 సమగ్రమైన సూచనలతో ఉన్న ఒక నివేదికను జూన్ 3న డాక్టర్ చెన్నారెడ్డికి సమర్పించారు.

1965 లో సబ్సిడీ పథకం చేపట్టిన నాటినుండి నేటివరకు 113 చిత్రాలకు ప్రభుత్వం సబ్సిడీని మంజూరు చేసింది. ఇప్పటివరకు ఈ రూపేణా చెల్లించబడిన మొత్తం 80 లక్షలు. పరిశ్రమాభివృద్ధికి అనేకానేక బృహత్తర ప్రణాళికలు చేపట్టవలసిన అవసరం ఎంతగానో ఉండగా — మన ప్రభుత్వం కేవలం సబ్సిడీ సహాయంతోనే రాష్ట్రంలో పరిశ్రమ పెరిగి వస్తుందని ఆశపడ్డది. సబ్సిడీ సహాయం, ఒకటి రెండు స్టూడియోలకు ఆర్థిక సహాయం తప్ప మరే ఇతర సహాయం పరిశ్రమకు ఇన్నాళ్ళుగా — ఇటీవలివరకు అందలేదు.

ప్రభుత్వ పరంగా పరిశ్రమకు సంబంధించి తీసుకున్న నిర్ణయాలు అమలుజరపటంలో విపరీతమైన జాప్యం, సబ్సిడీ మంజూరు చేయడం మొదలైన విషయాలలో ప్రభుత్వ కార్యాలయాలలో ఆనవాయితీగా వస్తున్న నత్త నడక, పరిశ్రమ మౌలిక సమస్యల జోలికి వెళ్ళని ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి, పరిశ్రమలో లోపించిన సమైక్యత — పరిశ్రమను స్వరాష్ట్రంలో పెంపొందించాలనే ప్రయత్నాలకు మొదటినుండీ వెన్నుపోటు పొడుస్తున్న స్వార్థపరవర్గాల కుత్సితయత్నాలు అన్నీ తోడై, గత పాతికేళ్ళుగా స్వరాష్ట్రంలో పరిశ్రమాభివృద్ధిని కుంటుపరచింది.

నివేదికలోని అంశాలు :

1. శాశ్వత గృహ నిర్మాణ పథకం : హైదరాబాద్‌లో స్థిరపడదలచిన కళాకారులకు, సాంకేతిక నిపుణులకు శాశ్వత గృహ నిర్మాణ వసతితోపాటు వారి పిల్లలకు విద్యా సౌకర్యాలు. 2. టూరిస్టు హోటల్ నిర్మాణం. 3. ఔట్‌డోర్ ఎక్విప్‌మెంట్ ఏర్పాటు. 4. లొకేషన్ షూటింగ్ సదుపాయాలు. 5. రాష్ట్రంలోనే ముడి ఫిలిమ్ సరఫరా. 6. లాబరేటరీల స్థాపన. 7. సబ్సిడీ పథకం. 8. ప్రయోజనాత్మక చిత్రాలకు ప్రోత్సాహం. 9 ఫిలిమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ల పునర్వ్యవస్థీకరణ. 10. థియేటర్లలో పెర్సెంటేజ్ పద్ధతి. 11. ప్రవేశ రుసుం 12. థియేటర్ల నిర్మాణం. 13. ఫిలిమ్ సొసైటీ ఉద్యమానికి చేయూత. 14. ఫిలిమ్ అప్రీసియేషన్ కోర్స్ ప్రవేశం. 15. ఫిలిమ్ ఇన్‌స్టిట్యూట్ స్థాపన. 16. జాతీయ తెలుగు చలన చిత్రోత్సవం. 17. తెలుగు పట్టణాలలో జాతీయ చిత్రోత్సవం. 18. అవార్డులు. 19. హైదరాబాద్‌లో సెన్సార్ బోర్డు 20. సెన్సార్ చేయబడిన అభ్యంతరకర దృశ్యాలు తిరిగి అతికించి ప్రదర్శించకుండా చర్యలు. 21. పరిశ్రమ వాణిజ్య మండలుల సంలీనం. 22. పరిశ్రమ అభ్యుదయం కోరే వ్యక్తుల గుర్తింపు. 23. సెమినార్.

పరిశ్రమాభివృద్ధి నిమిత్తం ఉద్దేశించిన "సెమినార్" ను సాధ్యమైనంత త్వరలో హైదరాబాద్‌లోనే ఏర్పాటు చేయవలసిందిగా శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు అభ్యర్థించారు.

"రామబాణం"

శోభన్‌బాబు, కృష్ణంరాజు, సత్యనారాయణ మోహన్‌బాబు, జయప్రద ముఖ్యులుగావారితో ఈశ్వ[illegible] రెడ్డి దర్శకత్వంలో ఎం. ఎస్. రెడ్డి నిర్మిం[illegible] కౌముదీ పిక్చర్స్ "రామబాణం" స్కోప్ వర్[illegible] చిత్రానికి భీశెట్టి, జయంపు కథకులు. చిత్రాన[illegible] వాదం, మాటలు, పాటలు : మల్లెమాల సంగీతం సత్యం. ఛాయ : ప్రకాష్. కో డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి.

"యువతరం"

జి. వి. ప్రభాకర్ స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో కె. ఎస్. రావు నిర్మించే నవయుగ చిత్రమందిర వారి "యువతరం" చిత్రంలో నరసింహరాజు లక్ష్మీకాంత్, బెనర్జీ, పి. ఎల్. నారాయణ, వం[illegible] యల, విజయమోహన్, వినోద్, రవిరాజ్, జయశ్రీ, జమిలా మల్లిక్, గిరిజారాణి, పండరీబాయి, ఇంద్రాణి, జయప్రియ, జయమాలిని తెరముందు— జి. విజయరత్నం, సముద్రాల సుధాకర్, వేటూరి, సి. నా. రె., సత్యం, పి. గోపాలరావు, సురేంద్రనాథ్, సంతానం తెర వెనుక పనిచేస్తున్నారు. సమర్పణ : పెద్దిరాజు గోపాలరావు.



'పల్లె మోహనరంగ'లో ఒక దృశ్యం

తెలుగు నిర్మాత హిందీ చిత్రాలు

పర్వతనేని మల్లికార్జునరావు రెండు హిందీ చిత్రాలను ప్రారంభించనున్నారు "సీతామాలక్ష్మి" చిత్రాన్ని నందిని పిక్చర్స్ పతాకంలో గుల్జార్ స్క్రీన్‌ప్లే—మాటలు, ఆర్. డి. బర్మన్ సంగీతం, మీరజ్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్నారు. భారతి ఇంటర్నేషనల్ బేనర్‌లో నిర్మించే మరో హిందీ చిత్రానికి దూండీ కథకుడు, దర్శకుడు. జితేంద్ర, దేవీ ప్రధాన పాత్రధారులు. ఆర్. డి. బర్మన్ సంగీత దర్శకుడు.

వివాహ పద్ధతులు

హిందీ నటి శశికళ కూతురు శైలజ ఒక పంజాబీ యువకుని వరించింది: శశికళ మహారాష్ట్ర స్త్రీ. అందుచేత, నిశ్చితార్థం మహారాష్ట్ర పద్ధతిలో, వివాహం పంజాబీ విధానంలో జరిగాయి.

రజనీకాంత్

"కె. ఎస్. ఆర్. దాస్ దర్శకత్వంలో మా ద్వితీయ చిత్రాన్ని తెలుగు కన్నడ భాషల్లో ఒకేసారి ప్రారంభిస్తున్నాం. చిత్రం పేరు రజనీకాంత్," అన్నారు అజంతా మూవీస్ ఎ. ఆర్. రాజు. వీరి తొలి చిత్రం "అన్నదమ్ముల సవాల్"కు మాతృక అయిన "సహోదరర సవాల్" కన్నడ చిత్రం. ఎ.ఆర్. రాజు ఆంధ్రులే. బెంగళూరులో స్థిరపడిన వాణిజ్యవేత్త. చిత్ర పంపిణీదారులు. డి. వి. ఎస్., జగపతి, సురేష్ లాంటి ప్రముఖ సంస్థల చిత్రాలను కర్నాటక ప్రాంతంలో పంపిణీ చేసేది వీరే.



'కుమార రాజా'లో ఒక దృశ్యం

జి. వి. జి. పేజీ

"పదహారేళ్ళ వయసు"

బల్ల దగ్గర కూర్చొని చదువుకుంటోంది మల్లి. పుస్తకం పక్కన ఓ బంతిపువ్వు పెట్టిన కుంటోడు మెలికలు తిరిగిపోతూ, "బంతిపువ్వు... నీ కోసమే... నువ్వు పాసయినావంట కదా? అత్త చెప్పింది. అందుకని నీకో మంచి బహుమతి తీసుకొద్దామని తోట్లోకి పరుగెత్తాను... అక్కడో పువ్వు... దారిలో పెద్ద ముల్లు నా కాల్లో కసిక్కున విగబడింది ఊఁ... అట్టాగే పరిగెత్తి, పరిగెత్తి పరిగెత్తి — రంగయ్య తాత తోటలో దూరి సాటుగా ఓ పువ్వు కోసేశాను. ఇంతలో కాపలావాడు నన్ను చూసి కఱ్ఱతో వెంటపడ్డాడు. అయినా సరే — వాడికి దొరక్కుండా నా కుంటికాలుతోనే పరిగెత్తి పరిగెత్తి పరిగెత్తుకొచ్చేశాను... మల్లి! యింటున్నావా?" అన్నాడు.

"నీ హరికథ వినేంత ఓపిక నాకు లేదు. విసిగించకు. అవతలికి వెళ్ళు" అంది మల్లి చిరాగ్గా.

"అదికాదు మల్లి! నువ్వు పాసయినట్లు ఊళ్ళో వాళ్ళందరికీ చెప్పావు. మరి నాకెందుకు చెప్పలేదమ్మా?"

"సరేలే... ఊళ్ళో ఉన్న చెట్టుకు, పుట్టకు, కోడికి, కుక్కకు — అన్నిటికీ చెప్పాలా?"

"మల్లి! ఈ పువ్వు తీసుకో!"

"బోడిపువ్వు — నీ మొహంలాగే ఉంది. ఇది నువ్వే చెవులో పెట్టుకుని ఊరేగు. దిష్టిపిడతలా నువ్వూ — నీ మొహమూ..." అని మల్లి (శ్రీదేవి) అనేసరికి కుంటోడు (చంద్రమోహన్) నివ్వెర పోయాడు.

కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో, దామిశెట్టి నళినీరంజనరావు సమర్పణలో అంగర సత్యం, మిద్దె రామారావు, అంగర లక్ష్మణరావు నిర్మించే రాజలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ వర్ణచిత్రం "పదహారేళ్ళ వయసు" షూటింగ్ పూర్తయింది. చంద్రమోహన్, శ్రీదేవి, మోహన్ బాబు, జి. నిర్మల, కె. కె. శర్మ, అప్పారావు, సూర్యచంద్రరావు నటించారు. సత్యానంద్ మాటలు, వేటూరి గీతాలు, చక్రవర్తి సంగీతం, కె. ఎస్. ప్రకాష్ ఛాయ డి. వెంకటరత్నం, కూర్పు తోట, హేమచందర్ శిల్పం, వి. సత్యనారాయణరెడ్డి సహకార దర్శకత్వం, సలీమ్ నృత్యాలు, పి. శేఖర్ నిర్మాణ శాఖలను నిర్వహించారు.

లలితా మూవీస్

"మురళీమోహన్, చంద్రమోహన్, ప్రభల కాల్‌షీట్లు ఇంతవరకు కన్‌ఫర్మ్ అయ్యాయి," అని తెలియజేశారు నిర్మాత జి. జగదీశ్ చంద్ర ప్రసాద్. దాసరి నారాయణరావు కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వంలో జులై నించి ప్రారంభమయ్యే చిత్రానికి సత్యం సంగీత దర్శకుడు, బాలు ఎడిటర్, మణి ఛాయాగ్రాహకుడు.

"నాలాగ ఎందరో"

మహా విద్వాంసుడు పార్వతీశం (హేమసుందర్) వీణ కచేరీ "రవీంద్రభారతి"లో రసజ్ఞుల సమక్షంలో రసమయంగా సాగుతుంది. తన్మయత్వంలో శ్రోతలు కరతాళ ధ్వనులు చేశారు. ఏకాగ్రతకు భంగమైన పార్వతీశం ఆగ్రహంతో ఏమిటిది? ఎందుకా చప్పట్లు? ఇది సంగీతం. సాము గారడీ కాదు. వినాలి, ఆనందించాలి. కాని, మధ్యలో అంతరాయం కల్గిస్తారా? క్షమించండి! ఇంతటితో విరమిస్తున్నాను," అన్నాడు.

సభలో కలకలం బయలుదేరింది. ముందు వరుసలో ఉన్న అడ్వకేట్ ప్రకాశరావు (కోనేశ్వర శాస్త్రి) చేతులు జోడించి, "పార్వతీశం గారూ! నన్ను క్షమించాలి పొరబాటు జరిగిపోయింది. ముందుగా చప్పట్లు మొదలు పెట్టిన మూర్ఖుడ్ని నేను. నా వలన శ్రోతలకు నిరాశ కల్గించకండి, ప్లీస్!" అని క్షమాపణ కోరాడు.


పార్వతీశం ఒక్కక్షణం ఆలోచించి, తిరిగి వీణాపాణి అయ్యారు. శ్రోతలలోని కలవరం కన్ను మూసింది. హైద్రాబాద్ "రవీంద్ర భారతి" ఆడిటోరియమ్‌లో, శ్రీనగర్ కాలనీ, నెహ్రూ జూలాజికల్‌పార్క్ వగైరా ప్రాంతాలలో శ్రీమతి ప్రేమారంజిత్ నిర్మించిన ఆర్. కె. ఆర్ట్ ప్రొడక్షన్స్ "నాలాగ ఎందరో" చిత్రానికి ఈరంకి శర్మ దర్శకుడు. సమర్పణ: కె. రంజిత్‌కుమార్.

భాస్కర చిత్ర

"ఆగస్టు 1 నుంచి 15 వరకు మొదటి షెడ్యూల్. సెప్టెంబరు 1 నుంచి 25 వరకు రెండోవ షెడ్యూల్. ఈ రెండు షెడ్యూల్స్‌తోనే షూటింగ్ పూర్తవుతుంది," అన్నారు నిర్మాత ఎ. పుండరీకాక్షయ్య. ఎన్. టి. ఆర్., వాణిశ్రీ, జగ్గయ్య, గుమ్మడి, ప్రభాకరరెడ్డి ప్రభృతులు పాల్గొనే ఈ వర్ణ చిత్రానికి బి. యె. సుబ్బారావు దర్శకుడు. గొల్లపూడి సంభాషణలకర్త. వేణు సంగీత దర్శకుడు.

'అల్లరి పిల్లలు'లో రామకృష్ణ, జయచిత్ర




జూలై
7
విడుదల!
ఉదయం ఆటతో
శ్రామిక చిత్ర
చలి చీమలు
దర్శకత్వం:
దేవదాస్ కనకాల
నిర్మాతలు:
J. వెంకటార్య - I.R.రాజు
K.కేశవరావు - M.సుబ్బారావు
తారకరామ ఫిలింస్
బలరామ్ పిక్చర్స్ ... ఉషా ఫిలింస్
Bachi
THARAKARAMA


ప్రేమకు లేదొక అర్థం
ప్రేమించని బ్రతుకే వ్యర్థం.
శ్రీ లక్ష్మీ ప్రొడక్షన్స్
అమరప్రేమ
ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత: వి.పూర్ణచంద్రరావు
దర్శకత్వం: తాతినేని రామారావు
లక్ష్మీ ఫిలింస్ రిలీజ్
Nandi



సంక్షిప్త చిత్ర వార్తలు

★ ముళ్ళపూడి ర ., బాపు దర్శకత్వంలో జయకృష్ణ నిర్మించే జయకృష్ణా మూవీస్‌వారి గ్రామీణ వాతావరణం గల "మా ఊరి పాండవులు" వర్ణచిత్రం షూటింగ్ జూన్, జూలై మాసాల్లో పూర్తిగా ఔట్‌డోర్‌లలో ఒకే షెడ్యూల్‌తో పూర్తవుతుంది బాలు మహేంద్ర ఛాయాగ్రహకుడు

★ కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో యు సూర్యనారాయణరాజు ఆగస్టు నుంచి ప్రారంభించే వర్ణచిత్రంలో కృష్ణంరాజు, సత్యనారాయణ, జయసుధ ప్రధాన పాత్రధారులు. రచన : జంధ్యాల ఛాయ : వి ఎస్. ఆర్ స్వామి ఈ సంస్థ తరువరి చిత్రాలు "విశాల నేత్రాలు, వీరార్జున"

★ కె. ఎస్ ఆర్. దాస్ దర్శకత్వంలో జి. డి. ప్రసాదరావు, శశిభూషణ్ నిర్మించిన శ్రీ సారథి స్టూడియోస్ "అన్నదమ్ముల సవాల్" వర్ణచిత్రం శతదినోత్సవం మద్రాసు విజయా గార్డెన్స్‌లో జూన్ 9న వైభవోపేతంగా జరిగింది.

★ కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో దుక్కిపాటి మధుసూదనరావు నిర్మించే అన్నపూర్ణ కళానికేతన్‌వారి "రాధాకృష్ణ" వర్ణచిత్రం షూటింగ్ జూన్ 7న పూర్తయింది. 8వ తేదీ నుంచి రీరికార్డింగ్ ప్రారంభమైంది.

★ కె రాఘవేంద్రరావు దర్శకత్వంలో డాక్టర్ డి. వి ఎస్. రాజు సమర్పణలో డి. శ్రీరంగరాజు నిర్మించే "సింహబలుడు" స్కోప్ వర్ణచిత్రానికి గత నెలలో బెంగళూరులోని పేలెస్‌లో కొన్ని సన్నివేశాలు చిత్రీకరించారు ఎన్. టి ఆర్, వాణిశ్రీ ప్రభృతులు పాల్గొన్నారు.

★ డైరెక్టర్ కె బి. తిలక్ తన అనుపమా ఫిలిమ్స్ పతాకంలో ఒక చిత్రాన్ని హైద్రాబాద్‌లో తెలుగు, హిందీ భాషల్లో నిర్మించదలచారు తెలుగు వెర్షన్‌కు పరుచూరి వెంకటేశ్వరరావు, హిందీ వెర్షన్‌కు విశ్వామిత్ర ఆదిల్ సంభాషణలు రాస్తున్నారు

★ "అవలుడె ఇరవుగళ్" (హర్ నైట్స్) అనే విజయవంతమైన మలయాళ చిత్రాన్ని వి. మధుసూదనరావు దర్శకత్వంలో హనుమంతరావు నిర్మిస్తారు.

★ జయలక్ష్మి మూవీస్ "రాజపుత్ర రహస్యం" స్కోప్ కలర్ చిత్రం షూటింగ్ జూన్ 13న పూర్తయింది.

అంతులేని చరిత్ర

"బొమ్మా బొరుసా, అంతులేని కథ, మరో చరిత్ర" లాంటి చక్కని చిత్రాల అనంతరం కె. బాలచందర్ దర్శకత్వంలో నిర్మాత రామా అరంగణ్ణళ్ ఆగస్టు నెలలో శ్రీ సారథి స్టూడియోలో ప్రారంభించే "అంతులేని చరిత్ర" చిత్రంలో నూతన నటీనటులకు అవకాశాలు కల్పిస్తారు. గణేశ్‌పాత్రో రచన, ఎం. ఎస్. విశ్వనాథం సంగీతం, బి. ఎస్. లోకనాథం ఛాయ తెరవెనుక హంగులు. ★

తాజా వార్తలకు, వ్యాఖ్యలకు, కొంగ్రొత్త ప్రత్యేక శీర్షికలకు ఆంధ్రపత్రిక దిన పత్రిక పెట్టింది పేరు...మీరు మీ కాపీ మీ ఊరి ఏజెంటుద్వారాగాని లేదా మానేజరు, గాంధీనగరం, విజయవాడ-3 లేదా మానేజరు, బషీర్‌బాగ్, హైద్రాబాద్-29 కి గాని వ్రాసి పోస్టులో తెప్పించుకొనండి.

✦ డాక్టర్ సలహాలు ✦

ఎస్. ఆర్ ఎస్ పి – బళ్ళారి

నా వయస్సు 20 సంవత్సరములు 10 రోజుల కొకమారు 'జలుబు'చేసి తలనొప్పిగా వుంటుంది ఇలా రాకుండావుండుటకు ఏమి చెయ్యాలి ?

★ తరచు జలుబుచేస్తూ వుండటాన్ని ''క్రానిక్ పెరాక్సిస్‌వుల్ రైనోరియా'' అంటారు ఇలా తరుచూ ''జలుబు''చేస్తూ వుండటంవలన తలనెప్పి రావటం సహజం.

ఏదో ఒక వస్తువుకిగాని, గాలి మార్పుకి గాని, ఏదైనా ఆహారపదార్థాలలో మర్పులవల్ల గాని, దుమ్ము మొదలయినవాటివల్ల గాని ముక్కు లోపలి మ్యూకస్ పొరలో కొన్ని మార్పులు (అలర్జి) సంభవించినప్పుడు యిలా రావటం జరుగుతుంది

దీనికి కోల్డ్ వాక్సిన్ వారానికి ఒకటి వంతున వరుసగా 10 వారాలపాటు వేయించుకొంటూ, అదే సమయంలో విటమిన్ ''సి'' మాత్రలు (రోజుకి 250 మి.గ్రా.లు) తీసుకొంటే మంచిది

కె ఎస్. — విజయనగరం

దాదాపు రెండు నెలల నుండి అపానవాయువు ఎక్కువగా బాగా తరచుగా పోవుచున్నది దీనికి ముందు విరోచనములతో బాధపడితిని. విరోచనములు తగ్గినవెంటనే ఇది మొదలయినది కడుపులో కదిలించినట్లు బాధగా వుండి వెంటనే వాయువు బయటికి వస్తున్నది దీనికి ఏమి చేయాలి ?

★ కడుపులో ఫెర్మెంటేషన్ కలిగించే సూక్ష్మక్రిములు ఎక్కువగా చేరటంవలన కడుపు ఉబ్బరంగా ఉండి తరచు అపానవాయువు రావటం జరుగుతుంది.

దీనికి లేతకొబ్బరినీళ్ళుగాని ఆల్కలైన్ సిట్రేట్ అనే మందు రోజుకి 6 చెంచాలు వంతున 10 రోజులపాటు తీసుకోవటం మంచిది

ఇంకా తగ్గకపోతే ''లాక్టిసిన్'' రోజుకి ఒక ఆంపూల్ పాలలో కలిపి పది రోజులపాటు తాగాలి.

ఎ. పి ఆర్ – విశాఖపట్నం

నా వయస్సు 39 సంవత్సరములు. నేను 10, 15 నిముషాలు చదివి, కొంచెముసేపు ఆపి, తరువాత చదివితే అక్షరాలు గజిబిజిగా రెండేసి కనిపిస్తాయి ఏమాత్రం వెలుతురు తక్కువగా వున్నా అక్షరాలు కన్పించవు దీనికి ఏమిచెయ్యాలి ?

★ పై లక్షణాలు ''ఏస్టిగ్‌మాటిక్ ఎర్రర్'' వల్ల రావచ్చును మీరు నేత్ర వైద్యులచే పరీక్ష చేయించుకోవటం అవసరం అక్షరాలు రెండేసి కనిపించటాన్ని ''డిప్లోపియా'' అంటారు

కళ్ళజోడు వాడటంవల్ల పై లక్షణాలు తగ్గిపోయే అవకాశా లున్నాయి.

– డాక్టర్ కె. వెంకటేశ్వర రావు ●

* వైట్ హౌస్ × బ్లేర్ హౌస్ *

భారత ప్రధాని మొరార్జీ దేశాయ్ వాషింగ్టన్‌లో ప్రెసిడెంట్ జిమ్మీ కార్టర్ అతిథిగా వుండగా- వైట్-హౌసుకి ఎదురుగా ఉన్న బ్లేర్-హౌసులో విడిది చేశారు.

ఈసువిశాల భవనంలో శ్రీ దేశాయికి లన్నిటి కంటె బాగా నచ్చిన గది ఒకటి ఉన్నది. దానిపేరు అబ్రహామ్ లింకన్ గది. ఇది చిన్న రిసెప్షన్ గది. ఈ గదిలో చలి కాచుకొనే పొయ్యికి పైగా గోడపై వ్రేలాడే అమెరికా పదహారవ ప్రెసిడెంటు అబ్రహామ్ లింకన్ చిత్ర పటం వున్నది. ఇది చక్కని పెన్సిల్ స్కెచ్. లింకన్ యౌవనంలో ఉండగా వేసిన చిత్ర లేఖనం ఇది.

బ్లేర్ హౌసులో 35 అందమైన గదులున్నాయి. దీనిలో రాజులు, రాణులు, దేశాధ్యక్షులు, ప్రధానమంత్రులు తదితర ప్రపంచ ప్రముఖులు విడిది చేశారు.

ప్రెసిడెంటు అబ్రహామ్ లింకన్ బానిస విమోచన ప్రకటన తొలి ముసాయిదాను వ్రాసింది ఈ బ్లేర్ హౌసులోనే. అమెరికాలో నీగ్రోలను బానిసత్వం నుంచి విమోచనం గావించిన చరిత్రాత్మక మహా పత్రం ఇది. ఈ అతిథి భవనంలో 19 పడక గదులున్నాయి. ఈ గదుల అలంకరణ ఒకేవిధంగా వుండదు. దేనికదే విభిన్నమైన అలంకరణలతో విరాజిల్లుతుంటాయి.

ఈ భవనంలో ఒక చక్కని గ్రంథాలయం, ఒక పెద్ద సమావేశ మందిరం ఉన్నాయి. అతిథుల సిబ్బంది పనిచేసుకొనటానికి తగిన సదుపాయాలున్నాయి. అతిథులకు ఏది కావలసినా క్షణాలమీద సమకూరుతుంది. భవనంలో ఎక్కడ బట్టినా రకరకాల పూల కుండీలు కనపడతాయి. రోజూ అమెరికన్ వార్తా పత్రికలు, మేగజైన్లు ఉదయమూ, సాయంత్రమూ, అతిథులకు సరఫరా చేయడం జరుగుతుంది.

విదేశీ అతిథులకు ఒక అతిథి భవనం ఏర్పాటు చేయాలన్న ఆలోచన మొదట ఫ్రాంక్లిన్ రూజ్వెల్టు సతీమణి ఎలీనార్ రూజ్వెల్టుకి కలిగింది. 1942 లో ఈ భవనాన్ని కెంటకీ రాష్ట్రానికి చెందిన ఫ్రాన్సిస్ ప్రెస్టన్ బ్లేర్ నుంచి కొనుగోలు చేయటం జరిగింది. బ్లేర్ ఒకప్పుడు తన పొరుగున ఉండే అమెరికా ప్రెసిడెంటుకి తాజా పాలు సరఫరా చేసేవారు.

శ్రీమతి అడవికొలను పార్వతి :

సోదరి శ్రీమతి అడవికొలను పార్వతి వయస్సు ఇప్పుడు నలభై ఏడు సంవత్సరాలు. 14వ ఏటనే వివాహ మయింది. జిల్లాజడ్జి రావుసాహెబ్ అడవికొలను వేణుగోపాలరావుగారి కుమారుడు శ్రీ సాంబశివరావు ఆమె భర్త. ఆయన ఇన్‌కంటాక్స్ ఇన్‌స్పెక్టరు. శ్రీమతి పార్వతి తండ్రి పశ్చిమ గోదావరిజిల్లా ప్రముఖ కాంగ్రెస్ నాయకులు రెబ్బాప్రగడ మందేశ్వరశర్మ. ఆయన గాంధీజీ ప్రముఖ శిష్యులు. రాజేంద్రబాబుకు, పండిట్ నెహ్రూకు చాల సన్నిహితులు. ఏ. ఐ. సి. సి. లో ఎన్నో తీర్మానాలను ప్రతిపాదించి ఏకగ్రీవంగా ఆమోదింపజేసిన ప్రతిభాశాలి.

శ్రీమతి పార్వతికి సాహిత్యం వినోదం కాదు. వ్యాపారం, వృత్తి అసలేకాదు: ప్రాణాధికమైన వ్రతం. సమసమాజ నిర్మాణానికి సాహిత్యం సాధనం కావాలని ఆమె ఆకాంక్ష. కనుకనే ఆమె లేఖిని నుంచి వెలువడిన ఏ రచనా ప్రయోజన పరాయణం కానిది కాదు. ఈ పరాయణతోనే వలయంలో వనిత, పద్మాలు — పారిజాతాలు, మందారాల మాల మున్నగు కథలసంపుటాలు, రెండు తరాల స్త్రీలు, తిరగబడ్డ నవతరం మున్నగు విప్లవాత్మక నవలలు, ఉదయపవనాలు, అరుణ కిరణాలు, కాంతివర్షం మున్నగు వచన కవితాసంపుటాలు,నీలాంజలాలుమున్నగుపద్యకవితా సంపుటాలు,వ్యాసపద్మంమున్నగువ్యాససంపుటాలు రచించారు: ఇంకా రచిస్తున్నారు. నాయన గారి నుంచి సంక్రమించిన సంఘసేవ శ్రీమతి పార్వతికి రెండవ ఊపిరి. కాకినాడ మహిళా సమాఖ్యకు చాలకాలం అధ్యక్షురాలుగాను, కాకినాడ లోని సిటిజన్స్ ఫోరమ్: సాహిత్యలహరి వివేకవాణీ ప్రచారసంఘం. ఇస్కస్ మున్నగు సంస్థలలో సభ్యులుగా వుండి సేవ చేశారు. చేస్తున్నారు.

శ్రీమతి పార్వతి రచనా శిల్పానికి, స్త్రీకి సమానత్వం సిద్ధించాలనే ఆవేదనకు "వలయంలో వనిత" కథా సంపుటి చాలునని నా అభిప్రాయం.

శ్రీమతి అడవికొలను పార్వతి



హైదరాబాద్ నోట్‌బుక్

—తిరుమల రామచంద్ర

శ్రీమతి పార్వతి ఇలాగే మరొక అర్ధశతాబ్దిపాటు సేవ చేయాలని కోరుతున్నాను: చేస్తారని విశ్వసిస్తున్నాను.

మేఖల ఆవిష్కరణ :

మహా రచయిత శ్రీ విశ్వనాథ సత్యనారాయణ సాహిత్యం లోతులు ప్రజా సామాన్యానికి తెలుపడానికి, ఆ సాహిత్యం ఎట్ల, ఆయనపట్ల సదవగాహన కలిగించడానికి ఉద్దేశించిన "మేఖల" త్రైమాసపత్రిక ఆవిష్కరణ. శ్రీ విశ్వనాథ వారి రామాయణ కల్పవృక్షానికి వ్యాఖ్యరూపంగా రచించిన "నా రాముడు" అనే శతకం ఆవిష్కరణ జూన్ 10వ తేదీన జరిగాయి. అంతర్జాతీయ తెలుగు సంస్థ డైరెక్టర్ డాక్టర్ సి. ఎస్. ఆర్. అప్పారావు ఆవిష్కరించారు. ఈ వేయేళ్ళలో అంతటి రచయిత జన్మించలేదని శ్రీ రామానుజరావు అన్నారు. విశ్వనాథవారిని గౌరవించడం భారత సంస్కృతిని, తెలుగు సాహిత్యాన్ని గౌరవించడమని, శ్రీ దూపాటి శ్రీరామమూర్తి ప్రసంగించారు. డాక్టర్ దివాకర్ల వెంకటావధాని "నా రాముడు"ను గురించి, "మేఖల"ను గురించి విపులంగా ప్రసంగించారు. "మేఖల" ప్రధాన సంపాదకుడు శ్రీ జువ్వాది గౌతమరావు ప్రారంభంలో స్వాగతం చెబుతూ, 'మేఖల' ఉద్దేశాలు వివరించారు.

చెన్నారెడ్డి తులాభారం :

పూర్వం రాజులు మహారాజులు తులాభారం తూగి, తూగిన మొత్తాన్ని దానధర్మాలు చేసేవారని ప్రతీతి. కృష్ణతులాభారం కథ తెలుగు వారందరికీ తెలిసిందే. ఇలాటిదే ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి తులాభారం. కాని ఇది ఆయన స్వయంగా జరుపుకొన్నది కాదు. ప్రజలు ఆయనపై గౌరవంతో మహోత్సాహంతో జరిపినట్టిది. ఈ ప్రజలు హైదరాబాదు నగరంలోని మహారాజ్‌గంజ్ ప్రజలు. మహారాజ్‌గంజ్ ప్రాంతం జూన్ 7 వ తేదీన ఉదయంనుంచే మహా సంబరంగావుంది. సుగంధ ద్రవ్యాలతో అలంకరించిన పూవుల వాసనతో ఆ ప్రాంతమంతా గుమగుమలాడింది. బేగం బజారునుంచి జుమేరాత్ బజార్ వరకు ముఖ్యమంత్రిని ఊరేగింపుగా తీసుకొని వెళ్ళారు. తర్వాత ముఖ్యమంత్రిని జుమేరాత్ బజారులో అలంకరించిన ఒక వేదికమీద అమర్చిన పెద్ద త్రాసులో ఒకవైపు కూర్చోబెట్టారు. రెండవ వైపు రూపాయి నాణేలు కుమ్మరించారు. రూపాయలు లెక్కించగా 8500 అని తేలింది. ముఖ్యమంత్రి ఈ సందర్భంలో ప్రసంగిస్తూ, తాను తులాభారం తూగిన డబ్బును మహారాజ్‌గంజ్ నియోజకవర్గం ప్రజల సంక్షేమానికి వినియోగిస్తానని ప్రకటించారు. మహారాజ్‌గంజ్ కోటీశ్వరులు,

పేదల ఉన్నతికోసం పాటుపడాలని ఆయన కోరారు. శ్రీ బి. రామదేవ్ (మంత్రి), శివప్రసాద్ (విధాన సభ్యుడు) మున్నగువారు ప్రసంగించారు.

"వికాస్" సాంస్కృతిక సంస్థ :

ప్రేక్షకులనుగంటల తరబడి ఏ మంత్రికోసమో కాచేటునడం ఏమంత న్యాయం? అదిన్నీనూతన సంస్థప్రారంభోత్సవంలో! ఈలాటి భావం 'వికాస్' సాంస్కృతిక సంస్థ ప్రారంభోత్సవంలో ప్రేక్షకులకు కలిగింది. అందులోని సచివాలయం న్యాయశాఖోద్యోగులు తమ సంస్థ ప్రారంభోత్సవంనాడే ఇంత విలంబం చేశారేమిటా అని ప్రేక్షకులు కొంచెం విసుగు పడ్డారు. సంస్థను విద్యాశాఖ మంత్రి శ్రీ భవనం వెంకటరామరెడ్డి రవీంద్రభారతిలో ప్రారంభించారు. కళ ద్వారా సమాజ సేవ చేయడం నేటి మధ్య తరగతి విద్యావంతుల, ఉద్యోగుల బాధ్యత అన్నారు విద్యామంత్రి. తగినంత జీవనోపాధి ఉన్న ఉద్యోగులు గ్రామాలకు వెళ్ళి సాంస్కృతిక కార్యకలాపాలతో గ్రామీణులకు విజ్ఞానం, వినోదం చేకూర్చాలని ఆయన సలహా యిచ్చారు. ముఖ్యఅతిథి శ్రీ జె. వీరాస్వామి తమ ప్రసంగంలో విశ్వమానవ సౌభ్రాత్రానికి, కులమత నిర్మూలనకు తోడ్పడే రచనలు విరివిగా రావాలన్నారు. శ్రీ వి. వి. సత్యనారాయణ అధ్యక్షత వహించారు. సాంస్కృతిక సంస్థల ప్రాముఖ్యాన్ని గురించి శ్రీ నెమిలికొండ రామచంద్రరావు వివరించారు. వర్ధమాన సినీతార కుమారిమాధవి ప్రత్యేక సంచిక ఆవిష్కరించారు. తర్వాత వినోద కార్యక్రమం జరిగింది.

ఉపశ్రుతి :


"తెలుగు మీడియంలోకి విద్యార్థులను ఆకర్షించడానికి ఏమి చేయాలో చెప్పండని విద్యామంత్రిగారే అడుగుతున్నారేమిటి?" అని ప్రశ్నించాడొక శ్రోత తెలుగు శిక్షణ శిబిరం ప్రారంభోత్సవంలో నన్ను. "దానికి ఒక్కటే గోసాంయిచిట్కా. మన దేశంలో ఇంగ్లీషును ప్రోత్సహించడానికి ఇంగ్లీషువాడు ఏం చేశాడు. ఉద్యోగాలు ఇంగ్లీషు చదువుకున్న వాళ్ళకే అన్నాడు. అలాగే తెలుగు మీడియం వారికి నౌకరీలు ఇవ్వండి. మూక ఉమ్మడిగా తెలుగు మీడియంలోకి ఊడిపడరూ?" అన్నాడు మరొక శ్రోత. "ఈ సంగతి మంత్రిగారికి తెలియదనా?" అని ఇంకొక శ్రోత అన్నాడు.

యువతరం

'బి.కామ్' అయిన డి. యల్. యన్. శర్మకి సాహిత్యమన్నా సంగీతం అన్నా మహాయిష్టం. కాని వీటిలో యింకా ప్రతిభ సంపాదించుకోలేదు. కాని నాటకాలంటే మాత్రం "యిక వదిలిపెట్టడు"- వాళ్ళ వూరు చిత్తూరు నుంచి బెజవాడ వస్తూనే మొట్టమొదట నాటకాలు ప్రదర్శించబడే హనుమంతరాయ గ్రంథాలయం వేదిక సందర్శించాడు.

నాటకాల్లో వేషాలు వేసి బహుమతులు సంపాదించుకున్న శర్మ "జీరోలైన హీరోలు-అరదండాలు -మంచంమీద మనిషి - లంచం - లాంటి చాలా నాటకాలలో పాత్రలను పోషించాడు.

-పూర్వపు రాజకీయవేత్తలు అంటే గౌరవం- యిప్పటి పొలిటీషియన్సంటే అసహ్యం — నేటి యువతరం ఎక్కువ పగటి కలల్లో తేలియాడుతూ, సంస్కృతిని సంప్రదాయాన్ని మరచిపోతున్నది- యిక అమ్మాయిలు కొందరు అందాలపోటీలకు వెళ్తున్నట్లు అలంకరించుకు — సినిమా తారల్లాగ ముస్తాబై కాలేజీలకు వచ్చి అబ్బాయిల్ని చెడగొడుతున్నారు — లాంటి అభిప్రాయాలున్న యీ యువకుడు అమ్మాయిలను వేళాకోళంచేస్తూ వెంటపడే అలవాటు లేదన్నాడు- మద్యపానం విషయంలో మాత్రం శర్మ మొరార్జీగారి భక్తుడు- ఇక మతం ఆచారాలు లాంటి విషయాలలో, కొన్నింటిని గొప్ప



గౌరవిస్తాడు. "ఉపనయనం" చేసుకోవడంవల్ల ఎన్నో లాభాలుంటాయి. యువకులైన బ్రాహ్మలకి-సంధ్యావందనం వల్ల మనస్సుకి, శరీరానికి వ్యాయామం లభిస్తుంది అంటాడు శర్మ.

సంగీతం అంటే యిష్టం. రేడియోలో సినిమా పాటలు వింటాడు కాని, ఆ పాటలలో "బూతు" మాటలు రావే కపులంటే మండి పడతాడు.

"ముద్దులు" అవీ సినిమాల్లో పెట్టొచ్చుమని-ప్రభుత్వం సెన్సారు రూల్సు మార్చింది- ఇది అన్యాయం-అక్రమం అని చాలా బాధపడ్డాడు శర్మ. అద్వానీగారు కేంద్రం నుంచి ముద్దులు అంగీకరించితే- చాలా సినిమాలు తయారవ్వే మద్రాసు కేంద్రం నుంచి ఎమ్. జి. ఆర్. "ముద్దు"కు వ్యతిరేకంగా ఉద్యమం చేస్తానన్నాడు -సినిమాలు బాగుపడేలా లేవు - అని విచారించిన డి. లక్ష్మీనారాయణ శర్మకి "మరో చరిత్ర" సినిమా యీ మధ్య చిత్రాలలో బాగా నచ్చింది

అమ్మాయిల అంతర్ధానం !

తమిళనాడు నుంచి ఉత్తర పవిత్ర భారత దేశానికి అమ్మాయిలు యిటీవల కాస్త ఎక్కువగా ఎగుమతి అవుతున్నారట బొంబాయి, అహ్మదాబాదు మొదలైన పూళ్ళలో పని పిల్లలుగా వీరిని వుపయోగించు కుంటున్నారట. అంతేగాక యీ పిల్లలలో అందమైన వారిని అన్నిటికి పనికి వచ్చేలా కూడా అమ్ముతున్నారట. ఇటీవల సేలంకు చెందిన 16 ఏళ్ళ పార్వతి. ఆమె పక్కింటమ్మాయి 18 ఏళ్ళ ముత్తు. మెట్టూరుకు చెందిన 19 ఏళ్ళ సరయు అనే అమ్మాయి కనబడటం లేదని పోలీసులకు రిపోర్టులు వచ్చాయట. సరసు భర్త పొలం నుంచి తిరిగొచ్చేసరికి యిల్లు తాళం వేసివుందట. లోపల పిల్లలున్నారట తాళం పగ లేసిచూస్తే 'ఎన్ని సమ్మిన మూడున్నర వేల రూపాయలతో, పన్నెండున్నర వవున్ల బంగారంతో తన భార్య సరసు పత్తా లేనట్లు తేలిందట.

అత్యవసర పరిస్థితిలో అత్యాచారం

ఎమర్జన్సీ కాలంలో జరిగిన అక్రమాలను విచారించె పర్యాలలో మద్రాసులో అనంత నారాయణన్ అనే జడ్జి విచారణలో 20 ఏళ్ళ పూంగావనమ్ అనే అమ్మాయి ఘోరున ఏడుస్తూ పోలీసులు తనతల్లిని బావబాది పోలీసుస్టేషనుకు తీసుకుపోయారని అనక తనను తీసుకు వెళ్ళి పోలీసు స్టేషను పక్కనున్న వోయింట్లో పెట్టి ప్రతి రాత్రి లెక్కకు మీరినంతమంది పోలీసులు వచ్చి తన ననుభవించేరనీ, అలాగ నెల్లాళ్ళదు పైగానే తనను పోలీసులందరూ అనుభవించారనీ చెప్పిందట. దక్షిణ అర్కాటు ఎరంజి గ్రామానికి చెందిన 40 ఏళ్ళ నాగమ్మ అనే ఆమెకూతురట పూంగావనం, తొకత్తూరు పోలీసుస్టేషనులోనట యీ ఘోరం జరిగింది.

ఫైళ్ళని డైరి

ప్రధమ విరోధి !

జనతా ప్రభుత్వానికి ఇందిరాగాంధి ప్రధమ విరోధి అనీ, ప్రజలలో యీ నాటికి ఆమెకు పలుకుబడివున్నదని, పార్లమెంటులోనూ, రాజ్య సభలో కూడా ఆవిడ నారాధించేవారు అధిక సంఖ్యలో వున్నారని, మళ్ళీ దేశం ఆవిడ చేతిలోకి ఎప్పుడు తీసుకుంటుందో ఏవిధోనని లండన్‌లో భారతప్రధాని అన్నారట. అదలా వుంచి. ఇందిరాగాంధి ఎమర్జన్సీలో చేసిన అక్రమాలకు. అరాజకాలకూ నిశ్చయంగా శిక్ష అనుభవించేతీరుందనీ. నీతి శాస్త్రానికి ఆమె అతీతురాలుకాదని, అవనివ్వమనీ కూడా భారత ప్రధాని దేశాయ్ లండన్‌లో అన్నారట.

బళ్ళమీద సైకిళ్ళు !

మన దేశంలో కూరగాయలు బళ్ళల్లో వేసుకుని యింటింటికి తిరిగి అమ్మినట్లు చైనా దేశంలో బళ్ళమీద సైకిళ్ళు వేసుకుని వీధి వీధి తిరుగుతూ సైకిళ్ళు కావాలా. సైకిళ్ళు అని అమ్ముతారట. ఏవిటి ! తెలుగులో నే !! ఛుప్...నోటొక్క్... ఇంతకి పావలా కెన్ని సైకిళ్ళో అక్కడట.

ఆరోగ్య మంత్రి ఆకస్మిక తనిఖీ !

తమిళనాడు రాష్ట్ర ఆరోగ్య శాఖమంత్రి సవుందరరాజన్ వున్నట్టుండి మొన్న ఏదో తేదిన ప్రభుత్వ ఆసుపత్రులను పరిశీలించారట రాయపేట ఆసుపత్రికి తెలతెల వారుతుండగా ఆయన వెళ్ళే సరికి డ్యూటీలో నర్సుచక్కగా కూర్చున్న స్థితిలో నిద్రపోతూండడం చూసి ఆమెను సస్పెండు చేశారట. లీవు పెట్టకుండా, పనికి రాని డాక్టరు జ్ఞానకురుబరన్నును కూడా సస్పెండు చేశారట. వరుసగా మద్రాసులోని ప్రభుత్వ ఆసుపత్రులన్నీ చకచక తిరిగి బోల్డుమందిని సస్పెండు చేసేశారట, తేదీ అయిపోయిన మందులను పారెయ్యకుండా అట్టే పెట్టినందుకు తత్సంబంధమైన డాక్టర్లనుకూడా ఆయన సస్పెండు చేశారట.

రైల్లో రక్తం !

కృష్ణాఎక్స్‌ప్రెస్‌లో బోగీలో కిటికీవారగా కూర్చున్న ఒకామె చేతిమీద బోల్డు రక్తం పడేసరికి ఆమె వులిక్కిపడిందట. దాంతో పక్కనున్నవాళ్ళు రైలాపేశారట గొలుసులాగి. ఏవిటీ ఆశ్చర్యం అని చూస్తే పైన బల్లమీద పడుకున్న ఒకతని నోట్లోంచి ముక్కులోంచి చెవుల్లోంచి నెత్తురు ధారగా కారుతోందట.

వ్యాపార నైపుణ్యం !


ఏ విదేశం నుంచైనా జపాను దేశానికి ఏ కొత్తవస్తువైనా దిగుమతి అయితే ఆ వస్తువును విప్పదీసి, దాని భాగాలను. విషయాలను పరిశీలించి అలాంటి వస్తువే, అంతకన్నా మంచిది తయారు చేసే పరిశోధనలు వెంటనే ఆ దేశపు వ్యాపార నిపుణులు ఆలోచించేస్తారట.

రోజురోజుకీ పెరుగుతున్న టార్జాన్ మోజు

ప్రపంచంలో టార్జాన్ కథలు పుట్టి యిప్పటికి అరవైనాలుగేళ్ళయ్యిందట 15 మంది హీరోలు నటించిన నలభై విదేశీ టార్జాను సినిమాలు విడుదలయ్యాయిటిప్పటి వరకూ. అదే గాక ప్రపంచ భాషల్లో యీ టార్జాను కథలు కొన్ని వేల సంఖ్యలో వస్తున్నాయట ఏటికి యీ టార్జాను కథలు ప్రపంచ భాషలలో ఇరవై లక్షల కాపీ లమ్ముడు పోతున్నాయట, అయినా యీ టార్జాను కథలంటే మోజు రోజు రోజుకీ జనానికి పెరుగుతూనే వుందట.

ఇద్దరి ప్రాణాల్ని బలిగొన్న టౌన్ బస్సు

సేలం కొండలాం పట్టికి చెందిన అర్ముగం అనే ఆయన కూతురు 22 ఏళ్ళ కావేరి అయిదేళ్ళ క్రితం తన భర్తతో పోట్లాడి, తల్లి యింట్లోనే వుంటూ ఎదురింటి ముందు టీషాపు పెట్టుకున్న బాలాజీతో రహస్య సంబంధం పెట్టుకుని. ఆనక బాహాటంగా భార్యలా అతనితో కలిసివుంటోందట. మొన్న పదిహేడో తేదీ తెల్లవారు ఝామున వారిద్దరూ తెలిసిన వారింటి పెళ్ళికి వెళ్ళి తిరిగి వస్తుండగా టవును బస్సు మోదిందట. దాంతో యిద్దరూ అక్కడి కక్కడే చనిపోయారట. ●



ఆఫీసునుంచి బాగా అలసిపోయి ఇల్లు చేరేడు అతను. కాసేపు బయటికి వెళ్ళి గాలి పీల్చి రావాలనిపించింది. మొహం కడుక్కొని, బట్టలు మార్చుకుని జోళ్ళు వేసుకుంటూ వుండగా వంట గదిలో నుంచి చేతులు తుడుచుకుంటూ ఆమె వచ్చింది. ఆమె వెనుకనే కమ్మటి వంటకాల వాసన కూడా వచ్చింది. వాసికాఘటాన్ని గాక ఆ వాసన అతని నోటిలో గమ్మలారించింది.

'బయటికి వెళ్తున్నారా?' అని అడిగింది ఆమె.

'ఏం వెళ్ళకూడదా?' అన్నాడతను.

'వెళ్ళొచ్చు. త్వరగా వస్తారుగా?'

'ఆలస్యంగా రాకూడదా?'

'రావచ్చు: కాని త్వరగా వస్తే బావుండని అడిగాను.'

'త్వరగా ఎందుకు రావాలి?'

'నేను రమ్మంటున్నాను గనుక.'

'అదే నీవు ఎందుకు రమ్మంటున్నావని అడుగుతు.'

'అబ్బ ప్రతివిషయానికీ ప్రశ్నలో నిల్చి చెండాడుతారు.'

'అది నా ప్రశ్నకి సమాధానమా?'

'రొయ్యలు తెచ్చుకున్నాము, వేపుడు చేసాను. త్వరగా మీరు తిరిగి వస్తే అందరం కూర్చుని సరదాగా భోజనం చేద్దామని నా ఉద్దేశ్యం' అంది.


ఆ మాటకి అతను మౌనంగా వుండి పోయేడు. రొయ్యల వేపుడు అంటే అతను బాగా ఇష్టపడుతాడు. ఒకొకడికి ఒకొక్కటంటే బాగా ఇష్టం. అతని ఆఫీసరుకి స్టాఫుని ఏడిపించటమంటే ఎంతో ఇష్టం. ప్రతి దానికి మెలికలు పెట్టి వేధిస్తాడు. మనిషి ఎదురవగానే ఎలాగ సాధించాలా అని ఆలోచనలు చేస్తాడు. మాటలో చిత్రవధ చేస్తాడు. అతను ఆ ఆఫీసరుకి పర్సనల్ సెక్రటరీ. అందువలన ఆ ఆఫీసరు ఎలాగ స్టాఫుని ఏడిపించి ఆ తర్వాత వెర్రి ఆనందంతో కిసకిసలాడతాడో అతనికి బాగా తెలుసు. ఇదంతా ఆ ఆఫీసరు ఎందుకలాగ చేస్తాడో అర్థంగాక తెగని ఆలోచనలు చేస్తాడతను. ఎంతగా ఆలోచించినా సమాధానం దొరకదు.

బయటికి వచ్చి వీధిలో పడ్డాడతను.

సాయంత్రపు నీరెండ పల్చగా ఎర్రగా వుంది. గాలి అసలు ఆడటంలేదు. వీధులన్నీ ఉక్కుమయంగా వున్నాయి. ముహాలు

ప్రశ్న

పాలడుగు వేంకటేశ్వరరావు



ప్రేలాడదీసుకుని భయం భయంగా పోతున్నారు జనం. ఉక్కగావుంది; అసహ్యంగా వుంది. బరువుగాఅన్పిస్తుంది. సెంటర్లో జనం పల్చగావున్నారు. అందరి కళ్ళు ఎర్రగా అన్పిస్తున్నాయి. భయం భయంగా చూస్తున్నారు.

అంతలోనే హడావుడి జరిగింది.

అయిదారుగురు మనుషులు ప్రక్కనున్న సందునించి పరుగెత్తుకుని వచ్చారు. వాళ్ళ చేతుల్లో కర్రలు వున్నాయి. అందులో ఒకడు సెంటర్లో నిలబడివున్న ఒకమనిషిని రెక్కలు విరిచి పట్టుకున్నాడు మిగిలిన వాళ్ళుకర్రలతో ఆ మనిషినికసితీరాకొట్టారు. జనం అందరూ చూస్తూనే వున్నారు. క్షణాల్లో అంతా జరిగి పోయింది కొట్టిన మనుషులు అందరూ చూస్తువుండగానే పరిగెత్తి మాయమయ్యారు.

అతని తల చిట్లింది. నోటినించి రక్తం ఎర్రగా కారుతోంది చేతులు, భుజాలు దెబ్బలకి వాచి కదుములు కట్టాయి.

'అరె!'

'అరెరె!'

'అయ్యో!'


అంటూ ఆశ్చర్యపడిపోయిన జనాలు అడుగుకూడా ముందుకివెయ్యలేక పోయేరు. దెబ్బలు తిన్న ఆ మనిషి దులుపుకుని వెళ్ళిపోతూ 'అతనికి' ఎదురయ్యేడు. వాచి వుబ్బిన మొహం ఆరి ఎర్రగా గడ్డకట్టిన రక్తం—భయంకరంగా దారుణంగా అన్పించింది.

'ఎందుకు?' అని అడిగాడు ఆ మనిషిని ఆపి.

ఆ మనిషి ఆగి భయంకరంగాచూశాడు.

'వాళ్ళు అందరు కల్సి నిన్ను పక్కడ్ని చేసి ఎందుకలాగ కొట్టారు?'' ఆ మనిషి కసిగా కాండ్రించి వూశాడు. అతన్ని కరారా నమిలి మింగేసేటట్టుగాచూశాడు. ఆ కళ్ళనిండా ఎర్రదనం కన్పించింది. ఆ మనిషి మారు మాట్లాడకుండా చకచకా వెళ్ళిపోయాడు

ప్రశ్న అన్నది విషయ విశేషానికి ఆధారమే. కాని అన్ని ప్రశ్నలూ సమాధానాలకి అర్హత పొందలేవు. అది అడిగేవాడికి



తులసి మహిమ

తులసి లక్ష్మీదేవి అంశం వల్ల ఏర్పడిందని చెప్తారు. అందువల్లనే అది విష్ణుదేవునికి మిక్కిలి ప్రియమైనది. బిల్వం శివపూజకులకు మాత్రమే పనికి వస్తుంది. కాని తులసి మతత్రయం వారికీ పూజనీయమైనది. ప్రాచీన సంప్రదాయం, ఆచారాలు పాటించే ప్రతి గృహంలోను తులసి చెట్టు ఉంటుంది.

ఇంటికి ముందుండే అంగణంలోనూ, ముందు, వెనుక ఉండే మధ్య భాగంలోనో, వెనుక భాగంలోనే గాని కలిగో తులసి కోట కట్టించి, అందులో తులసి మొక్కను నాటి అక్కడ దీపారాధన చేసి, పూజ చేసి నీరు పోస్తూ దానిని పెంచుతారు. కొందరు ఇత్తడితోను, శ్రీమంతులు వెండితోను తులసి కోటలను తయారు చేయించి, తాము కోరినచోట్ల వాటిని ఉంచుతూ పూజించడం ఉన్నది.

దేవాలయాల్లో తీర్థప్రసాదంలో తులసీ తీర్థమును ఇవ్వడం ఆచారం. గంగానదీ జలానికి ఎంత పవిత్రత ఉన్నదో తులసి తీర్థానికి అంత పవిత్రత ఉంది. అది ఆరోగ్యకరమైనది కూడా.

తులసిచెట్టు గాలి తగిలినంతమేర దోమలు మొదలైన క్రిమి కీటకాలు, తేళ్ళు, పాములు చేరవు. తులసీ దళము, తులసి తీర్థము జీర్ణరోగాన్ని నివారిస్తాయి. ఇప్పుడు కోర్టులలో భగవద్గీత, కొరాను, బైబిలు ప్రమాణం చేసి చెప్పుతూ ఉన్నట్లే మునుపు మద్రాసు హైకోర్టు మొదలైన న్యాయస్థానాలలో తులసి తీర్థం పట్టుకొని "సత్యమే చెప్తున్నాను" అని ప్రమాణం చేయించడం ఉండేదట! ఆ పద్ధతి యిప్పుడు మారిపోయింది.

"యన్మూలే సర్వ తీర్థాని
యన్మధ్యే సర్వ దేవతాః,
యదగ్రే సర్వ వేదాశ్చ
తులసీం తాం నమామ్యహమ్."

అనే శ్లోకాన్ని బట్టి సర్వతీర్థాలు, సర్వ దేవతలు, సమస్త వేదాలు తులసిలో నెలవున్నట్లు మనపూర్వుల విశ్వాసంగా తెలుస్తున్నది.

దంతధావనానికి పుల్ల విరిచేటందుకు వేపచెట్టును కూడా ప్రార్థించాలిట! పూజ కోసం చెట్టునుంచి తులసీ దళాలను తుంచేటప్పుడు ప్రార్థించకుండా ఉండడం భావ్యం కాదుకదా!

ఆ ప్రార్థనా శ్లోకాన్ని వినండి—

'తులస్యమృత సంభూతే
సదా త్వం కేశవ ప్రియా,
కేశవార్థం లునామి త్వాం
వరదా భవ శోభనే!'

ఓ తులసీ! నీవు అమృతాంశం వల్ల పుట్టినదానవు. నీయందు విష్ణువుకు ఎంతో ప్రియం. ఆ విష్ణువును పూజించడానికే నీ యొక్క దళాలను కోస్తున్నాను. తప్పుగా భావించక నన్ను అనుగ్రహించు—అని దీని అభిప్రాయం ★

చెప్పేవాడికి గల పరస్పర తారతమ్యాన్ని బట్టి వుంటుంది. ఆ మనిషి ఆ ప్రశ్నలన్నిట్నీ దులిపేసుకొని వెళ్ళి పోయాడు. కాని ఆఫీసరు వేసిన ప్రశ్నల్ని అలాగే దులిపేసుకొని వెళ్ళిపోగలడా అతని క్రింద పని చేసే స్టాఫ్?

అతని మనసు అహోకలాగ అయి పోయింది.

అవమానంతో, అతను క్రుంగిపోయాడు

లజ్జతో అతని శిరస్సు వాలిపోయింది

ఎందుకూ అవమానమూ, లజ్జా?

అతని ఎదుటే అంత ఘోరం జరిగి పోయింది. హింస విశృంఖల విహారం చేసింది. అందుకు అతను కారకుడా? అతనికి ఏమిటి సంబంధం? జరిగిన దారుణాన్ని ప్రత్యక్ష సాక్షిగా అతను వుండటమే ఆ సంబంధం.

అయితే ?!

ప్రశ్న

అయినా కూడా — అవమానమూ. లజ్జా.

నేరంగా అన్పించింది.

సిగ్గుగానూ అన్పించింది.

తల వంచుకుని సాగిపోయాడు.

క్షణాల్లో అంతా జరిగిపోయింది. క్షణాలతోనే మరలా మామూలుగానే సాగిపోతూ వుంది అంతా మామూలుగానే జరిగిపోతూ వుంది అందరూ ఎవరి పనుల మీద వారు పోయివస్తూనే వున్నారు.

దుమ్ము దుమ్ముగా, వుంది, దుర్భరంగా వుంది.

ఆ దుమ్ము నించి దూరంగా సాగి పోయాడు అతను.

దూరంగా వూరినుంచి దూరంగా వెళ్ళి పోయాడు. వూరి బయట చెరువు కట్ట ఎక్కాడు. దూరంగా రోడ్డుమీద రొద. కార్లు, లారీలు, బస్సులు శబ్దం చేసుకుంటూ వెళ్తున్నాయి.

చెరువునిండా నీరు వుంది.

నీరు స్వచ్ఛంగా నిర్మలంగా వుంది.

ఆ నీళ్ళలో చేపలు ఈదులాడుతున్నాయి.

చిన్నవి పెద్దవి చేపలు! తోకాడించుకుంటూ విలాసంగా విహరిస్తున్నాయి.

కాని— అల్లంత దూరాన

నీళ్ళలో నిలబడి

నిశ్చల యోగి పుంగవుడిలాగా!

కర్మిష్టి మొహం పెట్టి

దగ్గరకి వచ్చిన ఆ చేపన్ని గుటకాయ స్వాహా చేస్తున్నది ఒక కొంగ

నిర్దయగా, నిర్భయంగా అది తన పని సాగించుకుంటున్నది

'ఉష్' కసిగా అరిచి చేతులు వూపాడతను?

ఏందుకు ?

ఆ కొంగ ఎగిరింది అంతలికి పోయి ఆ చివరి ఒడ్డున వాలింది. నీళ్ళలోనిల్చింది. తన పని తాను చేసుకుంటు పోతున్నది.

కసిగా పళ్ళు కొరుక్కున్నాడతను.

అవమానంతో తల వంచుకున్నాడు. తన చేతకాని తనాన్కి సిగ్గు పడ్డాడు.

అక్కడ నిలబడలేక పోయాడు.

చెరువు కట్టు దిగి దూరంగా నడిచాడు.

ఒక చెట్టు వుంది. అది బోసిగా వుంది. ఏక్కడో ఒకటిలరా ఆకులు మిలిగివున్నాయి. వెనక కాళ్లమీద నిలబడి ఆ మిగిలిన ఆకుల్ని అందుకుని త్రెంపి తింటూ వుంది ఒక మేక పిల్ల. ఆ చెట్టు గిలగిల లాడుతూ వున్నట్టుగా వూగింది

ఆ పక్కనే బల్లపరుపు బండ వుంది.

ఆ బండమీద నడుంవాల్చి తల క్రింద చేతులు పెట్టుకుని పడుకున్నాడు, అతను. పైకి ఆకాశంలోకి చూశాడు నల్లటి మబ్బు తునకలు పరుగు పెడుతున్నాయి. వాట్ని తరుము కుంటు కసిగా వెంబడిస్తున్నది గాలి.

భూమి మీద ఉక్కగా వుంది.

బిరింప రింతంతగా వుంది.

అంతలోనే—

'మే ! మే.'

హృదయ విదారకమయిన అరుపు.

అతను లేచి కూర్చున్నాడు.

ఒక అడవి కుక్క క్రూరంగా చూస్తూ నిలబడి వుంది.

ఆ కుక్క అతను చూస్తు వుండగానే ఆ మేకపిల్ల మీదికి దూకింది.

అంతలోనె మేకను పట్టుకుని కోరలతో చీల్చింది. బొళ బొళా ఎర్రగా రక్తం జారింది. ఎర్రటి కండ బయటికి వచ్చింది.

మే... మె.

ఆర్తనాదం చేసింది- మేక. గిలగిలలాడి త్రేలాడింది.

'ఛీ... ఛీ... హేయ్' గట్టిగా అరిచాడు అతను కళ్ళు పెద్దవి కమ్మాయి మేకను ఈడ్చుకొని కుక్క పొదల్లోకి మాయ మయింది.

క్షణాల్లో అంతా నిశ్శబ్దంగా ప్రశాం గా అయింది.

ఏందుకు!?

కసిగా పళ్ళు నూరాడతను.

అవమానంతో తల వంచుకున్నాడు.

సిగ్గుతో కుంగి పోయాడు

నీరసంగా మిగిలిపోయాడు

ఎర్రని ఎరుపు ఆకాశం ఎర్రగా అయింది కాసేపటిలోనే ఆ ఎరుపు మాయ మయింది. ఆ ఎరుపుని చీకటి మింగేసింది -నల్లని చీకటి ప్రపంచాన్ని ఆక్రమించింది.

అతని గుండెలు గుబగుబ లాడాయి: అతను లేచేడు.

చెరువుమీద ప్రశాంతంగా వుంది. నీళ్ళు నిశ్చలంగా వున్నాయి ఆ నీళ్లలో నిలబడి వున్న కొంగ చీకటో తెల్ల తెల్లగా కనిపించింది.

అతను వూళ్ళోకి వచ్చాడు.

బజార్లో జనం కిక్కిరిసి వున్నారు. ఉక్కగా వుంది దుమ్ము అసహ్యం. భయం అన్పించింది. గబగబ నడిచేడు. మనుషుల మధ్య నుంచి సందు చేసుకుంటూ నడిచేడు

ఇల్లు చేరేడు

ఇంట్లో దీపం వెలుగుతూ వుంది.

అతని కోసం ఎదురు చూస్తూ వుంది ఆమె.

'వచ్చారా?' అంది ఆమె. ఆ పలక రింపులో నిర్వం వుంది.

'ఏం రాకూడదా?'

'అదికాదు. ఆలస్యం అయిందేమని?'

'ఆలస్యం అవకూడదా?'

'ఎందుకవగూడదు? అందుకే ఇలాగ యింది !'

'ఎలాగయింది ?'

'మీ కోసం ఎదురు చూస్తూ పరధ్యా నంగా వుండిన నన్ను, ఏమార్చి లోపల్కి చొరబడింది.'

'... ...'

'ఏవరా చొరబడిందని అడగరేం?'

'అడగకపోతే చెప్పనా?'

'ఎందుకా చెప్పను? అలాగ చొరబడిన ఆ కుక్క 'రొయ్యల వేపుడు' పూర్తిగా తినేసింది' విషాదంగా అంది ఆమె. అని నిట్టూర్చింది

అతను నిశ్చేష్టుడయాడు.

రొయ్యల వేపుడంటే అతనికెంతో ఇష్టం. అతనికెంతో ఇష్టమనే కోరి ఆమె ఆ కూర వండింది కాని అది నోటి దాకా రాకముందే కుక్కకి ఆహారమయింది.

అతను క్రుంగిపోయాడు!

నిశ్శబ్దంగా వుండిపోయాడు.

'లేవండి మరి' అందామె.

'ఎందుకు ?'

'ఇప్పటికే ఆలస్యమైంది. ఏ పచ్చడి తోనయినా కలుపుకుని నాలుగు మెతుకులు మింగాలిగా' అంది

అతను లేవలేదు కాని—

అతని ఎడమచేతిమీద మ్రుయమంది.

అనియంత్రితంగానే కుడి చేతో అక్కడ ఛళ్ళుమని కొట్టాడు దీపం వెలుగులో అరిచేతిని చూసుకున్నాడు. అరిచేతిని ఎర్రగ రక్తం మరక మరక మధ్య చచ్చిపడివున్న దోమ వుంగిపుడు. అది జరగటాన్కి క్షణం పట్టలేదు

ఆ దోమ తనని ఎందుకు కుట్టింది ?

దాన్ని తను ఎందుకు కొట్టాడు ?


అది ఎందుకు చావాలి ?

ఇది పాపమా ? అయితే ఆ బాధ్యత ఎవరిది ? అందుకు కారణమేమిటి ? ఈ కార్యకారణ సంబంధమేమిటి ? ఇది ఇలాగ జరగటం ఏందుకు ?

అవును, ఎందుకు ?

ఏందుకో ?!

అతనికి – ప్రశ్న మిగిలింది. అందుకే అతను అవమానంతో క్రుంగిపోయేడు. సిగ్గుపడి తల వంచుకున్నాడు







వేడ్డా

ప్రతాప రవిశంకర్

మ్యాట్నీ వదిలారు.

థియేటర్లోనించి జిడ్డు మొహాలతో బయటికి వచ్చారు ముగ్గురు మిత్రులు. ప్యాంటుజేబుల్లోనించి కర్చీఫ్‌లను బయటకు తీసి మొహాలను తుడుచుకున్నారు. వెనుకనించి వస్తున్న మనుషులు వాళ్ళని నెట్టుకుంటూ పోతున్నారు

అప్పటికి ఆ సినిమా రిలీజయి వారం రోజులే అయింది కలెక్షన్ ఫుల్‌గా వుంది. రిజర్వ్ చేసుకుంటే తప్ప సినిమాకు వెళ్లడం కుదరడంలేదు సినిమా రిలీజయినరోజే బ్రహ్మాండంగా వుందనే పేరు వచ్చింది. అందరూ ఆ సినిమాని కొట్టుకొని మరీ వెళ్ళి చూస్తున్నారు.

వాళ్ళు ముగ్గురూ ఓ ఐదునిమిషాల తర్వాత రోడ్డుమీదికి వచ్చారు

"బస్సుకోసం వెయిట్ చేద్దామా?" అన్నాడు రమాకాంత్.

"బస్సుకోసమా? ఈ టైములో బస్సు ఎక్కామంటే ఆ ఖర్మం ఆయింగా వచ్చిపోతామురా" నవ్వుతూ అన్నాడు శశిధర్.

"మరేంచేద్దాం?"

"మనవాళ్ళు ఇక్కడకు దగ్గరేగా, నడిచి వెడదాం పదండి" అన్నాడు రామకృష్ణ.

"సరే మీ ఇష్టం" అని ముందుకు కదిలాడు రమాకాంత్

ముగ్గురూ రోడ్డుకు చివరగా నడుస్తున్నారు.

సినిమా జనంతో రోడ్డు క్రిక్కిరిసి పోయింది ట్రాఫిక్ ఆగిపోయింది

"ఈ కలెక్షన్ చూస్తుంటే పిక్చర్ వందరోజులు తప్పకుండా ఆడుతుందని పిస్తోంది" అన్నాడు రామకృష్ణ.

"వందరోజులు డెఫినెట్‌గా ఆడుతుందోయ్ ... నా ఐడియాలో ఇంకా ఎక్కువ రోజులు ఆడుతుందని.. ఈ ఇయర్‌లో ఇంతటిసినిమా రాలేదు" అన్నాడు రమాకాంత్.

"కొత్తవాడయినా భాస్కర్ బాగా చేశాడురా ఇంత బాగా చేస్తాడని నేను ఎక్స్‌పెక్ట్ చెయ్యలేదు" శశిధర్ అన్నాడు.


"ఐనా పిక్చర్ కూడా నీట్‌గా వుంది. హీరో డామినేషన్ బాగా కనిపిస్తోంది. ఆ మూర్ఛ వచ్చినప్పుడు యాక్షన్ సూపర్బ్. నిజంగా మూర్ఛవచ్చినవాడిలా యాక్టు చేశాడు. ఈ సినిమాలో ఆ సీన్ "హైలైట్" మూర్ఛ సీనుకు మెచ్చుకుంటూ అన్నాడురమాకాంత్

"ఆ ఒక్క సీనుకై ఎంత డబ్బు ఇచ్చినా దండగలేదు. చాలా నాచురల్‌గా చేశాడు. బహుశ ఈ ఏడాది భాస్కర్ ఉత్తమ నటుడిగా రావచ్చు" ఆశా భావాన్ని వ్యక్తం చేశాడు శశిధర్...

"తప్పకుండా వస్తుంది .. ఇందులో డవుట్ లేదు... అసలు మూర్ఛ వచ్చిన వాడిలా యాక్టు చెయ్యడం ఎంత కష్టం? ఐనాసరే అదరగొట్టేశాడు .. హాలంతా చప్పట్లు ఏమయినా ఈ సినిమా యింకో సారి చూడాలి" అన్నాడు రామకృష్ణ.


"వెళ్ళేటప్పుడు నాక్కూడా చెప్పరోయ్ మంచివాడా వనామ" అన్నాడు శశిధర్.

ప్రకృతి రహస్యం కనుగొనబడింది!



ఇది సహజంగా, మృదువుగా
మీ వంటి ఛాయను పెంపొందిస్తుంది

చర్మానికి నలుపుదనం ఎలా సంక్రమిస్తుంది.



మీ చర్మం లోపల మెలానిన్ అనే ఒక పదార్థముంది. ఇది ఎంత హెచ్చుగా ఉంటే మనుషులు అంత నల్లగా ఉంటారు. మీరు ఎండలోకి వెళ్ళినపుడల్లా, అల్ట్రావయొలెట్ కిరణాలు మీ చర్మంలో ప్రవేశించి మెలానిన్‌ను మరింత పెంచుతాయి.

వంటి ఛాయను పెంచడానికి పురాతన పద్ధతి ఏదైనా ఉందా?

వందలాది సంవత్సరాలుగా, ఆడవారు— శెనగపిండి, పాలమీగడ, నిమ్మరసం, గ్లిసరిన్, ఇంకా ఏవేవో ఉపయోగిస్తూ వస్తున్నారు. వీటి మూలంగా చర్మం మెత్తబడి కొన్ని మెరవచ్చు; అంతేగాని చర్మాన్ని నిజంగా ఎర్రగా చెయలేవు. మరొక తెగకు చెందినవి బ్లీచింగ్ పదార్థాలు. ఇవి ఎంత హానికరమైనవో వేరే చెప్పనక్కర్లేదు. అపురూపమైన మీ పట్టుబట్టల్ని మీరు బ్లీచ్ చేస్తారా? మీ చర్మం కూడా పట్టువలె నాజూకు అయినది. పట్టుకంటె అపురూపమైనది.

విజ్ఞాన విజయం!



ఫెయిర్ అండ్ లవ్‌లీ సహజంగా మృదువుగా తన పనిచేస్తుంది.

ఫెయిర్ అండ్ లవ్‌లీలో గల ఒక విటమిను, దానిని మీరు రాసుకొన్నపుడు, మీ చర్మంలో ప్రవేశించి, సహజంగా, మృదువుగా, సురక్షితంగా, మెలానిన్ వ్యాప్తిని వెనక్కు నెట్టుతుంది. దాంతో మీ చర్మం చూస్తుండగానే ఎర్రపడుతుంది. అంతేకాక, ఫెయిర్ అండ్ లవ్‌లీ మీ చర్మాన్ని ఎండ నుండి కూడా సంరక్షిస్తుంది. దీనిలోని ఒక పదార్థం ఎండలోని అల్ట్రావయొలెట్ కిరణాలను వడపోసి, వాటి మూలంగా మీ చర్మం మరింత నల్లబడకుండా ఆపుతుంది.

6 వారాలకు మీకే తేడా కనపడుతుంది!

ఫెయిర్ అండ్ లవ్‌లీని ఆరు వారాల పాటు నియమంగా వాడితే, మీతోపాటు ఇతర్లు కూడా మీ వంటి ఛాయలో మార్పును గుర్తిస్తారు.

ఫెయిర్ అండ్ లవ్‌లీ క్రీమ్ నల్ల చర్మాన్ని ఎర్రబరచడంతో పాటు ఇంకా చేస్తుంది.

ఫెయిర్ అండ్ లవ్‌లీ మీ చర్మానికి కోమలత్వాన్ని సువాసనను చేకూరుస్తుంది. రోజుకు కనీసం ఒకసారి వాడండి. రెండుసార్లు వాడితే మరీ మంచిది. నియమంగా వాడితే, మీ వంటి ఛాయ పెంపొందుతుంది, అలాగే ఉంటుంది, సహజంగా, మృదువుగా ఎరుపెక్కుతుంది.



ఫెయిర్ అండ్ లవ్‌లీ —నల్లని చర్మాన్ని ఎర్రబరచడం కోసం సున్నితమైన తీరు.



ఫెయిర్ అండ్ లవ్‌లీ నల్లని చర్మాన్ని ఎర్ర బరచడం కోసం సున్నితమైన తీరు

లింటాస్-FALOV.8-2315 TL

అప్పటికి ముగ్గురూ శంకర మఠం దగ్గరకు వచ్చారు సాయంత్రం కావడంవల్ల రోడ్లు బాగా సందడిగా వున్నాయి. రోడ్డు పక్కనే నిల్చుని చాలా మంది మాట్లాడుకుంటున్నారు.

"ఇక మనం విడిపోదాం" అన్నాడు రామకృష్ణ.

"సరే" అన్నాడు రమాకాంత్.

వాళ్ళు ఇంకా విడిపోలేదు. ఉన్నట్టుండి వాళ్ళకు కొంచెం దూరంలో నిల్చున్న ఓ మనిషి దబ్‌న కిందపడిపోయాడు. అందరూ అతని దగ్గరకు పరిగెత్తుకుంటూ వెళ్ళారు.

తేడా

అతన్ని లేవదీయ బోయారు. కానిఅతను లేవలేదు. గిలగిల కొట్టుకుంటున్నాడు... చేతులూ, కాళ్ళూ వణుకుతున్నాయి. భయంకరంగా అరుస్తున్నాడు.

"మూర్ఛ వచ్చినట్టుంది" ఎవరో అన్నారు జనంలోనించి...

"ఎవడో బిచ్చగాడిలా వున్నాడు" రమాకాంత్ అన్నాడు.

"నీళ్ళు తెచ్చి పోస్తే బావుండు" ఇంకెవరో అన్నారు...

"నీళ్ళా-దురుసార్ వీడికి దండగ ... నిజంగా మూర్ఛవస్తేగ ...ఒంటానటన... దొంగవెధవ ... వాడిని లేవదీసి నాలుగు కొట్టండి. అప్పుడు తెలుస్తుంది ఈ మూర్ఛలగోల ఏదో" విసురుగా అన్నాడు శశిధర్.

"నటనగాడు సార్ నిజంగా మూర్ఛలా వుంది" ఎవరో అన్నారు.

"మీకు తెలీదండీ వీడి సంగతి .. ఇవన్నీ వేషాలు, ఓ మూడు రోజుల క్రితం వీడు కోఠీ సెంటర్లో ఉన్నట్టుండి కిందపడిపోయాడు ఇట్లాగే అందరూ చేరారు. వాడి స్థితికి జాలిపడి తలా ఓ పైసా దానం చేసివెళ్ళారు. వాళ్ళు వెళ్ళగానే ఒకతను వీడి దగ్గరకు వచ్చాడు. "ఎం. కలెక్షనొచ్చిందిరా" అని అడిగాడు. "పెద్ద కలెక్షన్ లేదు... టేషన్ కాడయితే బావుంటుం" అన్నాడు వీడు. ఇద్దరూ కలిసి వెళ్ళిపోయారు" చెప్పాడు శశిధర్.

అందరూ నిజమా అన్నట్టు ఆ బిచ్చగాడివైపు చూశారు.

ఓ నిమిషం అక్కడే వుండి "రండిరా పోదాం" అని పిల్చాడు రమాకాంత్.

ముగ్గురూ అక్కడినించి ఇళ్ళకు కదిలారు.

మూర్ఛలవాడు పెద్దగా అరుస్తున్నాడు. —వాళ్ళు పట్టించుకోలేదు.

ఓ మూర్ఛవాడిగా సినీ హీరో ఓ యాభైనాలుగు సీకులతో ఉన్నట్టుండి కిందపడినట్టు నటిస్తే మురిసిపోతాడు మనిషి. కేవలం ఆ సీనుకే ఎంత డబ్బు ఇచ్చినా దండగ లేదనుకుంటాడు. కాని అదే మూర్ఛల వాడిలా పొట్టకూటి కోసం ఓ బిచ్చగాడు ఉన్నచోటునే చాలా సహజంగా పడిపోతే అతని కష్టం గమనించి కూడా పైసా ధర్మం చెయ్యడు మనిషి...

ఓ సినిమా నటుడూ, ఓ బిచ్చగాడూ ఒకే ఉద్దేశంతో నటిస్తూ జీవిస్తున్నారు... కాని-వారిద్దరి జీవితాల మధ్య తేడా — అంతులేనిది.

"మిస్టీరియస్ కాఫీ కప్"

ఇంద్రజాల ప్రదర్శనలు యివ్వడం విషయంలో కొన్ని సందర్భాలలో ప్రత్యేకంగా కొన్ని ప్రక్రియలు ప్రదర్శించవలసిన సందర్భం వచ్చినపుడు, రహస్యం దాచగల మన లోటి సోదరుడుకాని, లేదా ప్రాణమిత్రుడుకాని అసిస్టెంటుగా వుండడం ఎంతైనా అవసరం.

నేను, శశిధర్ చిన్నప్పటి నుంచీ, ఒకే బడిలో ఒకే హైస్కూల్లో, ఒకే కాలేజీలో కలిసే చదువుకుంటూ వచ్చి, మరీ బొత్తిగా ప్రతీ తరగతి పాసవుతూ వస్తే దిష్టి తగులుతుందని యిద్దరం చెరో క్లాసూ డింకీ కొట్టి (చెల్లుకు చెల్లు) కాలేజీ చదువు పూర్తి చేసుకుని డిగ్రీలు సంపాదించుకున్నాం.

నాకేమో చిన్నప్పటి నుంచే విద్యాంచ-రన్ లైఫ్ అంటే ఎంతో యిష్టం. ఏదో ఓ వస్తువు వెనక్కి దాచేసి "హాల్! మాయం!!" అంటుండే వాడిని.

మా యింట్లో ఏ వస్తువు పోయినా బాగుచేసినా కూడా మా నాన్నగార్కి నేనే ఫూర్లైక్ అవ్వడం ఓ విశేషం.

ఇకపోతే శశిధర్ నుంచి యాక్టర్, చిన్నప్పటినుంచే సినిమాలు చూడడం చేసి వాళ్ళని యిట్టే యిమిటేట్ చేసేవాడు.

నేనేమో అలి. యిలీ మాయం చేస్తానంటూ ఆఖరుకి మాజిక్కుల్లోకి దిగాను.

రాను రాను నేనేమో మాజిక్కు. శశిధరేమో మోనోయాక్టింగ్ బాగా డెవలప్ చేసుకుంటూ వచ్చాము.

మాయాజాలం మతి కట్టు

తర్వాత నేనెక్కడ ప్రదర్శనలిచ్చినా శశిధర్ నా మెయిన్ అసిస్టెంటుగా వుంటూ రావడంతో తననుపయోగించి చేసిన ప్రతి యింద్రజాల ప్రదర్శనలోనూ, వివిధ సన్నివేశాలు డ్రమెటైజ్ చెయ్యబడి ఎంతో రక్తి కట్టేవి.

అవి నేను కాలేజీలో ఫైనల్‌యియర్ డిగ్రీ చదువుతున్న రోజులు. ఇంకొక్క నెల రోజుల్లో పబ్లిక్ పరీక్షలనగా యూనివర్సిటీలో ఏదో స్టూడెంట్స్ సెమినార్ ఏర్పాటు చేశారు. సెమినార్‌లో పాల్గొనడానికి ప్రతికాలేజీ నుంచీ యిద్దరేసి స్టూడెంట్ డెలిగేట్సుని సెలక్టు చేశారు.

అదృష్టం కలిసిరావడం వల్ల మా కాలేజీ నుంచి నేనూ, శశిధర్ సెలెక్టు అయ్యాము.

సరే ముహూర్తానికి సెమినార్ రోజుకి మేమిద్దరం యూనివర్సిటీ చేరుకున్నాము.

బ్రహ్మాండమైన కాన్వొకేషన్ హాలులో సెమినార్ ఏర్పాటుచేశారు

విద్యార్థుల పాఠ్యపుస్తకాలు, సిలబస్, బోధనా పద్ధతి, పరీక్షలు నిర్వహించేవిధానం మొదలైన విషయాలపై సెమినార్ ఉదయపు సెషన్ పూర్తయి, మధ్యాహ్నపు సెషన్ మొదలయిన కాసేపటికి అందరూ

త్వరలో ప్రారంభం!

"రాగద్వేషాలు"

సుప్రసిద్ధ రచయిత్రి

మాధవపెద్ది పుణ్యశీలాప్రసాద్ రచన

—సం.

రా సేపు రిలాక్సు అయ్యారు. యథాలోగా సర్వర్లు, కప్పులలో కాఫీ అందరికీ సర్వు చెయ్యడం జరిగింది.

అందరు కాఫీ త్రాగుతూ, కబుర్లు చెప్పుకుంటున్న సమయంలో, సెమినార్ కన్వీనర్ అందర్నీ ఉద్దేశించి, "డియర్ ఫ్రెండ్స్, మనం ఉదయం నుంచి సెమినార్ డిస్కషన్సులో మునిగి బాగా అలసిపోయాము. కనుక, నా తరఫున, మీ అందరి తరఫున రాజేంద్ర కాలేజి కామేష్‌ని ఏదో ఒక మాజిక్ చెయ్యవలసిందిగా కోరుతున్నాను" అన్నాడు.

అంతే! ఒక్కసారి అదిరిపడ్డాను. ఎట్లా చెయ్యడం? సరంజామా లేదాయె! ఆలోచించసాగాను.

వెంటనే నాకొక ఐడియా తట్టింది?!

ఒక్కసారి అతిథులకి కళ్ళతోనే సైగచేసి నా కాఫీ కప్పుతోసహా స్టేజి మీదకి వెళ్ళాను.


అతిథుల్ని కూడా స్టేజి మీదకి పిలిచి కప్పు బోర్లించి పట్టుకోమని చెప్పాను.

తర్వాత అందర్నీ ఉద్దేశించి, "మై డియర్ ఫ్రెండ్స్, మీరు మీ కిష్టమైనది ఒక్కటి 1 నుండి 50 సంఖ్యలవరకూ

మాయాజాలం మతికట్టు

నామంలమునైనా, లేదా 1 నుండి 50 రూపాయల వరకు నోట్లనుగాని యీ కప్పుక్రింద వుంచితే నేను నా మహేంద్రజాల విద్యతో ఏది వుంచినదీ చెప్తానంటూ దూరంగా వెళ్ళాను.

ఓ పెద్దమనిషి యిచ్చిన నోటును అతిథి కప్పుక్రింద బోర్లించి ఎంతో చెప్పమని



కోరగా, "50 రూపాయల నోటు" అంటూ నేను దిగ్గున అరిచాను.

అంతే! కప్పుక్రింద వుంచినది 50 రూపాయల నోటు కావడంతో హాలంతా చప్పట్లతో దద్దరిల్లిపోయింది.

ఆ విధంగా ఎవరు యిద్దరు వుంచినవాటిని కూడా చెప్పేసరికి అంతా ఆశ్చర్యపోయారు.

గమనిక :- 1 ఈ ప్రక్రియ ముఖ్యంగా అసిస్టెంటు సహకారం మీద ఎంతైనా ఆధారపడి వుంది.

2. చిత్రంలో చూపిన విధంగా మెజిషియన్ నిర్ణయించిన స్థానాల మీదకి అసిస్టెంటు వెంగానే కప్పు హేండిల్ త్రిప్పి వుంచడం ఎంతైనా అవసరం.

3. ఒక వేళ అసిస్టెంటు కప్పు హేండిల్ డైరెక్షన్ ఛేంజ్ చేసి వుంచాడనుకొండి.........

వెంటనే ప్రేక్షకులు మెజిషియన్ పేరి డైరెక్షన్ పంతు చేసే ప్రమాదం ఎంతైనా వుంది.

—భూపేరాజు కామేష్

సీరియల్

ఈ వారం (23-6-78) ఆంధ్ర సచిత్ర వార పత్రికలోని రెండు కథలు చాలా బాగున్నవి.

"మోహనరూప" ప్రారంభం సీరియల్ దక్షిణ ఎక్స్‌ప్రెస్‌వలె వుంటుందను కుంటాను.

శ్రీనివాస్‌గారి సినిమా కబుర్లు చదువుతూ వున్నంత సేపు సినిమా చూసినట్లగుచున్నది.

నందిగామ మణిమోహనకృష్ణ.
(హైద్రాబాద్-1)

* * *

మేము ఎదురుచూసిన మోహనరూప' సీరియల్ మొదటిలోనే మమ్మల్ని ఎంతో ఆకట్టుకుంది. ఈ సీరియల్‌కు వేసిన 'చిత్రం' చూసిన వారెవ్వరు 'శంకు' గారిని అభినందించక మానరేమో!

'కలనిరాని కలలు' పెద్దకథ కదాండీ? ఆమె ఎంత బాధ అయిందో మీరు ఊహించగలరా?

'ఫాలాక్షుని డైరీ' లోని "గొర్రె కమ్ముకున్న మనిషి" వార్త చదివినంత సేపు నోరు వెళ్లబెట్టి కళ్ళు తేలేశా మింకే వస్తుందని?

కొలుకాపురం ఉపేందర్ రెడ్డి. (జనగామ)

* * *

నటి సంగీత ముఖచిత్రంతో వెలువడిన పత్రిక ఏమి బాగిగాలేదు ... వారాలకు ఒక మంచి సీరియల్ అందించిన మీకు మా కళాంజలులు ... కథ నేటి సమాజ వ్యవస్థకు అద్దం పట్టి చూపినట్లుగా వున్నది. నేటి ... లాంటివారు అరుదు.

—మంత్రి అక్కయ్య. ... మధుసూదన్‌రావు.
... నాగలక్ష్మి, లత. (పెంబర్తి)

* * *

సంగీత ముఖచిత్రం పత్రికకే వన్నెతెచ్చింది. "మోహనరూప" సీరియల్ ప్రారంభంలోనే మమ్మల్ని ఎంతో ఆకట్టుకుంది. ఈ వారం కార్టూన్లు మమ్మల్ని అంతగా నవ్వించ లేక పోయాయి.

యం.జి. చంద్రశేఖర్. (నిజామాబాద్)

* * *

ఈ వారం నుండి మొదలైన "మోహనరూప" సీరియల్ మొదటిలో ఇంట్రెస్టు పుట్టిస్తుంది. మన పత్రికను ఇదొక వెరైటీ. తరువాత "సినిమాలో ఈ మధ్య "శ్రీనివాస్" వర్ణించలేదు. బాగానే యింట్రస్టు చూపిస్తున్నందులకు అభినందనములు. తరువాత జోక్సు కూడా బాగానే ఉన్నాయి.

"వర్షం కురిసిన రాత్రి" సీరియల్ కూడా బాగానే ఉంటున్నది.

కె. సాయికుమార్. (విశాఖపట్నం)

* * *

23-6-78 ఆంధ్ర సచిత్ర వార పత్రిక శ్రీదేవి ముద్దుముద్దు మొఖంతో మా ముందుకువచ్చి వాలగానే సీరియల్స్ వెంటనే చదివాము.

'ఇలా ఎందుకు జరిగింది?' సీరియల్ చాలా చాలా బాగుంది. ముగింపు చదవగానే అంతవరకూ బాగున్న సీరియల్ నిజంగానే. 'ఇలా ఎందుకు



కుమారి ... జూన్ 18 న విజయవాడలో భరతనాట్యం అరంగేట్రమ్ ప్రదర్శన చేసింది.

ఉత్తరాలు

(6 వ పేజీ తరువాయి)

జరిగింది' అనిపించింది. నిజపాత్రని చంపేశారు రచయిత్రి. అసలి ... పిల్లలకు కూడా ... అప్పుడే ... ముగింపు ఇలా చేయడం మీకు న్యాయం లేదు. 'వర్షంకురిసినరాత్రి' మళ్ళీ వారం ఎప్పుడొస్తుందా అనిపించేంత ఇంటరెస్టింగ్‌గా ఉంది. ఈ వారం సినిమా న్యూస్ బాగుంది.

సి.యస్. రామకృష్ణ, (నిడదవోలు)

వై - బొంబాయి

23-6-78 సంచిక ముఖచిత్రం 'సంగీత' చూడ ముచ్చటగా ఉంది. "మోహనరూప" ... సులోచనగారి సీరియల్ వర్ణించలేదు. ... బాలా భావి'లో వీరాజీ వ్రాసిన ... విద్యార్థులకి పెద్దవాళ్ళకి ... అన్న అంశనిపాటించే థియేటర్లు యీ హాల్ మొత్తం ఇండియా మీదలేదు" అనునది నిజంగాదు. భారతదేశ రాజధానియైన ఢిల్లీలో అలావుంది. ఢిల్లీలోని థియేటర్లలో ఈ ... జరుగుతుంది. వీరాజీగారు యీ సంగతి తెలుసు కుంటే మంచిది. ఏది ఏమైనప్పటికి 'ముద్దు' మీద వ్రాసిన 'బైస్కోపు బాలా భావి' మురిపించింది.

టి.ఎస్. ... (న్యూఢిల్లీ-...)

మాయాజాలం మతిపెట్టు


23-6-78వ తారీఖు పత్రికలో ... మైండ్ రీడింగ్‌లో తప్పు ఉంది. ... చెప్పిన ... సున్నా వస్తే ... తప్పు ... మిగతావన్నీ కరెక్టుగానే వస్తున్నాయి.

ఉదాహరణకు 5,001 తీసుకుని, దానిని 9తో గుణిస్తే 45,009. 9 కొట్టేస్తే ... వస్తోంది. అలాకాకుండా సున్నా కొట్టేస్తే మొత్తం 18. అయితే కొట్టేసిన సంఖ్య సున్నా అయితే జవాబు మాత్రం 9 వస్తోంది.

లేక పోతే 2000 అనుకోండి 9తో గుణిస్తే 18,000. సున్నా కొట్టేస్తే మొత్తం 9 అవుతుంది. ఇందులోకూడా జవాబు తప్పు వస్తుంది.

అదే కాకుండా, మొదటిఉదాహరణలో సున్నా కొట్టేస్తే 18 వచ్చింది. రెండవ ఉదాహరణలో సున్నా కొట్టేస్తే 9 వచ్చింది. దీనికేమైనా ఏమైనా కిటుకు ఉందా?

బాబ్జి, జవి (హైదరాబాదు.)





వారఫలం

14-7-1978 శుక్రవారం మొదలు 20-7-1978 గురువారం వరకు

మేషం:- రావలసిన డబ్బు అందుతుంది. పోటి దారిలో గౌరవం బాగుంటుంది. వారం మధ్యలో మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. ఆందోళన కలుగుతుంది. వారం ఆఖరులో మీ కార్యక్రమాలు బాగుంటాయి. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. బంధువులకు చికాకులు యేర్పడతాయి.

వృషభం:— మీ కార్యక్రమాలను మార్పులు వస్తాయి. వృత్తిలో పోటీదారి పోటీ పెరుగుతుంది. మీ ఆలోచనలు ఫలిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వారం అఖరులో లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

మిధునం:— వృత్తిలో ఆదాయం బాగుంటుంది. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. పోటీదారితో వాద ప్రతి వాదాలు తగవు. ప్రయాణాలు వాయిదా పడతాయి. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగుంటాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కర్కాటకం:— ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. మిత్రుల సహాయం లభిస్తుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. అసంసరమైన సందేహాలు కలుగుతాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

సింహం:— వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. మీ మంచితనమే మీకు ఇబ్బందిని కలిగిస్తుంది. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. స్త్రీలకు—సంతోషకరమైన వార్తలను వింటారు. బంధుమిత్రులను కల్సుకొంటారు!

కన్య:— ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. మీ ఆలోచనలు ఫలిస్తాయి. వృత్తిలో పోటీదారి పోటీ తగ్గుతుంది. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. వారం అఖరులో మీ కార్యక్రమాలు అడావుడిగా ఉంటాయి. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. పోటీదారిలో గౌరవం లభిస్తుంది.

తుల:— మీ కార్యక్రమాలు బాగుంటాయి. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. రావలసిన డబ్బు అందుతుంది. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృశ్చికం:—సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అధిక వ్యయం జరుగుతుంది.

ధనుస్సు:— వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. రావలసిన డబ్బు లందుతుంది. వారం మధ్యలో శ్రమ కలుగుతుంది. ఉద్యోగంలో చికాకులు ఏర్పడతాయి. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు తిరిగి బాగుంటాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో ప్రయాస కలుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మకరం:— అన్ని వ్యవహారాల్లోను గౌరవం బాగుంటుంది. దైవ కార్యాలు నెరవేరతాయి. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. వారం అఖరులో సంతానాన్ని మనుష్యులే మిమ్మల్ని ప్రతిఘటిస్తారు. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. అధిక వ్యయం జరుగుతుంది.


కుంభం:— వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. మిత్రులు సహాయం చేస్తారు. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. స్త్రీలకు—వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. పుణ్యకార్యాలు చేస్తారు.

మీనం:— వృత్తిలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో మీ కార్యక్రమాల్ని బాగుంటాయి. రావలసిన డబ్బు అందుతుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. బంధుమిత్రులను కల్సుకొంటారు.

—మహేష్

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna

వాణిశ్రీకి ఇష్టమైన కోరికలు !



అసలు ఓపలేనివి : అన్నిరకాల మిఠాయిలు
స్టూడియోకి దూరంగా వుంటే : వందల కొద్దీ పుస్తకాలు చదవడం
ఆభరణాలు : ఓ ముత్యాల సరం
ఆమెకు సౌందర్యాన్నిచ్చే సబ్బు : లక్స్

"నా చర్మాన్ని మృదువుగాను, మనోహరంగాను వుంచేందుకు నేను లక్స్ మాత్రమే వాడతాను" అంటారు వాణిశ్రీ "అది నిజంగా శుద్ధమైన, సౌమ్యమైన సబ్బు."



HLL.2071

శుద్ధమైన, సౌమ్యమైన లక్స్— సినీమాతారలకు సౌందర్యాన్నిచ్చే సబ్బు.


లక్స్ రకరకాల లేతరంగుల్లో లభిస్తోంది.

హిందుస్తాన్ లీవర్ లిమిటెడ్ వారి విశిష్ట ఉత్పాదన

THE INSTITUTE OF ENGLISH STUDIES

ANYTH[illegible] WITHIN THE REACH OF ONE WHO MAKES INCESSANT EFFORTS TO GET AT IT

ఆంగ్ల భాషాబోధక సంస్థ,
17, మొదటి మెయిన్‌రోడ్డు, లేక్ ఏరియా,
నుంగంబాకం, మదరాసు-600 034
(వళ్లువరుకోటము ప్రక్కన)



16 ఏండ్ల వయస్సునకు పైబడినవారు

ఒకే సంవత్సరములో


ఆంగ్లములో సంభాషించుటకును, పరిచయము చేసికొనుటకును **తపాలా** ద్వారా

విశ్రాంతి సమయములో

ప్రారంభమునుండి కాని - లక్ష్యలక్షణ పరిశోధన పద్ధతిలోకాని

ఇంగ్లీషు

నేర్చుకోవచ్చును.



"పరమాత్ముడే ఫలింపజేయలేనిదానిని ప్రయత్నము ఫలింపజేయును."

"ఆలయమునందు ఆరాధించుట అత్యుత్తమము." ఆలయమునకు వెళ్ళి ఆరాధించిన, సకల సంపదలు ప్రాప్తించును - నమ్మకము. అది సత్యమైనచో, ఆలయ ప్రాంగణములోనే పడివుండి బిచ్చమెత్తుకొనువారికి సంపదలేల ప్రాప్తించలేదు? అడిగినచో, "వారి తలవిధి యట్లు" అందురు.

భగవంతుడు, ఇందుకలడందులేడనక సర్వాంతర్యామియై యుండు (Omni-present) సర్వవ్యాపి. కాని, భగవంతుని కనినవారు లేరు - అనినవారు లేరు; పిశాచములను (Evil Spirits) ప్రత్యక్షముగా చూచినవారున్నారని వినుచున్నాము.

సాటిలేని కరుణ, జాలి, దయ, దాక్షిణ్యము, వినయము, విధేయత, శాంతగుణము, క్షమాహృదయము మొదలగునవి సాటిలేని సంతోష స్థితికి గొనిపోవుచున్నవి. ఆ పరమానంద స్థితిలోనే భగవంతుడు ఆనందతాండవము చేయుచున్నాడు.

దురాలోచన, ఆశ, వెర్రిబాగులతనము, అట్టహాసము, గర్వము, ఈర్ష్య, వంచన, కపటము, పగ సాధించు గుణము అనునవి చెడ్డదైన దుఃఖస్థితికి గొనిపోవును. ఆ దుఃఖస్థితియొక్క సరిహద్దులలో నిలబడి విరబోసిన కురుల రూపముతో భయంకర పిశాచములు ఘోర నాట్యము చేయుచున్నవి.

కపటవేష సన్యాసులను, మాయమర్మములతో భయపెట్టించి జీవించు మంత్రవాదులును, ఈ మాయ పిశాచములను వశపరచుకొని యున్నారట.

ఒక్కొక్క మానవుని, తన జీవితమునందత డనుభవించిన వానిగురించిన జ్ఞాపకపుటలలు చుట్టుముట్టియున్నవి. ఆ జ్ఞాపకపుటలలను మాయపిశాచముల ద్వారా వానిని వశపరచుకొనియున్న మంత్రవాది తెలిసికొని, భూతకాల సంభవములను వివరించునపుడు, మనము విస్మయమునొందెదము; అతనిని "త్రికాల జ్ఞాని"యని మెచ్చుకొనెదము. ఆ పిశాచముల సహాయముతో కొన్ని నెలలలో జరుగబోవు సంఘటనలను వివరించి, అది జరిగిన అతనిని "మహాత్ముడ"నుచున్నాము. ఆ పిశాచముల సహాయముతో అతడు దొమ్మరాటాడునపుడు, అతనిని

"భగవంతుని అవతారమనుకొని అతని కాళ్ళపై పడుచున్నాము. మరియు, కొందరు తాము అష్టకష్టములు పడి సంపాదించిన ఐశ్వర్యమును అతనికి కానుకగా సర్పింతురు. ఏది ఎటులైననూ, అతని వశమున్నది పిశాచములే కదా! కొన్ని సందర్భములలో అది "అపహాస్యము" చేయును. అపుడు అతడు చెప్పునది ఫలించదు. కావున, ఇటువంటివారి ద్వారా భవిష్యత్కాలమును తెలిసికొన ప్రయత్నించి మనోవ్యధ చెందుటను వదలుకొనుటయే ముందంజకు దారి.

జన్మించిననాడే ఏ శక్తిచేతను మార్చలేని - ఎటువంటి తలవిధికైననూ తయారుచేయబడినట్లు నిశ్చయమైపోయినది. భగవంతుడే తలవిధిని మార్చలేడని ఎ. "మహాత్ముడు", "భగవంతుని అవతారము" అని మూఢముగా నమ్మి, చంచలహృదయులచే పిలువబడు మంత్రవాది ఏమి చేయగలడు?

కావున, దేవాలయములకు ప్రదక్షిణము చేయుటవలనను భవిష్యత్తును తెలిసికొన ప్రయత్నించుటలోనో లేక పైన చెప్పిన భగవంతుని అవతారముల కాళ్ళపైపడి ఆశీర్వాదమును పొందదలచుటలోనో మన లక్ష్యములను సాధింపలేము.

ప్రారంభించు క్రొత్త తరగతులగూర్చి నేరుగా వచ్చికాని, **20** పైసల తపాలాబిళ్లతో లేఖను వ్రాసికాని పూర్తి వివరములను తెలిసికొనండి. వెంటనే చేరండి.

తలవిధి, ఎటులైననూ ఉండనిమ్ము. "ప్రయత్నము" ఒకటే చివరివరకు ధృడమైన తోడు, అను పట్టుదలయే లక్ష్యమును సాధింప మార్గము - పల సాధనలను సాధించుటకు తగిన దా మీ లక్ష్యము, అంగ్లము నేర్చుటయే అనినచో, ఈనాడే దానికైన ప్రయత్నమును కొనసాగించుడు.

B. SHANMUGASUNDARAM